ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

గుంటూరు
: fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

21-3-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 50 పేజీలు: 12 వెల: 6.50

సంతోషకరమైన దేశాలలో భారత్‌కు 126వ స్థానం

కల్తీ మద్యం సేవించి నలుగురి మృతి

9లో

# అన్ని ప్రాంతాల్లో గట్టి నిఘా

## కోడ్ కారణంగా కొత్త ప్రాజెక్టులు, వాగ్దానాలు, శంకుస్థాపనలపై నిషేధం

## టీజర్లలో ఎన్నికల గుర్తు ప్రచారానికి ఓకే, అనుమతి తప్పనిసరి

## 46 మంది గ్రామ వలంటీర్లు, ఒప్పంద ఉద్యోగుల తొలగింపు


## రాష్ట్రమంతా 144 సెక్షన్ అమలు: సిఇఒ ముఖేష్ కుమార్ మీనా



బుధవారం అధికారులతో జరిపిన సమావేశంలో సిఇఒ ముఖేష్ కుమార్ మీనా

**విజయవాడ,మార్చి20, ప్రభాతవార్త:** ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు విరుద్ధంగా చేసే ఎటువంటి రాజకీయ ప్రచారాన్ని అనుమతించ కూడదని అన్ని జిల్లాల ఎలక్షన్ ఆఫీసర్లును ఎపి ఇసి సిఇఒ ముఖేష్‌కుమార్ మీనా స్పష్టం చేసారు. సరిహద్దు రాష్ట్రాల నుంచి మద్యం,ఓటర్లును ప్రభావితం చేసే వస్తువుల అక్రమ రవాణాపై చెక్‌పోస్టులు ఉన్న చోట వెబ్ క్యాస్టింగ్ ద్వారా పటిష్ట నిఘా పెట్టాలని సూచించారు. ఉద్యోగులు, ఓటర్లుకు బహుమతులు పంచకుండా నియంత్రించాలన్నారు. గ్రామ వాలంటీర్లు ఎన్నికల ప్రచారం, ఓటరు ప్రభావితం అంశాల్లో పాల్గొనకూడదని స్పష్టం చేసారు. ప్రధాన మంత్రి భద్రతాంశం మా పరిధిలోని కాదు,కేంద్ర హోంశాఖకు ఈ విషయమై వచ్చిన ఫిర్యాదు పంపామన్నారు. పవన్ కల్యాణ్ సినిమా టీజరులో ఎన్నికల ప్రచారం చేసుకోవచ్చునన్నారు. అయితే ఈ అంశంలో ముందస్తుగా అనుమతి తీసుకోవాలన్నారు. ఎన్నికల కమిషన్ లేకుండా టీజర్లులు, సినిమాల్లో ప్రచారంపై చర్యలుంటాయని స్పష్టం చేసారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన క్రమంలో బుధవారం ఎన్నికల సన్నద్ధతపై రాష్ట్ర ఎలక్షన్ కమీషన్ సిఇఒ ముఖేష్‌కుమార్ మీనా కీలక సమీక్షను అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, పోలీసు అధికారులతో సమీక్షించారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్ రెడ్డి, డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డిలతో కలిసి ఆయన కీలకంగా సైబర్ సెక్యూరిటీ, ఐటి,స్వీప్, శాంతి భద్రతలు, సెక్యూరిటి, కమ్యూనికేషన్ ప్లాన్, కంప్లెయింట్ రిడ్రసల్, ఓటరు హెల్ప్‌లైన్, పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు వంటి అంశాలపై సమావేశంలో చర్చించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ఏదైనా రాజకీయ పార్టీకి లేదా అభ్యర్థికి అనుకూల రీతిలో ఎన్నికల ప్రచారం చేసినా, రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రాజకీయ పార్టీల నుంచి ప్రయోజనం, బహుమతి పొందటం ఎన్నికల ప్రవర్తనా నియామవళిని ఉల్లంఘించటమేనన్నారు. అటువంటి ఉద్యోగులపై ఐపీసీ సెక్షన్ 171,123,129 ప్రజాప్రాతినిధ్యం చట్టంలోని 134,134ఏ సెక్షన్ల కింద చట్టపరమైన చర్యలతో పాటు సర్వీసు నియామావళిని అనుసరించి క్రమ శిక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నం >>2



# జగన్ ప్రభుత్వం ప్రజల నమ్మకం కోల్పోయింది..

## - మాజీ సిఎం చంద్రబాబు

## వైఎస్సార్సీ కుట్రలను అడ్డుకోండి

## ఏప్రిల్ 15 దాకా ఓటర్ల నమోదు

**అమరావతి, మార్చి 20, ప్రభాతవార్త:** సిఎం జగన్‌కు తన అయిదేళ్ల పాలనపై నమ్మకం లేదని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. పూర్తిస్థాయిలో ప్రజల నమ్మకం, మద్దతు కోల్పోయిన జగన్ రానున్న ఎన్నికల్లో అక్రమాలను చివరి అస్త్రంగా ఎంచుకున్నారని అన్నారు. రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన వైఎస్సార్సీని ఇంటికి పంపించేందుకు ఇపుడు రాష్ట్ర పౌరులు బాధ్యత తీసుకుని ముందడుగు వేయాలని కోరారు.. ఎన్నికల నిబంధనలు సమర్ధవంతంగా అమలు చేసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. డబ్బు పంపిణీ, ఓటర్లను ప్రలోభ పెట్టటం, ప్రభుత్వ ఉద్యోగులతో నిబంధనలకు విరుద్ధంగా ఉల్లంఘనలపై సి-విజిల్ అనే యాప్ ద్వారా ప్రజలే నేరుగా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

ప్రజలు తమ దృష్టికి వచ్చిన ప్రతి తప్పును సి-విజిల్ యాప్ ద్వారా అత్యంత సులభంగా ఇసి దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఉందని తెలిపారు.. తద్వారా ప్రజలుకూడా పారదర్శక, ఎన్నికల నిర్వహణకు తమవంతుగా కృషిచేసినట్టు అవుతుందని అన్నారు.పౌరులు నేరుగా సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేస్తే ఇసి వెంటనే తగు >>2



# వడివడిగా నీటి ప్రాజెక్టులు..

## ● పోలవరం హెడ్‌వర్క్‌ల పురోగతి 70 శాతం ● సంగం బ్యారేజ్, నెల్లూరు బ్యారేజ్‌లు ప్రారంభం ● కావలి కాలువ, కనుపూర్ కెనాల్ కింద 2.85 లక్షల ఎకరాలు, పెన్నా డెల్టా కింద ఆయకట్టు స్థిరీకరణ: సిఎం జగన్

**విజయవాడ, మార్చి20,ప్రభాతవార్త :** రాష్ట్రంలో జలవనరుల రంగంలో గత అయిదేళ్లలో అద్భుత విజయా లను ప్రభుత్వం సాధించిందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.గత ప్రభుత్వం పట్టించుకోని అనేక సాగునీటి ప్రాజెక్టులను వ్యవసాయ రంగానికి అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. రాయలసీమ కరువు నివారణలో భాగంగా సేద్యపు,మంచినీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం చేపట్టిన పథకాలు, పూర్తిగా ప్రజలకు అంకితమిచ్చిన ప్రాజెక్టులు తదితర అంశాలను ప్రజలకు వివరించాలని సిఎం జగన్ పార్టీ శ్రేణులను ఆదేశించారు.వైకాంగ్రెస్ పార్టీలో కీలక నేతలు, అందుబాటులో ఉన్న ప్రజా ప్రతినిధులతోను సిఎం జగన్ చర్చలు జరిపారు.ఆయా నియోజకవర్గాల్లో పార్టీ ప్రచార విధానం తదితర అంశాలపై ఆయన వారికి సూచనలు ఇచ్చారు. ప్రభుత్వం ప్రాధాన్యతా రంగాల్లో చేసిన కృషిని ప్రాంతాల వారిగా అమలులోకి తెచ్చిన ప్రాజెక్టుల గురించి వివరించాలన్నారు. ప్రాధాన్య ప్రాజెక్టులన్నింటిని సకాలంలో పూర్తి చేసి, అందుబాటులోకి తీసుకుని వచ్చే ప్రభుత్వం కీలక అడుగులు వేసిందన్నారు. వాటిని పూర్తి చేసే దిశలో అంకిత భావంతో కృషిచేసిందన్నారు.

ఉత్తరాంధ్ర సృజల స్రవంతి ప్రాజెక్టు, తారక రామ తీర్దసాగర్, వంశధార, నాగావళి లింక్, హీరమండలం రిజర్వాయర్, గొట్టా ఎల్ఐఎస్, తోటపల్లి రిజర్వాయర్, మహేంద్ర తన ఆఫ్‌షోర్ రిజర్వాయర్, తాండవ ఎల్ఐఎస్, రాయల సీమ కరువు నివారణ పథకాలకు సంబంధించిన పనులన్ని పురోగతిలో ఉన్నాయన్నారు. అత్యవసర ప్రాజెక్టులను చరిత్ర సృష్టించే రీతిలో అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.ఆంధ్రుల జీవనాడైన పోలవరం జాతీయ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు మన ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నిర్మాణ కార్యకలపాలను వేగవంతం చేయడంతో పాటుగా ప్రాజెక్టుకు సవరించిన సవరించిన వ్యయ అంచనాలను కేంద్ర ప్రభుత్వం ఆమోదించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందన్నారు.మే 2019లో 42 శాతం ఉన్న హెడ్‌వర్క్‌ల పురోగతి ఇప్పుడు 70శాతంగా ఉందన్నారు. గోదావరి నది చరిత్రలో తొలిసారిగా రేడియల్ గేట్లను సక్రమంగా ఏర్పాటు చేసి స్పిల్‌వే ద్వారా వరద నీటిని మళ్లించడం జరిగిందన్నారు. ధయాఫ్రమ్ వాల్ విషయంలో గత ప్రభుత్వ తప్పిదాలను గుర్తించి,శాస్త్రీయంగా సాంకేతిక నిపుణుల పర్యవేక్షణలో పూర్తి చేసే కృషి జరుగుతుందన్నారు. రెండవ అవుకు టన్నెల్‌ను ప్రారంభించామన్నారు.అందుబాటులోకి వచ్చిన ఈ ప్రాజెక్టు ద్వారా 10వేల క్యూసెక్కుల నీటిని గండి కోట రిజర్వాయర్‌కు తీసుకుని వెళ్లడం జరిగిందన్నారు. మూడవ టన్నెల్‌ను రూ.1,079 కోట్లు అంచనా వ్యయంతో నిర్మించడం >>2

# ఏప్రిల్ 27నే పాలిసెట్-2024

## ఎలాంటి మార్పులేదు: సాంకేతిక విద్యా కమిషనర్



**విజయవాడ, మార్చి20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పాలిటెక్నికల్ కోర్సుల్లో ప్రవేశానికి నిర్దేశించిన పరీక్ష ముందు ప్రకటించినట్లుగానే ఏప్రిల్ 27న జరుగుతుందని రాష్ట్ర సాంకేతిక విద్యాకమిషనర్ చదలవాడ నాగరాణి స్పష్టంచేసారు. ఎపి పాలిసెట్-2024లో నిర్వహణ తేదిలో మార్పుఉంటుందనే ప్రచారంలో నిజం లేదన్నారు. పరీక్షలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం నిర్దేశిత వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.ఆమె మీడియా విడుదల చేసిన ప్రకటనలో పాలిటెక్నికల్ కోర్సుల సెమిస్టర్లు ముందే నిర్దేశించిన తేదిల్లో జరుగుతాయన్నారు. పాలిటెక్నిక్ (సి20) 4.5 సెమిష్టరుల సాధారణ పరీక్షలు ఏప్రిల్ 18 నుండి ప్రారంభం >>2




# తొలి విడతకు నామినేషన్లు

## 102 నియోజకవర్గాలలో ఏప్రిల్ 19న పోలింగ్

## విడుదలైన నోటిఫికేషన్




**న్యూఢిల్లీ, మార్చి 20:** సార్వత్రిక ఎన్నికలకు తొలి నోటిఫికేషన్ విడుదలైంది. దీంతో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. మొదటి విడతలో భాగంగా 21 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 102 లోక్‌సభ నియోజకవర్గాలకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఇచ్చింది. అభ్యర్థులు తమ నామినేషన్లు సమర్పించేందుకు మార్చి 27 గడువు. 28న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. ఈనెల 30వ తేదీలోగా ఉపసంహరణకు గడువు ఉంటుంది. ఏప్రిల్ 19న ఈ నియోజకవర్గాల్లో తొలి విడత పోలింగ్ జరగనుంది. ఎన్నికలు జరగనున్న వాటిలో తమిళనాడులోని 39, రాజస్థాన్‌లోని 12, ఉత్తరప్రదేశ్‌లోని 8, మధ్యప్రదేశ్‌లోని 6, మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, అసోంలలోని అయిదేసి, బీహార్‌లోని 4, పశ్చిమబెంగాల్‌లోని 3, అరుణాచల్ ప్రదేశ్, మణిపుర్, మేఘాలయాల్లో రెండేసి, ఛత్తీస్‌గఢ్, మిజోరం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర, అండమాన్ నికోబార్, జమ్మూకశ్మీర్, లక్షద్వీప్, పుదుచ్చేరిల్లో ఒక్కో లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. మొత్తం ఏడు దశల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. మొదటి విడత పూర్తి అయినా మొత్తం ఎన్నికల ప్రక్రియ జూన్ ఆరవ తేదీతోనే ముగుస్తుంది.

# విభిన్న రూపాల్లో ఎన్నికల ప్రచారం

## 27 నుంచి జగన్ బస్సుయాత్ర ఆరంభం

## మొదట ప్రొద్దుటూరు, 28న నంద్యాల, 29న ఎమ్మిగనూరు: మంత్రి పెద్దిరెడ్డి



బుధవారం కర్నూలులో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి

**కర్నూలుకలెక్టరేట్,మార్చి20,ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో దూకుడు పెంచింది.సిద్ధం సభలకు ధీటుగా మేమంతా సిద్ధమంటూ ఈనెల 27న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇడుపులపాయ నుండి బస్సుయాత్ర ప్రారంభిస్తున్నారని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు.బుధవారం కర్నూలులో విలేకరుల సమావేశం జిల్లా నాయకులతో, కార్యకర్తలతో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముఖ్యమంత్రి టూర్ కోఆర్డినేటర్ తలశిల రఘురామ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి కర్నూలు,నంద్యాల పార్లమెంట్ పరిధిలోని ఎమ్మె >>2

# లోకేష్ కాన్వాయ్‌ని తనిఖీ చేసిన పోలీసులు

**విజయవాడ,మార్చి20,ప్రభాతవార్త:** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి,మాజీ మంత్రి నారా లోకేష్ కాన్వాయ్‌ని ఉండవల్లి కరకట్టపై పోలీసులు నిలిపివేసి,తనిఖీలు చేపట్టారు.కరకట్ట మీద ఉన్న తన నివాసగృహం నుంచి ఆయన ఎన్నికల ప్రచారానికి బుధవారం బయలుదేరిన కొద్దిసేపటికే ఈ పరిణామం చోటుచేసుకుంది.ఈ అంశంపై తొలుత లోకేష్ అసహనం వ్యక్తం చేయబోయారు. తాము ఎన్నికల విధుల్లో భాగంగా తనిఖీలు చేస్తున్నామని పోలీసులు లోకేష్ వివరించారు.దాంతో లోకేష్ ఈ విషయంలో తప్పకుండా సహకరిస్తానంటూ,తనిఖీలు చేసుకోమని వారిని అనుమతించారు.

కాన్వాయ్‌లోని కార్లు అన్నింటిని పోలీసులు తనిఖీ చేసారు.ఎన్నికల కోడ్ నిబంధనలకు అనుగుణంగానే లోకేష్ కాన్వాయ్‌లోని కార్లు అన్ని ఉన్నాయని తనిఖీలు అనంతరం పోలీసులు స్పష్టం చేసారు. తాడేపల్లిలోని అపార్ట్‌మెంట్ వాసులతో ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖాముఖి కార్యక్రమానికి నారా లోకేష్ వెళ్తుండగా పోలీసు >>2

21-3pg2exHNWMJQE.qxd:21-3pg2exHNWMJQE.qxd 01/01/01 7:58 AM Page 1





బుధవారం న్యూఢిల్లీలో మహాకుంభ్ ఎగ్జిబిషన్‌ను పరిశీలించడానికి వచ్చిన ప్రధాని మోదీ తదితరులు

# నీటి ప్రాజెక్టులు..

>> జరిగిందన్నారు. దీని వలన కడప, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లోని 2.06లక్షల ఎకరాలకు సాగునీరు,640 గ్రామాల పరిధిలోని 20లక్షల మందికి మంచినీరు అందుతుందన్నారు.77 చెరువుల అనుసంధాన ప్రాజెక్టును 2023 సెప్టెంబర్‌లో ప్రారంభించామన్నారు.సాగు నీరు అందించడంతో పాటుగా, ఆ మెట్ట వర్షాల గ్రామాల్లో భూగర్భ జలాలు పెరిగి మంచినీటి స్థిరీకరణ చేసామన్నారు.ఇందువలన స్థానిక కరువు పీడిత ప్రాంతాల్లో కేవలం వర్షాలపైనే ఆధారపడిన రైతులకు మంచి జరుగుతుందన్నారు.మేకపాటి గౌతమరెడ్డి సంగం బ్యారేజీ, నెల్లూరు బ్యారేజీని 2022 సెప్టెంబరు6న ప్రారంభించుకున్నాం.వీటి వలన కావలి కాలువ,కనుపూరు కాలువ కింద 2.85లక్షల ఎకరాలు, పెన్నార్ డెల్టా వ్యవస్థ కింద రూ.99,525 ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందన్నారు. ప్రకాశం,నెల్లూరు,కడప జిల్లాలలోని 30 కరువు పీడిత,ఫ్లోరైడ్ ప్రభావిత మండలాల్లోని 15.25లక్షల మందికి మంచినీటి సౌకర్యాన్ని అందించడానికి పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు అమలు చేయబడుతుందన్నారు. హెచ్‌ఎన్ఎస్ఎస్ రెండవ దశలో భాగంగా కుప్పం బ్రాంచ్ కాల్వను నిర్మాణం చేసామన్నారు.ఇటీవలే ఈ కాల్వను ప్రారంభించామన్నారు.దీని వలన 110 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులను నీరు లభ్యమవుతుందన్నారు. తొమ్మిది జిల్లాలలో మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న ప్రాంతాలలో రూ.10,137 కోట్ల వ్యయంతో 9 మంచినీటి పథకాలు పథకాలు మంజూరు చెయ్యబడ్డాయి. దశాబ్ద తరబడి దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధులు ప్రబలుతున్న ఉద్దానం ప్రాంతంలోని 7 మండలాల్లోని 807 గ్రామాల సమస్యను పరిష్కరిస్తూ 1.12 టిఎంసిల శుద్ధి చేసిన సురక్షిత మంచినీటిని సరఫరా చేసేందుకు వైఎస్ఆర్ సుజలధార ప్రాజెక్టును ప్రారంభించామన్నారు, గత ప్రభుత్వం సాగు,మంచినీటి పథకాలను నిర్లక్ష్యం చేసిందన్నారు.ఏమీ చేయకుండానే చంద్రబాబు ప్రజలను వంచించారన్నారు. మనం ఎంతో చేసామన్నారు.వాటిని ప్రజలకు వివరించాలన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే దిశలో విపక్షాలు చేస్తున్న విష ప్రచారాన్ని గట్టిగా తిప్పికొట్టాలన్నారు.ఈ ఎన్నికల్లో ప్రజలు మన పక్షాన ఉన్నారు. మనం మంచి విజయం సాధిస్తామన్నారు. మన లక్ష్యాలకనుగుణంగానే మన గెలుపు ఉంటుందన్నారు.మేమంతా సిద్ధం పేరిట తాను ప్రజల్లోకివస్తున్నానన్నారు,వారితో మాట్లాడి, వారు మన నుంచి ఇంకా ఏమి ఆశిస్తున్నారో అవి చేస్తామన్నారు.

# అన్ని ప్రాంతాల్లో గట్టి నిఘా

>> దున కొత్త పథకాలు ప్రకటించడానికి వీల్లేదన్నారు. బడ్జెట్ ప్రొవిజన్ ఉన్నప్పటికీ కొత్త ప్రాజెక్టులు, పథకాలు, రాయితీలు, గ్రాంట్లు మంజూరు, వాగ్దానాలు, శంకుస్థాపనలు పూర్తిగా నిషేధమన్నారు,పూర్తయిన పనులకు సంబంధించి నిధుల విడుదలకు ఎటువంటి అడ్డంకి లేదు.వివిధ రకాల పింఛన్లు పంపిణీకి అభ్యంతరం లేదు,వర్క్ ఆర్డరు ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో ప్రారంభం కాని పనులేవీ ఇప్పుడు చేపట్టకూడదన్నారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి రాకముందు ఏమైనా పనులకు టెండర్లు పిలిచి ఉంటే ఆ ప్రక్రియ కొనసాగించవచ్చు. వాటిని ఖరారు చేయటానికి వీల్లేదన్నారు. ప్రభుత్వ ఆస్తులు, బహిరంగ ప్రదేశాలపై ఉన్న గోడరాతలు, పోస్టర్లు, కటౌట్లు, హోర్డింగులు, బ్యానర్లు, జెండాలు తొలగించాలన్నారు. ప్రభుత్వ వెబ్‌సైట్లో ప్రజాప్రతినిధుల ఫోటోలు, ఆడియో,వీడియోలు వంటివి వెంటనే తీసేయాలన్నారు.ప్రైవేటు భవనాల గోడలపై ఉన్న రాతలను సైతం చెరిపేయాలన్నారు. ప్రభుత్వ, వాణిజ్య స్థలాల్లో రాజకీయ ప్రకటనలు, హోర్డింగులు, పోస్టర్లు,బ్యానర్లను అనుమతించవద్దన్నారు. సీ-విజిల్ ఫిర్యాదులు త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఎలక్ట్రానిక్ సీజర్ మేనేజ్‌మెంట్ వ్యవస్థను ఓటర్లు పెద్ద ఎత్తున వినియోగించుకునేలా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలపై ఒత్తిడి పెంచాలన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే లోపే సిబ్బందికి మరో రెండుసార్లు శిక్షణ ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో 144 సెక్షన్ అమలులో ఉందన్నారు.ఇక డిఎస్పీలపై పలు ఫిర్యాదు వచ్చాయన్నారు.వీటిని కేంద్ర ఎన్నికల సంఘానికి పంపామన్నారు.అక్కడ నుంచి అనుమతి వస్తే డిఎస్పీ నిర్ధారిస్తారన్నారు.

# ప్రజల నమ్మకం కోల్పోయింది..

>> చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, ఈ కారణంగా వెంటనే ఈ యాప్‌ను ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని పిలుపునిచ్చారు. నిజం ధనం అమలు విషయంలో టెక్నాలజీని ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.. అధికార పార్టీ అక్రమాలకు అడ్డుకట్ట వేయటానికి ఇప్పటికే టిడిపి, జనసేన పోరాటం కలిసి పోరాటం చేస్తున్నాయని, ఈ పోరాటంలో ప్రజలుకూడా భాగస్వామ్య ములు కావాలన్నదే తన అభిమతమని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యం ఉంటే ఎన్నికల్లో అక్రమాలను మరింత సమర్థవంతంగా అరికట్ట వచ్చని చంద్రబాబు పేర్కొన్నారు.

**యువతకు చంద్రబాబు పిలుపు:**

జగన్‌రెడ్డి రివర్స్ పాలనలతో రాష్ట్రంలో ఎక్కువ నష్టపోయింది యువతే అని అన్నారు.. యువత తమ భవిష్యత్ కోసం సమర్థవంతమైన నాయకత్వాన్ని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల మేన్యువల్ వచ్చిన తర్వాత కూడా కొత్తగా ఓటర్ల నమోదు చేసుకునే అవకాశం ఉందని, దీన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఏప్రిల్ 15వ తేదీ వరకు అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు.. ఆన్‌లైన్ ద్వారా సులభంగా ఓటు హక్కు పొందాలని యువతకు చంద్రబాబు సూచించారు. రాక్షస పాలన అంతంలో ప్రతి ఓటూ.. ప్రతి సీటూ కీలకమని, యువత తమ ఆకాంక్షలను నెరవేర్చుకునేందుకు ఓటు నమోదు చేసుకుని మంచి పాలన తెచ్చే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని సూచించారు. ఈమేరకు బుధవారం చంద్రబాబు ప్రకటన విడుదల చేశారు.

## బిజెపితో దినకరన్ పొత్తు: రెండు స్థానాల్లోపోటీ

**చెన్నై,మార్చి 20:** తమిళనాడుకు చెందిన అమ్మ మక్కల్ మున్నేట్ర కజగం బీజేపీతో పొత్తు పెట్టుకున్నది. లోక్‌సభ ఎన్నికల్లో రెండుస్థానాల నుంచి పోటీ చేయనున్నది. శశికళ మేనల్లుడైన టీటీవీ దినకరన్ ఈ పార్టీ అధ్యక్షుడిగా ఉన్నారు. 2017లో అన్నాడీఎంకే నుంచి విడిపోయిన ఆయన ఏఎంఎంకే పార్టీని ఏర్పాటు చేశారు.కాగా, బీజేపీ తమ పార్టీకి ఎక్కువ సీట్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని దినకరన్ తెలిపారు. అయితే తమ పార్టీకి రెండు సీట్లు చాలాని చెప్పమన్నారు. తమకు సీట్ల సంఖ్య పట్టింపులేదన్న దినకరన్,ఎన్డీయే గెలుపే ప్రధానమని అన్నారు. కుక్కర్ ఎన్నికల ఎన్నికల గుర్తు కోరామని, ఈసీ నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. అయితే లోక్‌సభ ఎన్నికల్లో ఆయన పోటీ చేస్తున్నారా లేదా అన్నది స్పష్టం చేయలేదు. మరోవైపు అన్నాడీ ఎంకేపై దినకరన్ మండి పడ్డారు.కొంతమంది స్వార్థ ప్రయోజనాల వల్ల ఆ పార్టీ రోజురోజుకు బలహీనపడుతోందని విమర్శించారు. ఎడప్పాడికే పళనిస్వామి పై పరోక్షంగా ఆరోపణలు చేశారు.



బుధవారం సీఎం జగన్ సమక్షంలో వైఎస్సార్సీపీలో చేరిన పిఠాపురం జనసేన ఇన్‌ఛార్జ్ మాకినీడి శేషుకుమారి

# వైఎస్సార్సీపీలోకి పిఠాపురం జనసేన ఇన్‌ఛార్జ్

**విజయవాడ,మార్చి20,ప్రభాతవార్త:** జనసేన పార్టీ కీలకనేత మాకినీడి శేషుకుమారి సీఎం జగన్ సమక్షంలో వైఎస్సార్సీపీలో చేరారు. 2019లో శేషుకుమారి పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జనసేన అభ్యర్థిగా శాసనసభకు పోటీ చేశారు.ఈ ఎన్నికల్లో పరాజితురాలైన మాకినీడి అప్పటి నుండి జనసేన పిఠాపురం నియోజకవర్గం ఇన్‌చార్జ్‌గా ఉన్నారు. ఇటీవల పిఠాపురం అసెంబ్లీ పరిధిలో చోటు చేసుకున్న పరిణామాలు,సొంత పార్టీ కార్యకర్తలే చులకన చేసే రీతిలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతున్నారని,కార్యకర్తల మనోభావాలకు ప్రాధాన్యత ఇవ్వడంలేదని ఆరోపిస్తూ ఆమె జనసేనకు రాజీనామా చేశారు.బుధవారం ఆమెను తన క్యాంపు కార్యాలయంలో పార్టీ కండువా కప్పి వైఎస్సార్సీపీలో సీఎం జగన్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ ప్రాంతీయ సమన్వయకర్త పి.వి.మిథున్‌రెడ్డి, పిఠాపురం వైఎస్సార్సీపీ అసెంబ్లీ సమన్వయకర్త వంగా గీతా పాల్గొన్నారు. పార్టీలో చేరిన అనంతరం మాకినీడి శేషుకుమారి మీడియాతో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ చంచల మనస్తత్వం అన్నారు. రాజకీయాలకు లక్షణాలు, సామాజిక అవగాహన లేవన్నారు. ఆయన మాట్లాడుతున్న దాంట్లో అర్థం లేదన్నారు. ఆయన మనోభావాలకు అనుగుణంగా ఇష్టంలేని రీతిలో కాపులు,పార్టీ కార్యకర్తలు ఎలా నడుస్తారన్నారు.తాను ఈ ఎన్నికల్లో వంగా గీతకు అండగా నిలుస్తానన్నారు.ఆయనకు ఒక నిబద్ధత లేదన్నారు.సీఎం జగన్‌తో పవన్ అసలు పోల్చుకోలేరన్నారు. సిఎం జగన్ స్థాయి వేరు, పవన్ చెప్పే సిద్ధాంతాలు మైకులకే పరిమితం అన్నారు.ఆయన కార్యాచరణ మరో విధంగా ఉంటుందన్నారు.

**జనసేనలోకి నన్ను రమ్మని పవన్ పిలవడం ఆయన అవివేకం**

డబ్బుతో రాజకీయం చేయాలని పవన్ కళ్యాణ్ భావిస్తున్నారని ఎంపీ,పిఠాపురం అసెంబ్లీ వైఎస్సార్సీపీ అభ్యర్థి వంగా గీత అన్నారు.గత అయిదేళ్ళ తాము చేసిన అభివృద్ధి,సంక్షేమాన్ని చూసి ఓటేయమని ప్రజలను అడుగుతామని అన్నారు.నేను కాపు కుల మహిళా నేతగా ఉన్నాను, పిఠాపురంలో తనకు మంచి ఇమేజ్ ఉందన్నారు.తనకు బంధువులు, స్నేహితులు పిఠాపురంలో ఎక్కువన్నారు. బడుగు, బలహీన వర్గాల కుటుంబాలతో తనకు ఆత్మీయ అనుబంధం ఉందన్నారు,చిరంజీవిగారు పిలిచి టిక్కెట్టు ఇస్తే పిఠాపురం ఎంఎల్ఏగా పోటీ చేసి గెలిచానన్నారు. తన రాజకీయ జీవితంలో మరిచిపోలేనిది నానన్నారు.తనను సిఎం జగన్ ఎంపీ చేసారన్నారు. నా రాజకీయ సేవల్ని, స్థానిక ఇతరంశాలపై పవన్‌కు తగిన అవగాహన లేదన్నారు. ఆయన తనను జనసేనలోకి రమ్మనడం ఆయన అవివేకం,ఆయన పార్టీలోకి రమ్మనడం బాగుండదు అన్నారు.

ఇటువంటి అనుచిత వ్యాఖ్యలు సరికాదు, సుదీర్ఘకాలం నుంచి రాజకీయాల్లో, ప్రజాసేవలో ఉన్నాను. మాట్లాడే ముందు పవన్ ఆలోచించు కుని మాట్లాడాలన్నారు. సిఎం జగన్‌పై ప్రజలకు నమ్మకం ఉందన్నారు. పవన్ ఆ నమ్మకం ఎదన్నారు.ప్రజలు డబ్బులకు అమ్ముడుపోతారని ఆయన వ్యాఖ్యానించడం చూస్తే ఆయనకు వారి పట్ల ఎంతటి చులకన భావన ఉందో అర్థమవుతుందన్నారు.

## SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:20/03/24

| DAY - SINGAM SERIES Dr No:231 | DAY - KUIL SERIES Dr No:231 |
|---|---|
| 1st Prize Rs.100000/- 172590 | 1st Prize Rs.100000/- 664745 |
| 2nd Prize Rs.7000/- 81050 | 2nd Prize Rs.7000/- 62718 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 24284 28398 38318 39209 39478 | 15501 33241 40963 42310 51625 |
| 47376 57855 65721 80496 96327 | 71825 72421 83760 83872 86398 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0062 1067 2828 2901 6507 7794 8932 | 1119 1499 2944 3686 5508 5734 6046 |
| 9843 9926 9949 | 7800 8550 8836 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1473 3468 3543 5923 6628 7019 7665 | 0244 0892 1571 4103 4871 6229 7997 |
| 8341 8595 9976 | 8498 8973 9673 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0180 1672 3068 4966 6162 7564 9187 | 0284 1071 2411 4065 6024 7503 8416 |
| 0262 1756 3368 5187 6280 7580 9258 | 0309 1078 2553 4082 6035 7616 8417 |
| 0478 1879 3673 5439 6607 7582 9311 | 0333 1277 2599 4211 6053 7703 8487 |
| 0516 1906 3701 5516 6623 7753 9397 | 0335 1339 2601 4501 6239 7742 8546 |
| 0518 1934 3966 5534 6627 7787 9538 | 0447 1427 2623 4503 6366 7750 8966 |
| 0582 2221 4076 5545 6631 7856 9707 | 0451 1461 2714 4801 6465 7759 9060 |
| 0790 2376 4256 5604 6653 8087 9746 | 0612 1485 3068 4817 6569 7871 9387 |
| 0811 2380 4417 5816 6655 8187 9760 | 0691 1532 3400 4926 6705 7879 9493 |
| 0815 2462 4422 5833 6962 8215 9777 | 0749 1754 3454 5022 6723 7959 9592 |
| 0993 2489 4534 5880 7024 8719 9861 | 0768 1761 3488 5081 6839 7963 9654 |
| 1284 2522 4612 5898 7132 8859 | 0785 1872 3516 5613 6950 8010 |
| 1377 2730 4634 5929 7136 8887 | 0838 1902 3575 5658 7060 8140 |
| 1507 2742 4646 6069 7389 8977 | 0868 2061 3647 5730 7117 8174 |
| 1614 2749 4804 6100 7463 9028 | 0908 2223 3928 5790 7188 8193 |
| 1645 2975 4917 6130 7556 9099 | 1058 2243 3971 5875 7384 8304 |

## ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:20/03/24

| DAY - ROSA SERIES Dr No:231 | DAY - DEAR SERIES Dr No:231 |
|---|---|
| 1st Prize Rs.100000/- 195326 | 1st Prize Rs.100000/- 837812 |
| 2nd Prize Rs.7000/- 68372 | 2nd Prize Rs.7000/- 12175 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06297 23633 31983 33093 35998 | 00267 03064 04117 10592 24433 |
| 39542 41625 45229 72334 91591 | 34495 40182 59583 72422 80389 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0661 2273 2815 2861 3003 3403 5376 | 4534 5191 6065 6321 6970 7540 7609 |
| 5878 7164 7681 | 7883 8052 9901 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0800 0947 2022 5064 6018 7749 8790 | 0394 2611 2911 3785 4123 6330 6844 |
| 9067 9543 9631 | 8245 8954 9939 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0297 1350 2883 4130 6126 7272 9093 | 0106 1654 3011 4671 6220 7322 8346 |
| 0343 1362 2920 4136 6232 7452 9192 | 0190 1763 3055 4719 6278 7368 8487 |
| 0345 1478 2982 4298 6322 7789 9220 | 0523 1973 3148 4732 6292 7391 8816 |
| 0350 1502 2993 4526 6519 7894 9336 | 0615 2027 3171 4739 6467 7407 8818 |
| 0382 1923 3285 4764 6612 8079 9395 | 0678 2043 3310 4861 6567 7569 9239 |
| 0444 2020 3351 4775 6615 8283 9425 | 0679 2215 3342 4883 6745 7624 9515 |
| 0555 2101 3376 4804 6649 8312 9549 | 0720 2293 3554 5245 6800 7719 9566 |
| 0703 2249 3453 5325 6772 8403 9678 | 0725 2342 3706 5295 6823 7776 9577 |
| 0716 2250 3463 5458 6825 8494 9813 | 0771 2358 3934 5348 6861 7810 9593 |
| 0878 2570 3539 5517 6899 8568 9993 | 0913 2402 4090 5533 6910 8065 9632 |
| 0913 2649 3767 5632 6918 8585 | 1017 2575 4206 5587 7032 8076 |
| 0952 2692 3990 5670 6956 8602 | 1024 2649 4296 5601 7061 8081 |
| 1191 2769 4034 5945 7175 8609 | 1218 2742 4383 5672 7166 8096 |
| 1253 2803 4088 5984 7243 8720 | 1278 2910 4400 5691 7193 8303 |
| 1285 2838 4114 6022 7260 8916 | 1547 2941 4417 6112 7220 8316 |

## THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:20/03/24

| DAY - THANGAM SERIES Dr No:231 | DAY - VAIRAM SERIES Dr No:90 |
|---|---|
| 1st Prize Rs.100000/- 525654 | 1st Prize Rs.50000/- 417411 |
| 2nd Prize Rs.7000/- 99495 | 2nd Prize Rs.7000/- 99831 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06898 13824 29821 41004 45267 | 05248 11852 54848 60202 70491 |
| 52624 65444 66846 71476 73103 | 71442 78453 87122 97790 99421 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0697 1736 2214 3204 3271 5656 6931 | 0329 0569 0912 1870 4600 5031 6397 |
| 7150 9747 9885 | 6726 8511 9031 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1216 1434 2871 3583 3825 4023 5084 | 1066 2149 2270 6494 6757 7019 9555 |
| 7305 9602 9906 | 9595 9692 9808 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0077 1420 2948 4527 5806 7094 9032 | 0299 1862 3706 4822 6526 8060 9465 |
| 0079 1613 3009 4554 5819 7251 9069 | 0426 1863 3843 5378 6612 8064 9495 |
| 0129 1768 3017 4564 6063 7347 9093 | 0583 2037 3871 5451 6649 8150 9530 |
| 0177 2101 3276 4570 6071 7366 9173 | 0596 2106 4042 5573 6842 8243 9576 |
| 0184 2260 3437 4581 6121 7786 9355 | 0633 2109 4057 5675 6913 8279 9653 |
| 0190 2285 3551 4727 6161 7867 9379 | 0641 2161 4136 5677 6972 8397 9693 |
| 0214 2409 3684 5072 6198 8127 9545 | 0726 2390 4141 5836 7234 8446 9786 |
| 0741 2517 3731 5187 6298 8162 9597 | 0917 2435 4192 5886 7329 8524 9903 |
| 0765 2535 3828 5377 6316 8179 9668 | 1043 2992 4427 6023 7341 8560 9908 |
| 0803 2537 3838 5479 6438 8598 9901 | 1128 3044 4484 6069 7420 8872 9947 |
| 0893 2552 4199 5494 6472 8685 | 1166 3062 4547 6071 7500 8953 |
| 0904 2592 4244 5570 6593 8691 | 1455 3190 4704 6308 7577 8991 |
| 0955 2640 4271 5587 6671 8959 | 1642 3317 4706 6358 7695 9041 |
| 0982 2794 4339 5783 6780 8965 | 1666 3398 4723 6423 7707 9089 |
| 1157 2864 4451 5797 6787 9012 | 1733 3446 4727 6502 8052 9095 |

## NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:20/03/24

| DAY - NALLANERAM SERIES Dr No:231 | DAY - MANI SERIES Dr No:90 |
|---|---|
| 1st Prize Rs.50000/- 341114 | 1st Prize Rs.50000/- 241276 |
| 2nd Prize Rs.7000/- 19193 | 2nd Prize Rs.7000/- 00615 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10339 10420 13872 25098 27456 | 05536 13796 24156 37179 37894 |
| 35999 42817 59633 74278 75216 | 49252 59344 73445 77598 87245 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0551 1257 2295 3748 3784 3914 4997 | 0087 1879 1906 4061 4522 5517 7053 |
| 7179 8021 8920 | 7054 8079 8772 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2671 2737 3869 4724 6124 6481 7184 | 1194 1314 2418 2542 2790 6128 6504 |
| 7485 8011 9690 | 7970 8067 8500 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0167 1782 3086 4474 5659 6939 8843 | 0197 1555 3666 5394 7059 8552 9652 |
| 0268 1790 3223 4506 5843 7097 9099 | 0330 1660 3884 5451 7100 8598 9748 |
| 0342 1836 3392 4658 5857 7190 9273 | 0426 1688 3907 5472 7105 8634 9778 |
| 0537 1896 3407 4667 5892 7384 9526 | 0533 1784 3956 5519 7118 8703 9830 |
| 0734 2159 3562 4682 6000 7395 9582 | 0791 2194 4155 5527 7226 8733 9859 |
| 0973 2217 3609 4777 6014 7398 9740 | 0890 2406 4258 5579 7247 8748 9895 |
| 1171 2235 3727 4935 6209 7614 9804 | 0922 2499 4454 5663 7265 8819 9904 |
| 1190 2315 3803 5007 6295 7624 9871 | 0923 2510 4537 5792 7372 8905 9914 |
| 1200 2341 3847 5301 6609 7679 9888 | 1048 2539 4539 5910 7459 8916 9950 |
| 1217 2345 3948 5306 6626 7802 9924 | 1083 2558 4867 6030 7943 8957 9997 |
| 1432 2555 3994 5318 6764 7963 | 1095 2819 5189 6058 8168 9005 |
| 1464 2633 4218 5391 6783 8344 | 1140 2835 5304 6422 8220 9010 |
| 1617 2636 4251 5426 6881 8367 | 1393 3184 5325 6662 8468 9065 |
| 1654 2835 4333 5632 6896 8392 | 1401 3213 5332 6980 8499 9213 |
| 1695 3085 4407 5644 6921 8637 | 1430 3349 5368 7009 8551 9567 |

## KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:20/03/24

| DAY - KUMARAN SERIES Dr No:231 | DAY - VISHNU SERIES Dr No:231 |
|---|---|
| 1st Prize Rs.50000/- 744903 | 1st Prize Rs.50000/- 843857 |
| 2nd Prize Rs.7000/- 34915 | 2nd Prize Rs.7000/- 73866 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01952 14234 18353 34306 36135 | 12912 16481 17553 27306 42889 |
| 37208 53083 59370 63750 86838 | 74600 75318 78667 85230 87170 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1911 3278 3306 3610 4420 4651 4669 | 2543 2771 3321 4400 5120 5130 6344 |
| 7063 7866 8422 | 6756 7080 9112 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1683 2590 3146 3625 4698 7040 7406 | 2195 4207 4420 5102 6390 6517 8094 |
| 7543 8953 9467 | 8865 9194 9575 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0092 1356 3551 5125 6146 7650 8986 | 0035 0991 1931 3130 5312 7093 9332 |
| 0192 1445 3583 5161 6167 7678 9088 | 0039 1000 2240 3235 5427 7169 9361 |
| 0251 1498 3612 5383 6353 7721 9089 | 0085 1053 2454 3288 5647 7171 9454 |
| 0274 1666 3633 5396 6518 8186 9256 | 0110 1069 2482 3414 5670 7177 9477 |
| 0338 2148 3638 5469 6608 8198 9426 | 0128 1123 2486 3958 5701 7404 9597 |
| 0380 2331 3688 5505 6698 8252 9502 | 0421 1182 2550 4015 5733 8001 9598 |
| 0643 2468 3983 5514 6705 8286 9520 | 0496 1280 2553 4016 6313 8056 9743 |
| 1012 2720 4078 5545 6726 8368 9526 | 0511 1376 2615 4045 6401 8242 9752 |
| 1108 2790 4147 5564 6784 8377 9730 | 0536 1462 2629 4230 6499 8437 9877 |
| 1117 2945 4340 5567 6822 8487 9960 | 0540 1591 2670 4459 6858 8560 9901 |
| 1185 2955 4410 5577 6897 8604 | 0619 1633 2740 4471 6881 8914 |
| 1187 2968 4656 5834 6965 8786 | 0703 1750 2782 4479 6929 9042 |
| 1237 2979 4820 5846 7190 8823 | 0733 1763 2919 4645 6985 9113 |
| 1256 3260 5011 5995 7304 8889 | 0771 1816 3065 4884 6991 9229 |
| 1261 3534 5058 6124 7566 8970 | 0820 1832 3100 5152 7008 9315 |

## SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:20/03/24

| SWARNALAXMI SERIES Dr No:231 | DAY - LION SERIES Dr No:90 |
|---|---|
| 1st Prize Rs.50000/- 831238 | 1st Prize Rs.50000/- 139103 |
| 2nd Prize Rs.7000/- 42899 | 2nd Prize Rs.7000/- 74107 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18512 29421 31769 53517 53805 | 17546 28850 39762 41207 52246 |
| 64960 75504 86254 97238 97503 | 63206 63769 74532 85904 96309 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1119 2489 2974 4415 4787 5691 5850 | 1914 3605 4703 5905 6530 7392 7494 |
| 5944 6540 7533 | 7938 9200 9719 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0750 3241 3763 7451 8538 8696 8881 | 2974 3858 4750 6266 6610 7748 9071 |
| 9097 9141 9780 | 9739 9957 9998 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0084 1514 3118 4249 5790 7239 9119 | 0001 1199 3244 4169 6161 7588 8884 |
| 0186 1617 3150 4308 5846 7251 9261 | 0032 1249 3484 4380 6232 7686 8888 |
| 0220 1889 3170 4427 6365 7265 9361 | 0080 1518 3510 4439 6330 7822 9014 |
| 0264 1995 3249 4603 6376 7301 9436 | 0095 1897 3559 4578 6339 7934 9033 |
| 0344 2311 3349 4746 6425 7364 9541 | 0294 1984 3637 4708 6502 8076 9053 |
| 0719 2370 3421 4881 6464 7592 9609 | 0322 2082 3686 4894 6670 8219 9233 |
| 0725 2372 3478 4884 6467 7616 9658 | 0327 2130 3740 4931 6675 8352 9354 |
| 0799 2394 3481 5008 6519 7864 9907 | 0367 2224 3849 5054 6693 8508 9370 |
| 0965 2628 3541 5092 6712 8034 9913 | 0439 2276 3894 5302 6848 8572 9669 |
| 1068 2757 3551 5255 6745 8380 9924 | 0724 2367 3989 5320 6866 8621 9909 |
| 1076 2796 3673 5307 6754 8476 | 0814 2402 4022 5485 6907 8630 |
| 1141 2798 3747 5387 6852 8607 | 0820 2548 4064 5629 6950 8749 |
| 1194 2806 3806 5399 6935 8753 | 0902 2554 4108 5975 7147 8831 |
| 1331 2937 4047 5778 7022 8817 | 0981 2657 4138 6027 7337 8870 |
| 1493 2973 4080 5781 7099 9043 | 1102 2961 4156 6091 7587 8871 |

# ప్రపంచంలోనే మూడో అతిపెద్ద
# స్టార్టప్ వ్యవస్థ మనదే: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, మార్చి 20:** దేశాభివృద్ధిలో అంకుర సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ప్రధాని మోడీ తెలిపారు. మూడోవిడత అధికారంలోకి వచ్చాక భారత్‌ను ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఢిల్లీలోని భారత మండపంలో 'స్టార్టప్ మహాకుంభ్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. '1.25 లక్షల స్టార్టప్‌లు, 110 యూనికార్న్‌లతో భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా అవతరించింది. సరైన సమయంలో కచ్చితమైన నిర్ణయాలతో అభివృద్ధి చెందిన దేశంగా అవతరించేందుకు రోడ్‌మ్యాప్ రూపొందించాం.

దేశ యువత స్టార్టప్‌ల ద్వారా వినూత్న ఆలోచనలతో సరికొత్త ఆవిష్కరణలు చేపట్టి పెట్టుబడులను ఆకర్షించారు. ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎదిగారు. దేశంలో 45 శాతం స్టార్టప్‌లను నడిపిస్తున్నది మహిళలే. మధ్యంతర బడ్జెట్‌లో పరిశోధనలు, ఆవిష్కరణల కోసం రూ. లక్ష కోటి బడ్జెట్ కేటాయించడం స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు మా ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం' అని ప్రధాని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని రాజకీయాల్లో స్టార్టప్‌లపై లోక్తులు విసిరారు.

'చాలా మంది స్టార్టప్‌లను ప్రారంభించారు. రాజకీయాల్లో ఇవి ఎక్కువ. ప్రతిసారీ కొత్త స్టార్టప్‌లు ప్రారంభించాల్సిందే. కానీ, మీ స్టార్టప్‌లకు రాజకీయాల్లో వాటిని చాలా వ్యత్యాసం ఉంది. మీరు ప్రయోగాత్మకంగా వ్యవహరిస్తారు. ఒక ఆలోచన కార్యరూపం దాల్చకుండా మరో ఇండియాతో ముందుకు సాగుతారు' అని మోడీ పేర్కొన్నారు.

# లోకేష్ కాన్వాయ్‌ని తనిఖీ చేసిన పోలీసులు

>> తనిఖీలు జరిగాయి.పోలీసు తనిఖీల సందర్భంగా టీడీపీ నాయకులు వ్యాఖ్యానిస్తూ నారా లోకేష్ ఎన్నికల కోడ్‌ను అతిక్రమించి వ్యవహరించరన్నారు.కాన్వాయ్‌ని తనిఖీ చేసిన పోలీసులు అదే విషయాన్ని తనిఖీ చేసిన అనంతరం స్పష్టం చేసారన్నారు.మంచి ఉద్దేశంతో పోలీసులు తమ విధులను నిర్వహిస్తే సహకరిస్తామన్నారు. తాడేపల్లి,ఉండవల్లి సెంటరు,కరకట్ట, ప్రకాశం బ్యారేజీ, కనకదుర్గమ్మ వారధిపై ఎన్నికల విధుల్లో భాగంగా పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు.మంత్రులు,కీలక రాజకీయ నేతలు అనేక ఉపేక్ష లేకుండా పోలీసుల తనిఖీలు జరుగుతున్నాయి.అనుమానం వచ్చిన ప్రతి వాహనాన్ని వారు తనిఖీ చేస్తున్నారు.

# విభిన్న రూపాల్లో ఎన్నికల ప్రచారం

>> ల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ సమన్వయకర్తలు, నియోజకవర్గ పరిశీలకులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాలల్లో భిన్నమైన రూపాల్లో ప్రచారం చేస్తూ ప్రజలను ఆకట్టుకుంటుందని అలాగే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళుతూ ఏ ప్రభుత్వం మేలు చేసిందో జనాలను ఆలోచించే విధంగా చేస్తుందని అందులో భాగంగానే మేమంతా సిద్ధం అనే బస్సుయాత్ర కార్యక్రమాన్ని ఈనెల 27న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇడుపులపాయ నుండి ప్రారంభిస్తున్నారని మొదటి బస్సుయాత్ర కార్యక్రమం కడప జిల్లా ప్రొద్దుటూరులో జరుగుతుందని,28వ తేదిన నంద్యాలలో,29వ తేదిన కర్నూలుపార్లమెంట్ పరిధిలోని ఎమ్మిగనూరులో జరుగుతుందని తెలిపారు.అలాగే రాబోవు 30 రోజుల్లో ప్రతి రోజు ప్రతి జిల్లాలో బస్సుయాత్ర ద్వారా బహిరంగ సభలను నిర్వహించడం జరుగుతుందని అలాగే ముఖ్యమంత్రి ఎన్నుకున్న ఒక గ్రామంలో ప్రజలతో ముఖాముఖి ఉంటుందని అక్కడ జిల్లాలోనే బస చేస్తారని కావునా ఆయా జిల్లాల ఎమ్మెల్యేలు,ఎంపిలు,పార్టీ సమన్వయకర్తలు ప్రతిఒక్కరు మేమంతా సిద్ధం సభలను విజయవంతం చేయడం పై దృష్టిపెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో భాగంగా సిద్ధం సభ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది.రాష్ట్రంలో కార్యకర్తలు ఉత్సాహంగా ఉన్నారని రాయలసీమలో మరింత ఉత్సాహం కనిపిస్తుందని ఇదే ఉత్సాహాన్ని మే 13న ఓటింగ్ రూపంలో చూపించాలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.

**పొత్తులులేకుండా చంద్రబాబు నిలబడలేడు :**

చంద్రబాబు రాజకీయ వికలాంగుడని ఇప్పుడు అతనికి ఊతకర్రలుగా జనసేన,బిజెపి వచ్చాయని ఎంత మంది కలిసి పోటీచేసినా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒంటరిగానే ఎన్నికల్లో పోరాడుతారని మేం మూడు రాజధానులకు కట్టుబడి ఉన్నామని కర్నూలులో న్యాయరాజధాని ఉంటుందని వచ్చే వైఎస్సార్సీ ప్రభుత్వంలో న్యాయ రాజధానిని ఇక్కడే ఏర్పాటు చేస్తామని ఇప్పటికే ఈ ప్రాంతంలో లా యూనివర్శిటీ శంకుస్థాపన జరిగిందని ఈ విషయాన్ని ప్రతిఒక్క విద్యావంతుడు,కార్యకర్తలు,ప్రతిఒక్కరు గమనించి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి తోడ్పాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాయలసీమ ఇన్‌చార్జ్ రామసుబ్బారెడ్డి,కర్నూలు జిల్లా వైఎస్సార్సీ అధ్యక్షుడు, మేయర్ బి.వై.రామయ్య, కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి, ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి,నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రాకిషోర్‌రెడ్డి,నంద్యాల ఎంపి పోచాబ్రహ్మానందరెడ్డి,ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి,రాష్ట్ర జలవనరులశాఖ ప్రభుత్వ సలహాదారుడు గంగుల ప్రభాకర్‌రెడ్డి,ప్రస్తుత పోటీలో ఉన్నటువంటి బుట్టా రేణుక, ఎ.ఎం.డి.ఇంతియాజ్, డిప్యూటీ మేయర్లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాలిసెట్-2024

>> కానున్నాయన్నారు.పరీక్షల షెడ్యూల్‌ను అనుసరించి సి20, సి-16/ఇఆర్-91/ ఇఆర్-20 స్కీమ్‌లకు సంబంధించిన అన్ని సప్లిమెంటరీ పరీక్షలు సైతం అదే తేదిన ప్రారంభమవుతాయన్నారు. ఈ పరీక్షలకు అపరాధ రుసుము లేకుండా ఎగ్జామ్ ఫీ కట్టడానికి మార్చి 26 ఆఖరు తేదిగా ఉందన్నారు. సి23 ఫస్ట్ ఇయర్ పరీక్షలు మే 2వ తేదినుంచి జరుగుతాయన్నారు.ఇందుకు సంబంధించి విడుదల చేస్తున్నామన్నారు.

## వారం - వర్జ్యం

**తేది: 21-03-2024,గురువారం,**
**శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,**
**ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం**
**శిశిర ఋతువు, శుక్ల పక్షం**
ద్వాదశి తె 4:45 , ఆశ్లేష రా 1:26
వ,మ 12:55 -2:42,
దు:ఉ 10:22 - 11:10, 2) మ 3:12-4:00,
శుభసమయం-లేదు ,
రాహుకాలం - మ . 01:30-3:00 వరకు

## వార్తాఫలం

**మేషం:**సోదరుల నుంచి శుభవార్తలుఅందుకుంటారు.నూతన వ్యాపారాలు కలిసి వస్తాయి.

**వృషభ:**వాహనాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు.శుభకార్యాలు ఘనంగా నిర్వహిస్తారు.

**మిథునం:** నూతన కార్యక్రమాలు చేపట్టి విజయవంతంగా పూర్తి చేస్తారు. పరీక్షల్లో విజయం.

**కర్కాటకం:** దీర్ఘకాలిక ఋణాలు తీరుస్తారు.దూరప్రాంతాల నుండి శుభవార్తలు వింటారు.

**సింహం:** కొత్త మిత్రులను కలిసి సమాచారం అందుకుంటారు. అనారోగ్య సమస్యలు వస్తాయి.

**కన్య:** ఇంటాబయట అనుకూల వాతావరణం నెలకొంటుంది. ప్రయాణాలలో అసౌకర్యం.

**తుల :** రాజకీయ పైరవీలు లభిస్తాయి. ముఖ్య పనులలో విజయం సాధిస్తారు .

**వృశ్చికం:**ఉద్యోగస్తులకు అనుకూల మార్పులు. పనులలో జాప్యం జరిగినా పూర్తి చేస్తారు.

**ధనుస్సు:** ఆకస్మిక ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. పొగడ్తలకు పొంగిపోవద్దు.

**మకరం :**పనులలో ఏర్పడిన ఆటంకాలు కొంత వరకు తగ్గుతాయి.

**కుంభం:**ఉద్యోగ, వివాహ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. కొత్త పనులకు శ్రీకారం చుడతారు.

**మీనం:** వివాదాలకు దూరంగా వుండటం అన్ని విధాలా మంచిది. నేత్రవ్యాధులు బాధిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

21-3Pg3exHMNWJQE.qxd:21-3Pg3exHMNWJQE.qxd 01/01/01 6:34 AM Page 1



భారత అంతరిక్ష పరిశోధన సంస్థకి

## ఏవియేషన్ వీక్ లారియేట్స్ అవార్డు

**- షార్‌లో శాస్త్రవేత్తలకు పలువురు ప్రశంసలు**

**శ్రీహరికోట (తడ), మార్చి 20 ప్రభాతవార్త** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో మరో ప్రతిష్టాత్మక అవార్డును దక్కించుకుంది. చంద్రయాన్-3 మిషన్ సాధించిన ఘన విజయానికి ఏవియేషన్ వీక్ లారియేట్స్ అవార్డు ఇస్రోని వరించింది. ఇస్రో తరపున అమెరికాలోని ఇండియన్ ఎంబసిలో డిప్యూటీ అంబాసిడర్ శ్రీప్రియా రంగనాథన్ ఈ అవార్డును అందుకున్నారు. ఇస్రో ఈ అవార్డుకు ఎంపిక కావడాన్ని పలువురు శాస్త్రవేత్తలను ప్రశంసించారు. శాస్త్రవేత్తలు కూడా అవార్డు రావడం పట్ల ఎంతో సంబరపడ్డారు. శ్రీహరికోటలోను ఒకరినొకరు అభినందించు కున్నారు. ఇటీవల చంద్రయాన్-3తో పాటు పలు కీలక పరిశోధనలు, పరీక్షలు, ప్రయోగాలు ఇస్రో ఆధ్వర్యాన విజయవంతం అవుతున్నాయి. ఏరోస్పేస్ ఇండస్ట్రీలో అసాధారణ విజయాలను సాధించినందుకు ఏవియేషన్ వీక్ ఇటువంటి అంతర్జాతీయ అవార్డు అందజేస్తోంది.



## పవన్ కాదంటే నేనే పోటీ

**- నియోజకవర్గం అభివృద్ధిపై ఎంపి, ఎమ్మెల్యేలు చర్చకు సిద్ధమా?**

**- టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే ఎస్‌విఎస్‌ఎన్ వర్మ**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, పిఠాపురం, మార్చి 20, ప్రభాతవార్త :** పిఠాపురం నియోజకవర్గంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పోటీ చేయకుండా కాకినాడ ఎంపీగా పోటీ చేస్తే పిఠాపురం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉంటానని మాజీ ఎమ్మెల్యే టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ వర్మ అన్నారు. బుధవారం చేబ్రోలులో ఎస్‌విఎస్ గార్డెన్స్‌లో పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వర్మ మీడియాతో మాట్లాడుతూ పవన్ పిఠాపురం నుండి పోటీ చేస్తానని ప్రకటించడంతో చంద్రబాబు నాయుడు ఆదేశం మేరకు పొత్తు ధర్మంలో భాగంగా ఆయన గెలుపుకు శక్తి వంచన లేకుండా సహకరిస్తామన్నారు. ఒకవేళ నియోజకవర్గం నుండి పవన్ పోటీ చేయకుండా వేరే ఎవరినైనా పోటీలో పెడితే కార్యకర్తల అభీష్టం మేరకు తానే ఖచ్చితంగా పోటీలో ఉండి తీరుతానని వర్మ అన్నారు. అలాగే పవన్ కాకుండా ఎవరైనా పోటీ చేయాల్సి వస్తే టిడిపి నుంచి తనకే పోటీ చేసే అవకాశం ఇస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారని వర్మ తెలిపారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామన్నారు. వైసిపి ప్రభుత్వ పాలనలో మత్స్యకారులు, రైతులు అష్టకష్టాలు పడుతుంటే వారిని పట్టించుకునే వారే కనిపించట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ సర్కార్‌లో నియోజకవర్గ అభివృద్ధి శూన్యమని వర్మ విమర్శించారు. అదేవిధంగా ఎంపి వంగా గీత, ఎమ్మెల్యే పెండెం దొరబాబు చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు చూపాలని, అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అని వర్మ ప్రశ్నించారు. ప్రభుత్వం కనీసం రైతు పంట పండించుకోవడానికి నీళ్ల కూడా ఇవ్వలేకపోతున్నారన్నారు. కష్టకాలంలో ప్రజలను ఆదుకోని నాయకులు ప్రజల్లోకి వెళ్లి ఏ విధంగా ఓట్లను అడుగుతారన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు మాజీ జడ్పిటిసి బర్ల అప్పారావు, మండల పార్టీ అధ్యక్షులు సఖుమళ్ళ గంగాధర్, నాయకులు నల్ల శ్రీను, రాజుబాబు, దేవేంద్రుడు, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల సమాచారం

### తెప్పపై విహరించిన సీతాలక్ష్మణసమేత శ్రీరామచంద్రమూర్తి



**తిరుమల,మార్చి 20ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిలో సాయంసంధ్యవేళ చల్లటిగాలులు వీస్తుండగా ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఉత్స వమూర్తులు సీతాలక్ష్మణసమేత శ్రీరామచంద్రమూర్తి బుధవారం సాయంత్రం తెప్పపై విహరించారు. తిరుమల ఆల యానికి ఉత్తరభాగాన వున్న పవిత్ర పుష్కరిణిలో ప్రత్యేకంగా నిర్మించిన తెప్పపై సాయంత్రం స్వామివారిని ఆలయ అర్చకులు కొలువుదీర్చారు. ఇక్కడ వేదో క్తంగా మంత్రోచ్చరణ చేసి, కర్పూర హారతులిచ్చారు. అనంతరం భక్తుల గోవింద నామస్మరణల మధ్య తెప్పను ముందుకు కదిలించారు. ఇలా స్వామివారు పుష్కరిణిలో మూడు ప్రదక్షణలు చేస్తూ భక్తులను కటాక్షించారు. ఈ సందర్భంగా అన్నమాచార్య కళాకారులు స్వామివారిపై భక్తిసంగీతాలను ఆలపించారు. భక్తులు తమదైన రీతిలో ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడేలా గోవింద నామాలతో పులకించారు. గృహస్థభక్తులు కూడా తెప్పోత్స వాలను వీక్షించి ముగ్ధులయ్యారు. ఈ తెప్పోత్స వంలో టిటిడి పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ అర్చకులు ,టిటిడి ఇంజనీరింగ్, వాటర్‌వర్క్సు విభాగం సిబ్బంది ,భక్తులు పాల్గొన్నారు. పుష్కరిణి చుట్టూ దశావతారాలు విద్యుద్దీపాలంకరణలు ఆకట్టుకున్నాయి.

### నడకమార్గాల్లో భక్తుల భద్రతకు టిటిడి సిద్ధం ! - అదనపు భద్రత సిబ్బందితో గస్తీ



**తిరుమల,మార్చి 20ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం అటవీప్రాంతంలోని అలిపిరి -తిరుమల కాలినడక మార్గంలో మళ్ళీ తాజాగా ఎలుగుబంటి కదలికలు గుర్తించడంతో టిటిడి అప్రమత్తమైంది. గత ఏడాది చవిచూసిన విషాద ఘటనలు, వరుసగా కాలినడక మార్గాల్లో చిరుతలు, ఎలుగు బంటి సంచారంతో భక్తులు హడలిపోయారు. ఏకంగా మూడునెలలు భక్తులకు పూర్తిరక్షణ కల్పించారు. పలు చర్యలు తీసుకున్నారు. గత ఐదునెలలుగా ప్రశాంతంగా ఉన్న కాలినడక మార్గంలో తాజాగా ఎలుగుబంటి కనిపించడంతో టిటిడి అటవీశాఖ కూడా అప్రమత్తమైంది. భక్తుల భద్రతకు రెండు ప్రధానమైన అంశాలపై దృష్టి సారించారు. సిసి కెమెరాల ఫుటేజీలో ఎలుగుబంటి సంచారం గుర్తించారు. నడకదారి భక్తులను వందమంది లెక్కన గుంపుగా భద్రత సిబ్బంది గట్టి బందోబస్తు నడుమ అనుమతించేలా నిర్ణయించారు. ప్రతిరోజూ అలిపిరి కాలినడక మార్గంలోనే 20వేలమంది వరకు భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా కొండకు చేరుకుంటున్నారనేది టిటిడి వర్గాల సమాచారం.

### తిరుమలకు చేరుకున్న నారా లోకేష్ కుటుంబం

**- స్వామిసన్నిధిలో నేడు దేవాన్ష్ పుట్టినరోజు**

**తిరుమల,మార్చి 20ప్రభాతవార్తప్రతినిధి:** టిడిపి యువనేత ,జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ కుటుంబంతో కలసి బుధవారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. గురువారం (నేడు) ఆయన కుమారుడు నారా దేవాన్ష్ పుట్టిన రోజు సందర్భంగా కులదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకోనున్నారు. అంతేగాక ప్రతి ఏడాది స్వామివారి సన్నిధిలో ,అన్నప్రసాదం భవనంలో దేవాన్ష్ పేరున భక్తులకు అన్నప్రసా దాలు అందించేందుకు విరాళాలిస్తారు. స్వయంగా వీళ్ళంతా కలసి భక్తులకు అన్నప్రసాదాలను వడ్డిస్తారు. బుధవారం రాత్రి తిరుమలకు చేరుకున్న నారా భువనేశ్వరి, నారా లోకేష్, నారా బ్రాహ్మణి, దేవాన్ష్‌తో బాటు కుటుంబసభ్యులకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఎన్నికల కోడ్ అమలుతో అధికారులు ఎవరూ వీరిని కలవలేదు. గుర వారం స్వామివారి దర్శనంలో పాల్గొని అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు వడ్డిస్తారు.

### అలిపిరి నడకమార్గంలో మళ్లీ ఎలుగుబంటి !

**- ట్రాఫ్ కెమెరాల్లో గుర్తించిన అటవీశాఖ**

**తిరుమల,మార్చి 20ప్రభాతవార్తప్రతినిధి:** వేసవికాలం కావడంతో అడవుల్లోని వన్య ప్రాణులు ఆహారం, తాగునీటికోసం జనా వాసం లోకి వచ్చేస్తున్నాయి. గత ఏడాది మూడునెలలు అలిపిరి కాలినడకమార్గంలో చిరుతపులి, ఎలుగుబంటి సంచారంతో హడలిపోయిన శ్రీవారి భక్తులు మళ్ళీ ఇప్పుడు నడకమార్గంలో ఎలుగుబంటి కదలికలు గుర్తించడంతో ఎప్పుడు ఎటు వస్తుందోనని భక్తులు హడలిపోతున్నారు. అటవీప్రాంతంలో కాలినడక మార్గానికి అనుబంధంగా ఏర్పాటుచేసిన ట్రాఫ్ కెమెరాల్లో దీన్ని గుర్తించారు. ఇప్పుడు ఎలుగుబంటి కదలికలు నిశితంగా గమనిస్తూ దాన్ని పట్టివేయడానికి ప్రత్యేక బోన్లు ఏర్పాటు చేసే దిశగా అటవీఅధికారులు ముందుకు కదలు తున్నారు. చిరుతపులులు, ఎలుగుబంట్లు సంచారం ఉన్న అలిపిరి కాలినడక మార్గంలో 7వ మైలు నుండి మొదటిఘాట్‌రోడ్డు కలిసే లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు ఇప్పటికే హైఅలర్ట్‌జోన్‌గా టిటిడి ప్రకటించి తగిన విధంగా భద్రతను కట్టుదిట్టం చేసింది. కాలినడక భక్తులను గుంపులుగా పంపడం, వారితో బాటు భద్రత సిబ్బందిని నియ మించడం తెలిసిందే. అయినా నడకదారి పూర్తిగా దట్టమైన అటవీప్రాంతం మధ్యలో ఉండటంతో వన్యప్రాణులు ఆహారం, తాగు నీటికోసం ఇటుగా వచ్చేస్తున్నట్లు అటవీశాఖ అధికారులు గుర్తించారు. ఎలుగుబంటి కదలికలపై టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి బుధ వారం అటవీ, విజిలెన్స్ సిబ్బందిని అప్రమత్తం చేసి సూచనలు చేశారు. సోమ,మంగళవారాలు రాత్రివేళల్లో గాలిగోపురం నుంచి 7వ మైలు వరకు, లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం మార్గంలో ఎలుగు బంటి సంచరిం చినట్లు సిసి కెమెరాల ఫుటేజీ గుర్తించారు. దీంతో ఇప్పుడు భక్తులను రక్షణ కల్పించేందుకు చర్యలు తీసు కుంటున్నారు.

## చేనేతలకు కొత్త మగ్గాలు, మార్కెట్ సదుపాయం

**- మంగళగిరిలో చేనేతకు పూర్వవైభవం తీసుకొస్తా - సొసైటీల ప్రతినిధులతో నారా లోకేష్**



బుధవారం సమావేశంలో మాట్లాడుతున్న లోకేష్, చిత్రంలో డాక్టర్ పెమ్మసాని తదితరులు

**అమరావతి, మార్చి 20, ప్రభాతవార్త ప్రతినిధి:** మంగళగిరి చేనేతకు పూర్వవైభవం తీసుకొస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు.. మంగళగిరి అంటేనే చేనేతకు ప్రసిద్ధిఅని చెబుతూ, ఒడిదుడుకుల్లో ఉన్న ఈరంగానికి చేయూతనిస్తామని ఆయన చెప్పారు.. బుధవారం ఉండవల్లిలోని నివాసంలో చేనేత సొసైటీల ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. ఈసందర్భంగా లోకేష్ మాట్లాడారు.. ఇప్పటికే మంగళగిరిలో వీవర్స్ శాలను ఏర్పాటు చేసి ఉపాధి కల్పించటం జరిగిందని తెలిపారు. టాటా తనేరియాతో ఒప్పందం కుదుర్చుకుని సాంకేతిక పరిజ్ఞానానిన జోడించామనితెలిపారు. సరికొత్త డిజైన్స్ ను తీసుకురావాల్సి న అవసరంఉందని అన్నారు.. అధికారంలోకి వచ్చాక చేనేతకు సబ్సిడీలు ఇచ్చి ప్రోత్స హిస్తామన్నారు.కొత్త మగ్గాలను తీసుకొచ్చి, మార్కెట్ సదుపాయాలను పెంచుతామని లోకేష్ హామీనిచ్చారు. కేంద్రంతో మాట్లాడి చేనేత రంగంపై జీఎస్టీ లేకుండా చేస్తామని తెలిపారు. చేనేతలను ప్రైవేటు కంపెనీలతో అనుసంధానించి, అవకాశాలను విస్తృతం చేస్తామని పేర్కొన్నారు.. ఆప్కోపై ఆధారపడకుండా, మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని అన్నారు. 'యువగళం' పాదయాత్ర సమయంలో ధర్మవరం, వెంకటగిరి చేనేత కార్మికులు పడుతున్న కష్టాలపై నాకు పూర్తి అవగాహన ఉందన్నారు. మగ్గాలను అప్‌గ్రేడ్ చేఇస మెరుగైన కొత్త డిజైన్లు తీసుకొస్తామని చెప్పారు. మంగళగిరి పానకాల లక్ష్మీనరసింహస్వామి ఆలయభూమి వివాదాన్ని పరిష్కరిస్తామని లోకేష్ తెలిపారు. రాష్ట్రాభివృద్ధి, ఉద్యోగాల కల్పనలో వ్యాపారులు, రిటైల్ వ్యాపారులదీ కీలకపాత్రే అని చెప్పారు.. మన ప్రభుత్వం వచ్చాక మీరు అడిగినవి చేస్తానని తెలిపారు. కానీ ఉద్యోగావకాశాలు కల్పించాలని అన్నారు. కాస్ ఆఫ్ దూయింగ్ బిజినెస్ విధానాన్ని తీసుకొస్తామని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజల ఆదాయాన్ని రెట్టింపుచేయటంమే లక్ష్యమని లోకేష్ తెలిపారు.. గత ఎనినకల్లో ఓడిపోయినా, ప్రజలకు సేవ చేయాలన్న కసి, పట్టుదలతోనే మంగళగిరి ప్రజలను అంటిపెట్టుకుని సొంత నిధులతో సేవలందిస్తున్నానని చెప్పారు. అభివృద్ధి చేయాలనే తపన నాలో ఉందని ఆయన వ్యాఖ్యానించారు.. మంగళగిరిలో పుట్టి పెరగకపోయినా, సొంత ఊరులా భావించే అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టానని లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి ప్రజలకు శక్తిచందన లేకుండా సేవ చేస్తున్నానని తెలిపారు. ఈసందర్భంగా వ్యాపారులు మాట్లాడుతూ, చెత్తపన్ను చెల్లించకపోతే చెత్తను తీసుకెళ్లటం లేదని, హోటళ్ల నుంచి నెలకురూ.3వేల చెత్తపన్నులు వసూలు చేస్తున్నారని అన్నారు. దూరప్రాంతాల నుంచి వచ్చే వాహనాల నుంచి ఆశీలు వసూలు చేస్తున్నారనితెలిపారు. .'ప్రజాప్రభుత్వం' వ్యాపారులపై పన్ను భారం తగ్గిస్తామని లోకేష్ హామీనిచ్చారు.



## ఎపి సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి మద్దతు

**లోక్‌సత్తా వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాశ్ నారాయణ**

**విజయవాడ,మార్చి20,ప్రభాతవార్త:** ఏపీలో సార్వ త్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి మద్దతును ఇస్తు న్నట్లు లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాశ్ నారాయణ తెలిపారు. బుధవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాంగ్రెస్ పార్టీ విధానాలపై పలు విమర్శలు చేసారు. శాంతి భద్రతల పరిస్దితులపై అను మానాలు వ్యక్తం చేసారు. రాష్ట్రంలో ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతాయా? అనే సందేహం కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకుంటారా ? అనే రీతిలో ఇక్కడి పరిస్దితులున్నాయన్నారు. ఓటర్లు ఎవ్వరికి భయ పడాల్సి న అవసరం లేదన్నారు. నిర్భయంగా నమ్మిన వారికి ఓటు వేయండి. సామాన్యుల జీవితాలు మారాలంటే అభివృద్ధి చూసి ఓటే యాలన్నారు. సంక్షేమం, అభివృద్ధి సమతూకం పాటించాలన్నారు. అలా కాకుండా చేయడం వలన ఆర్దిక సంక్షోభం ఏర్పడుతుందన్నారు. ఇవి ప్రజల జీవన విధానం మీద ఆధారపడ తాయన్నారు. పలు వర్గాల ప్రయోజనాలకు భంగం కలుగుతుందన్నారు. రాష్ట్రంలో అందరికి సమన్యాయం జరుగకుండా అభ్యున్నతి ఎలా సాధ్యమవుతుందన్నారు. ఇవన్ని తాము ఆలో చించిన తరువాతే ప్రజలు ఒక స్దిర నిర్ణయం తీసుకోవాలన్నారు. ఓటు హక్కును కచ్చితంగా వినియోగించుకోవాలన్నారు. రాష్ట్రంలో ఆర్దిక భవిష్యత్తు కాపాడే దిశలో ఆలోచన జరగా లన్నారు. పేద ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని నేతలు ఆడుకుంటున్నారన్నారు. ఏపీ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచు కుని ఎన్డీఏ కూటమి(టీడీపీ, బీజేపీ, జనసేన)కు తాము మద్దతును ఇస్తున్నామన్నారు.

## స్వేచ్ఛగా పోలింగ్ జరిగితే పుంగనూరులో 'పెద్దిరెడ్డి' ఓటమి ఖాయం

**- మాఫియాల పొత్తులేకుండా నిలబడలేరు**

**- హత్యకు బలైనవారిచే పెద్దిరెడ్డి వికలాంగుడవుతారు**

**- రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు**



బుధవారం టెక్కలి నియోజకవర్గంలో పర్యటించిన అచ్చెన్నాయుడు

**అమరావతి, మార్చి 20, ప్రభాతవార్త ప్రతినిధి:** తమ పార్టీ అధినేత చంద్రబాబు రాజకీయ వికలాంగుడంటూ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అహంకారపూరితంగా నోరుపారేసుకుంటున్నారని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.. పెద్దిరెడ్డి ఎన్నో హత్యలు చేయించారని, ఈ హత్యలకు బలైన కుటుంబాల చేతుల్లో ఎపుడో ఒకప్పుడు ఆయన వికలాంగుడ వుతారేమో ఆయన ఆంతరాత్మ చెబుతున్నట్టుగా ఉందని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు.. అందుకే పెద్దిరెడ్డి తన స్థితిని చంద్రబాబుకు అంటగట్టి నోరుపారేసుకుంటు న్నారని అచ్చెన్నా యుడు ధ్వజమెత్తారు. రౌడీలు, మాఫియాలు , కళంకిత పోలీసుల పొత్తులేకుండా పెద్దిరెడ్డి పుంగ నూరులో గెలవలేరనేది కొండంత సత్యమన్నారు. అందుకే 700 మందిపై అక్రమ కేసులు పెట్టిం చారన్నారు. ప్రతిపక్ష నేతల ఇల్లు, కార్యాలయాల ధ్వంసం చేయించారన్నారు.. స్థానిక సంస్థల ఎన్నికల్లో హింసకు పాల్పడి, నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారని అన్నారు.. పొత్తులు పెట్టుకున్నందుకు చంద్ర బాబును రాజకీయ వికలాంగుడన్న పెద్దిరెడ్డికి దమ్ముంటే.. ప్రధాని మోడీ పొత్తులపై ఆ మాట అనగలా? అని ప్రశ్నించారు. టిడిపి పొత్తులు బహిరంగ మని, జగన్ రెడ్డివి చీకటి పొత్తులు కాదా? అని ప్రశ్నించారు.. మాఫియాలతో కళంకితులతో జగన్ పొత్తుల సంగతి ప్రజలకు తెలుసు అని అనానసరు.. రావణ వధ కోసనం శ్రీరాముడే వానరులతో పొత్తుపెట్టుకున్నారని అన్నారు.. దోపిడీ, నేరాల నుంచి రాష్ట్రాన్ని కాపాడు కోవటానికి ప్రజాకాంక్ష మేరకు టిడిపి పొత్తులు అని అన్నారు. వైసిపికి సత్తా ఉంటే పొత్తులపై ఎందుకు విషయం కక్కుతున్నారు? అంటూ అచ్చెన్నాయుడు నిలదీశారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడటంతో టిడిపి తన ప్రచార జోరును పెంచింది.. కోటబొమ్మాళి మండలం కిట్టయ్యపేట, సోమనాథ పురం, ఎండపేట, పట్టుపురం గ్రామాల్లో రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం పర్యటించారు.. సూపర్‌సిక్స్ పథకాలే టిడిపి కూటమిని అధికారంలోకి తెస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.. ఇంటింటికీ కరపత్రాలను పంచి 'కూటమి'ని గెలిపించాలని అచ్చెన్నాయుడు ఓటర్లను అభ్యర్థించారు.. కార్యక్రమంలో శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యుడు కింజరాపు రామ్మోహన్ నాయుడుతోపాటు పార్టీ ముఖ్య నాయకులు, 'కూటమి' నేతలు పాల్గొన్నారు.

## కడప పై కాంగ్రెస్ ఫోకస్

### పార్లమెంట్ బరిలో వైఎస్ షర్మిల

**కడప,ప్రభాత వార్త బ్యూరో మార్చి 20** ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కుటుంభంలో తాజాగా నెలకొన్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కడప పై ఫోకస్ పెట్టింది. కడప పార్లమెంట్ పై దృష్టి సారించిన హస్తం పార్టీ ఈ ఎన్నికల్లో ఇక్కడి నుండి పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిళాను పోటీ చేయించాలని నిర్ణయించినట్లు సమాచారం. వైయస్ వివేకానందర రెడ్డి హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి పై షర్మిళను పోటీలో దించితే అనుకున్న స్థాయిలో ఫలితాలు రాబట్టుకోవచ్చని కాంగ్రెస్ పార్టీ పెద్దలు బావిస్తున్నారు. షర్మిళాకు వివేకానందరెడ్డి కుమార్తె సునీతా రెడ్డి కూడా సహకరిస్తుందని తద్వారా వివేకానంద రెడ్డిపై వస్తున్న సానుభూతిని తనకు అనుకూలంగా మలచుకుని ఆశించిన పలితం రాబట్టుకోవచ్చని కాంగ్రెస్ ప్రయత్నిస్తుంది. ఈ విషయాన్ని జిల్లాకు చెందిన ప్రముఖ కాంగ్రెస్ నేత దృవీకరించారు. ముందుగా వివేకా నంద రెడ్డి కుమార్తె సునీత లేదా ఆమెతల్లి సౌబాగ్యమ్మ పోటీ చేస్తారని అనుకున్నప్పటికీ హస్తం పార్టీ పెద్దలు షర్మిళా వైపే మొగ్గు చూపినట్టు తెలిసింది. వైయస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తెగా షర్మిళాను కడప వాసులు ఆదరిస్తారని కాంగ్రెస్ గట్టిగా నమ్ముతుంది. దీంతో ఎన్నికల్లో షర్మిళా పోటీ చేయడం దాదాపుగా ఖాయమైనట్లు పార్టీ వర్గాల సమాచారం. కడప పార్లమెంట్ ఎన్నికల చరిత్రలో వైయస్ కుటుంబానికి తిరుగులేదు. 1989లో మొదటి సారి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి కడప పార్లమెంట్ స్థానంలో పోటీ చేసి ఎంపీ గా గెలిచారు.

అప్పటి నుండి ఇప్పటి వరకు వైయస్ కుటుంభం జైత్రయాత్ర కొనసాగుతుంది.

## తండ్రిపై తనయుడి దాడి, చికిత్స పొందుతూ మృతి

**నెల్లూరు క్రైమ్ 20, ప్రభాతవార్త** తన తల్లిపై తండ్రి కొడవలితో దాడి చేస్తూండడం చూస్తూ, అతనిని అడ్డుకునే ప్రయత్నంలో, తనయుడు తండ్రిపై కత్తితో దాడి చేసిన సంఘటన. బుధవారం ఇందుకూరుపేట మండలం, దేవిస్‌పేట గ్రామంలో చోటుచేసుకుంది. ఈ ఘటనలో బాధిత తండ్రి చికిత్స పొందుతూ మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే ఇందుకూరుపేట మండలం దేవిస్‌పేటలో నెల్లూరు ప్రసాద్(40), వెంకటరమణమ్మ దంపతులు జీవనం సాగిస్తున్నారు. గత కొద్దికాలం క్రితం భార్యాభర్తల మధ్య మనస్పర్ధలు ఏర్పడ్డాయి. దీంతో వెంకటరమణమ్మ భర్తను వదిలేసి, అదే గ్రామంలో మరోచోట తన ఇద్దరు పిల్లలతో కలిసి వేరుగా జీవిస్తోంది. ఈ క్రమంలో నెల్లూరు ప్రసాద్ భార్య వెంకటరమణమ్మ ఇంటి వద్దకు వచ్చి ఆమెతో గొడవపడి, తనవద్ద ఉన్న కొడవలితో దాడికి దిగాడు. ఆమెకు ఒంటిపై గాయాలు అయ్యాయి, ఈ గొడవను చూస్తున్న వారి కుమారుడు ఇద్దరిని సముదాయించేందుకు ప్రయత్నించాడు. అయితే వెంకటప్రసాద్ కుమారుడి మాట వినకపోవడంతోపాటు, భార్యపై పదేపదే దాడికి ప్రయత్నిస్తుండడంతో అతని కుమారుడు క్షణికావేశంలో ప్రసాద్‌పై కత్తితో దాడి చేశాడు.

తీవ్రగాయాలు పాలైన ప్రసాద్‌ని స్థానికులు నెల్లూరులోని ఒ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. సంఘటన సమాచారం అందుకున్న ఇందుకూరుపేట ఎస్సై వీరేంద్రబాబు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు దర్యాప్తు చేపట్టారు.

## ఒంటిమిట్ట కోదండరాముని బ్రహ్మోత్సవాలకు సన్నద్ధం

**- ఏప్రిల్ 16న అంకురార్పణ, 22న కల్యాణం**

**- తలంబ్రాలు ప్యాకింగ్‌కు 300మంది శ్రీవారిసేవకులు**



**తిరుమల,మార్చి 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానానికి అనుబంధంగా ఉన్న కడప జిల్లా ఒంటిమిట్టలోని కోదండరామ ఆలయంలో ఈ ఏడాది ఏప్రిల్‌లో జరగనున్న స్వామివారి బ్రహ్మోత్స వాలకు పటిష్టంగా ఏర్పాట్లు చేయాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్స వాల్లో ప్రధానంగా స్వామివారి కల్యాణోత్స వం రోజు అవసరమైన తలంబ్రాలు సిద్ధం చేసేందుకు, భక్తులకు ఇతోధికంగా సేవలందించేందుకు 2వేలమంది శ్రీవారి సేవకులు అవసరమని, అందుకు తగ్గట్లు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఆలయం ఆవరణలో ఎండ వేడిమినుండి ఉపశమనం కల్పించేందుకు భక్తులు నడిచే ప్రాంతాల్లో కూల్‌పెయింట్ వేయాలని, అవసరమైన చోట్ల చలువపందిళ్ళు ఏర్పాటుచేయాలన్నారు. ఒంటిమిట్ట కోదండరాముని బ్రహ్మోత్స వాలపై బుదవారం టిటిడి పరిపాలన భవనంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, సిఇ నాగేశ్వరరావు, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఎస్ఇలు, డిప్యూటీ ఇఒలతో కలసి ఇఒ ధర్మారెడ్డి సమీక్షించారు. ఒంటిమిట్ట కోదండరాముని ఆలయంలో ఏప్రిల్ 16న అంకురార్పణ, 17న శ్రీరామనవమి పర్వదినం ధ్వజారోహణంతో ప్రారంభమవుతాయన్నారు. ఏప్రిల్ 22న స్వామివారి కల్యాణోత్స వం జరుగుతుందన్నారు. ఇందుకు అన్ని ఏర్పాట్లు ఇప్పటినుంచే ప్రణాళికాబద్దంగా సిద్ధం చేయాలన్నారు.

## అధైర్యపడొద్దు అండగా మేమున్నాం: నారా భువనేశ్వరి

**- నిజం గెలవాలి కార్యక్రమంలో రాయచోటి నియోజకవర్గంలో పర్యటించిన భువనేశ్వరి**

**- అన్యాయాన్ని ఎదుర్కొని నిజాన్ని గెలిపిద్దాం అంటూ పిలుపు**



**రాయచోటి, మార్చి 20, ప్రభాత వార్త :** అన్యాయాన్ని ఎదుర్కొని నిజాన్ని గెలిపించుకోవాలని నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి పిలుపునిచ్చారు. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం పట్టణంలోని రాజుల కాలనీలో టిడిపి కార్యకర్త ఎం. రవీంద్రరాజు కుటుంబాన్ని పరామర్శించారు. ఆమెకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున చేరుకొని స్వాగతం పలికారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు మనోవేదనతో రవీంద్రరాజు మరణించడం జరిగింది. వారి కుటుంబాన్ని పరామర్శించి తెలుగుదేశం పార్టీ ఎళ్లవేళలా మీ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనపై నారా భువనేశ్వరి విరుచుకుపడ్డారు. గత ఐదేళ్ల పాలనలో తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలతో పాటు అనేక రకాల సమస్యలను ఎదుర్కొవాల్సి న వచ్చిందన్నారు. కక్ష్య సాధింపు చర్యలతోనే అనేక మందిని అక్రమ అరెస్టులకు గురి చేసి మానసిక క్షోభకు గురి చేశారన్నారు. రానున్న రెండు నెలల్లో ప్రతి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రతి ఒక్కరూ ధైర్యంగా నిలబడి నిర్భయంగా ఓటు వేసి వేయించి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడును సీఎం చేసుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. నేను కూడా రాయలసీమ పౌరుషం కలిగిన బిడ్డనని, ఎటువంటి భయాలకు భయపడే ప్రసక్తే లేదని, వైసిపి ఆరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు మీ అందరి కృషితో ముందుకు వెళతానని ఆమె స్పష్టం చేశారు. చంద్రబాబునాయుడు ప్రజలకు మేలు చేసే వ్యక్తి గాని కీడు చేసే వ్యక్తి కాదని, జగన్ మోహన్‌రెడ్డి కక్ష్య సాధింపులతోనే అక్రమ అరెస్టులు చేసినప్పటికీ తప్పు చేసినట్లు నిరూపించ లేకపోయారని విమర్శించారు.

వార్త


చేయబోయే పనిని గురించి తెలుసుకోవడమే వివేకం. ఎలా చేయాలో తెలుసుకోవడమే నైపుణ్యం. పూర్తి చేయడమే సామర్థ్యం.

-సెక్కర్

# ఉపాధిని ఉరితాడుగా మార్చొద్దు!

విశ్వాసం వ్యక్తికి అద్భుతమైన ఉత్తేజాన్ని ఇస్తుంది. కార్యోన్ముఖున్ని చేస్తుంది. ఎన్ని అపజయాలు ఎదురైనా, మరెన్ని ఎదురు దెబ్బలు తగిలినా విశ్వాసం ఉన్న వ్యక్తి తొణకడు, బెదరడు ముందుకు సాగిపోతూనే ఉంటాడు. అదే వ్యక్తికి విశ్వాసం సన్నగిల్లితే ఏ చిన్న ఎదురుదెబ్బ తగిలినా తట్టుకోలేడు. తనకు తానుగా సమిధైపోతాడు. అందుకే విశ్వాసం అనేది మానవ జీవన పోరాటంలోఎంతో ముఖ్యమైంది. ఆ విశ్వాసం దెబ్బతినే అన్నంపెట్టే రైతన్నలు ఆత్మగౌరవం చంపుకోలేక తమను ఆదుకునేవారు ఎవరూ లేరనే నిరాశానిస్పృహలతో తమలోతాము కృంగి కృశించి మరో గత్యంతరం లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఒకరుకాదు, ఇద్దరు కాదు వందలుకాదు వేల సంఖ్యలో ఆత్మాహుతైపోతున్నారు. ఎవరు ఎన్ని మాటలు చెప్పినా, ఎన్ని వాగ్దానాలు చేసినా ఈ మారణహోమం ఆగడంలేదు. రైతుసంక్షేమమే తమ ధ్యేయమని, అందుకు శాయశక్తుల కృషి చేస్తున్నామని ఆయా రాష్ట్రాల పెద్దలు, అటు కేంద్రపెద్దలు ఎన్నిమార్లు ప్రకటించినా మరెన్ని కార్యక్రమాలు చేపట్టినా రైతులు అంతగా విశ్వసించలేకపోతున్నారు. తెలంగాణలో ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమా లాంటిపథకాలు ప్రవేశపెట్టడంతో రైతులకు కొంత ఊరట కలిగించినమాట వాస్తవమే. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వాటిని పేరుమార్చో మరోరకంగానో కొనసాగించడమే కాదు మరింతగా పెంచి అందిస్తామని హామీలిచ్చారు. రైతు భరోసా కింద ఐదు ఎకరాల లోపు ఉన్నవారికి డబ్బు బ్యాంకుల్లో వేసే కార్యక్రమం ప్రారంభించారు. రుణమాఫీ ఈ కసరత్తు చేస్తున్నట్లు చెపుతున్నారు. ఇప్పుడే కాదు అంతకుముందు ప్రభుత్వాలు కూడా స్ప్రింకర్లు, డ్రిప్ ఇరిగేషన్ వంటి ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం సాగించేందుకు ప్రోత్సాహకాల కింద వేలాది కోట్ల రూపాయల సబ్సిడీ ఇచ్చారు. అయినా రైతుల పరిస్థితి ఏమాత్రం మెరుగుపడకపోగా రోజురోజుకూ మరింత దిగజారిపోతున్నది. వ్యవసాయరంగం ఒక పెద్ద సంక్షోభంలో కూరుకుపోతున్నది. ఇప్పుడు తాజాగా తలతాకట్టుపెట్టి శక్తికి మించిన అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి శ్రమంతా చేసిన తర్వాత తీరా నోటికి అందే సమయంలో గత మూడురోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో పంటలు తుడిచిపెట్టుకొని పోవడంతో రైతులు పడుతున్న బాధలు వర్ణనాతీతం. పిట్టల్లా రాలిపోతున్నారు. ఒకవైపు అప్పుల భారం, మరోవైపు పంటల పరిస్థితి ఆశాజనకంగా లేకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురైన ఆదిలాబాద్, హన్మకొండ జిల్లాల్లో ఇద్దరు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా గత శనివారం నుండి మొదలైన అకాల వర్షాలు రైతులను అతలాకుతలం చేస్తున్నాయి. వడగండ్లతో కూడిన వర్షాల వల్ల దాదాపు యాభైవేల ఎకరాలకుపైగా నోటికి అందనున్న పంటను ధ్వంసం చేశాయి. నష్టం వందకోట్లపైనే ఉండొచ్చని అధికార వర్గాల అంచనాను బట్టి తెలుస్తున్నది. ఇక మామిడి రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. యేడాదంతా కష్టపడి శ్రమంతా చేసి పెట్టుబడి అంతా పెట్టి మరో రెండు నెలల్లో పండ్లు చేతికి అందుకోనున్న దశలో ఈ అకాల వర్షాలతో పూతలు, పిందెలు, మరికొన్ని చోట్లకాయలు కూడా భారీగా రాలిపోయాయి. మార్చి మూడో వారంలోనే ఈపరిస్థితి ఉంటే ఏప్రిల్, మేలో ఎలా ఉంటుందోననే ఆందోళన రైతుల్లోనెలకొన్నది. వారిలో ఆత్మ స్థైర్యం కలిగించాల్సిన అవసరం ఉన్నది. నష్టపోయిన రైతులను ఆదుకోవాల్సిన తరుణమిది. ఇలాంటి సమయంలో సబ్సిడీలు, మాఫీలు ఇచ్చి రైతులను భిక్షగాళ్లుగా మారుస్తున్నారని కొందరు విమర్శలు చేసేవారు ఉన్నారు. ఆర్థికవ్యవస్థ కుప్పకూలిపోతుందని ఆందోళన వ్యక్తం చేయడానికి కూడా వెనుకాడడం లేదు. కానీ ఒక్కవిషయం దేశంలో పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాల కింద ఎన్నిలక్షల కోట్లు మాఫీలు ఇస్తున్నారో, సబ్సిడీలు అందచేస్తున్నారో పెద్దలకు తెలియంది కాదు. ఖాయిలాపడ్డ పరిశ్రమల యాజమాన్యాలకు ఎంతటి చేయూతనిస్తున్నారో ప్రత్యేకంగా చర్చించాల్సిన పనిలేదు. అలా ఇవ్వడం తప్పని చెప్పడం లేదు. అదే సిద్ధాంతాన్ని ఇక్కడ కూడా వర్తింప చేయడం ధర్మసమ్మతం. వ్యవసాయానికి ప్రోత్సాహకాలు అందివ్వడంలో మనదేశం చాలా వెనుకబడి ఉందనే విషయం వాస్తవం. జపాన్, అమెరికా వంటి దేశాలు అత్యంత ప్రోత్సాహకాలు ప్రకటించి రైతును ఆదుకుంటున్న విషయం అందరికి తెలిసిందే. ఒక పక్క అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానం, పరికరాలు, లెక్క కు మించిన ప్రోత్సాహకాలతో ఆయాదేశాల రైతులు ఉత్ప త్తుల్లో నిమగ్నమవుతుంటే మనదేశంలో అంతంత మాత్రం ప్రోత్సాహకాలతో కాలం చెల్లిన పద్ధతులతో పోటీపడాలని ఆశించడం ఎంత సమంజసమో ఆలోచించాలి. ప్రధానంగా ప్రకృతి కన్నెర్ర చేసినా తట్టుకొని అన్నదాతలు బయటపడగలుగుతున్నారు. కానీ తోటి మనిషి చేస్తున్న దగా నుంచి కోలుకోలేకపోతున్నాడు. ముఖ్యంగా వ్యవసాయానికి మూలం విత్తనాలు. ఆ విత్తనాలే నకిలీ, నాసిరకం కావడంతో విత్తిన తర్వాత మొలకెత్తకపోవడం, మొలిచినా తీరా పంట దిగుబడులు రావాల్సిన సమయంలో కాపు లేకపోవడంతో రైతులు కృంగిపోతున్నారు. ఏమి చేయాలో తెలియడం లేదు. ఎవరికి ఫిర్యాదు చేయాలో వారికి అర్థం కాదు. ఇలాంటి ఎన్నో సమస్యలతో వ్యవసాయరంగం కుదేలైపోతున్నది. రైతుల్లో ఆత్మవిశ్వాసం సన్నగిల్లుతున్నది. ఇది ఏమాత్రం దేశానికి క్షేమంకాదు. వారికి ఉన్న ఒక్క ఉపాధిని వారి పాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన బాధ్యత నాయకులందరిపైన ఉంది.

కోపం పట్టుపురుగు లాంటిది. ఆకులా మనల్ని తిన్న తర్వాతనే ఆవేశమనే దారాన్ని బయటకు కక్కుతుంది.



ఫ్రాంక్లిన్

నీలో ఉన్న శక్తిని నీవు తెలుసుకున్నప్పుడే గమ్యం చేరగలవు. కనుక ముందు నీ గురించి నీవే పరిశోధించుకో.



రామకృష్ణ పరమహంస

## ప్రజావాక్కు



### మాతృభాషనే అమలు చేయాలి

కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలు ప్రాథమిక స్థాయి నుంచే ఆంగ్లాన్ని విద్యాబోధన మాధ్యమంగా ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. తెలుగు రాష్ట్రాలు రెండూ ప్రాథమిక విద్యనుంచే ఆంగ్లమాధ్యమంలో బోధన ప్రవేశ పెట్టేందుకు చర్యలు చేపడుతున్నాయి. అందుకు అనుగుణంగా వచ్చేవిద్యాసంవత్సరం నుంచేఆంగ్ల మాధ్యమంలో బోధన ప్రారంభించడానికి, ఆంధ్రప్రదేశ్‌ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. జపాన్, ఐర్లాండ్, పోలాండ్, ఫిన్లాండ్, దక్షిణ కొరియా వంటి దేశాల్లో ప్రాథమిక విద్య మాతృభాషలోనే జరుగుతోంది. భారత రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన విద్యాహక్కు చట్టం విభాగం 29(2)లో ఎలిమెంటరీస్థాయిలో వీలైనంతవరకు మాతృభాషా మాధ్యమాన్నే అమలు చేయాలని నిర్దేశించింది. నూతన జాతీయ విద్యా విధానం కూడా ఐదవ తరగతి వరకు మాతృభాషలోనే బోధన జరగాలి అని చెబుతోంది. మాతృభాషలో విద్యాబోధన వల్ల విద్యార్థికి బోధన అంశం సమగ్రంగా అర్థమవుతుంది. నైపుణ్యాలు పెరుగుతాయి.

-ఎసి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### టెట్ తెలుగు పేపర్ మూడు నిర్వహించాలి

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే టెట్ లోపాలను సవరించాలని డిఈడి, బిఈడి, అభ్యర్థులకు న్యాయంచేయాలి. టెట్ పేపర్ రెండు తెలుగు భాషా పండితులకు సంబంధంలేని సోషల్ సబ్జెక్టు టెట్‌లో 60మార్కులు ఉండటం వల్ల చాలా నష్టపోతున్నారు. ప్రతిసారి టెట్‌విషయంలో నష్టం జరుగుతుంది. భాషా పండితులకోసం స్పెషల్ టెట్ తెలుగు పేపర్ మూడు నిర్వహించాలి. పేపర్ 1 నుంచి 8వ తరగతిలోపు పేపర్ 2లో 10వ తరగతి లోపు ఉండేలా చూడాలి. టెట్ లోపాలు సవరించి న్యాయం చేయాలి.

-దేవులపల్లి రమేశ్, హైదరాబాద్

### బృహత్తరమైన తీర్పు

సుప్రీంకోర్టు బృహత్తరమైన తీర్పును వెలువరించింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను వివిధ పార్టీలకు సంబంధించిన బాండ్ల వివరాలు పేర్లతో సహా బయటపెట్టాలి అని చెప్పడమే ఆ మహత్తర తీర్పుకు కారణం. అయితే మేము చెప్పేవరకు ఆ పని చేయరా అంటూ కోర్టు కొంత అసహనం వ్యక్తం చేయడం ఇక్కడ గమనించదగ్గ అంశం.

-భారత అవినాష్, జనగామ

### ఉపాధ్యాయులు జాగ్రత్తలు పాటించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ఎన్నికలకోడ్ నియమాలు ఉల్లంఘించినందుకు కొన్ని చోట్ల విఆర్వోలను, వాలంటీర్లను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. కాబట్టి ఉపాధ్యాయులు జాగ్రత్తలు పాటించాలి. మధ్యాహ్న భోజన పథకం కొరకు పంపిణీ చేసే గ్రుడ్లపై నిర్దిష్ట దశ రంగు కోడ్ మాత్రమే ఆమోదించబడుతుంది. ఎలాంటి స్టాంప్ ఉండకూడదు. చిక్కీలుఇప్పటికే పంపిణీ చేయబడినందున, రేపర్ లేకుండా చిక్కీలు పిల్లలకు పంపిణీ చేయాలి. తొలగించబడిన చిక్కీరేపర్‌లను సేకరించిసురక్షితంగా పారవేయాలి. అలాగే బియ్యం సంచులను, రాగి, బెల్లం పొడులు కవర్లను సురక్షితంగా పారవేయాలి. పాఠశాలలో వివిధ పథకాలకి సంబంధించిన పోస్టర్స్ తొలగించాలి. టాబ్‌ల స్టిక్కర్లు తొలగించాలి. ఎన్నికల నియమావళి ఉన్నంతవరకు విద్యార్థులు బెల్టులు ధరించరాదని తెలపాలి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### ఒకే దేశం ఒకే ఎన్నిక

ఒకేదేశం ఒకే ఎన్నిక ద్వారా జమిలిఎన్నికలు జరపాలనుకోవడం అభినందించదగ్గదే. అయితే వివిధ రాష్ట్రాల్లో విస్తీర్ణం, ఓటర్లు తక్కువగా ఉన్నా చట్టసభ స్థానాలు ఎక్కువగా ఉన్నాయి. వివిధ కులాల రిజర్వేషన్ల శాతం, ప్రభుత్వ ఉద్యోగుల నియామకం, పదవీ విరమణ వయస్సు, కరవు భత్యం, కిస్తీలు, విద్యుత్, రవాణా చార్జీలు, ఉన్నత విద్యాభ్యాస రుసుములు వంటి ఎన్నో రాష్ట్రానికి, రాష్ట్రానికి పొంతన లేకుండా ఉన్నాయి. ఒకే కులం ఓ రాష్ట్రంలో ఉన్నత, పక్క రాష్ట్రంలో వెనుకబడిన లేదా మరో వర్గం పరిధిలో ఉండడంతో సామాజిక సమతుల్యం బీటలు వారుతున్నాయి. వ్యత్యాసాలన్నీ సరిచేసి ఒకే ప్రజా, ఒకే దేశం ప్రజా హక్కులను పరిగణనలోకి తీసుకొని జమిలి ఎన్నికలపై నిర్ణయం ప్రకటిస్తే బాగుంటుంది.

–యర్రమోతు ధర్మరాజు, ధవళేశ్వరం

### మంచినీళ్ల అక్రమ దందా

రాష్ట్రంలో మినరల్ వాటర్ పేరిటకోట్ల రూపాయల అక్రమ వ్యాపారం మూడుపువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది. పల్లెలు, పట్టణాలు, నగరాలలో గుర్తింపు లేని వాటర్‌ప్లాంట్లు పుట్టగొడుగుల్లా పుట్టుకు వచ్చిప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. అనుమతులు లేకుండా నీళ్లవ్యాపారం నడుస్తుంది

-కె.సతీష్‌రెడ్డి, జయశంకర్, భూపాలపల్లిజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com


# ప్రజాస్వామ్యంలో ఎన్నికల సంఘం ఎంతో కీలకం

***ఎలక్షన్ కమిషనర్ల నియామక కమిటీలో ప్రధాన మంత్రితో కూడిన ముగ్గురు సభ్యులలో ఇరువురు అధికార పార్టీకి చెందినవారు కావడం వల్ల కమిషనర్ల ఎంపికలో ఏదైనా పక్షపాతం కనిపించినా నియమితులైన అధికారులు చిత్తశుద్ధి కలిగినవారైతే ఎటువంటి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉండదు. గతంలో ఎన్నికల కమిషనర్ల నియామకానికి నిర్దిష్టమైన విధానం లేకపోయినా ఎన్నికల కమిషనర్లుగా పని చేసినవారు ఎన్నో ప్రజామోదమైన సంస్కరణలను అమలు చేశారు. 1990నుంచి 1996 సంవత్సరం వరకు భారత ఎన్నికల కమిషనర్‌గా పనిచేసిన టి.ఎన్.శేషన్ రాజకీయ పార్టీలను, ఆ పార్టీలనేతలకు సింహస్వప్నమయ్యారు. కొత్త నియమితులైన కమిషనర్లు త్వరలో జరగనున్న జనరల్ ఎలక్షన్‌ను సజావుగా సమర్థంగా నిర్వహిస్తారని ఆశిద్దాం.***



అన్నవరపు బ్రహ్మయ్య
సీనియర్ పాత్రికేయులు

ప్రజాస్వామ్యంలో ప్రజలేప్రభువులు. ప్రజలు తమ సర్వసత్తాక హక్కును ఎన్నికలసమయంలో ప్రజాప్రతినిధులకు దకలు చేస్తారు. ఎన్నికల ప్రక్రియను నిర్వహించే బాధ్యత ఎన్నికల సంఘానిది. ప్రజాస్వామ్యం పరిరక్షించడంలో ఎన్నికల సంఘం పాత్ర చాలా కీలకమైనది. ప్రజల మనోభావాలకు అనుగుణమైన ప్రభుత్వం ఏర్పడాలంటే ఎన్నికల సంఘం నిష్పాక్షికంగా వ్యవహరించాలి. ఎన్నికల సంఘం నిష్పాక్షికంగా వ్యవహరించకపోతే అసలు ప్రజాస్వామ్యానికే అర్థం లేకుండాపోతుంది. అయితే ప్రస్తుతంఎన్నికల సంఘం కమిషనర్ల ఎంపిక విధానం పట్ల విమర్శలు వస్తున్నాయి. విమర్శలు పట్టించుకోకుండానే ప్రధానమంత్రిమోడీ ఖాళీగా ఉన్న రెండు ఎన్నికల కమిషనర్ల పోస్టులలో జ్ఞానేష్ కుమార్, సుఖ్బీర్ సింగ్ అనే ఉన్నతాధికారులను నియమించినట్టు ప్రకటించారు. భారత రాజ్యాంగంలోని 324 ఆర్టికల్‌లో ఎన్నికల సంఘం ఏర్పాటుకు సంబంధించిన అంశాలను ప్రస్తావించారు. ఈ ఆర్టికల్ 324లో ఎన్నికల సంఘం స్వతంత్ర, నిష్పక్షపాత పనితీరును పరిరక్షించడానికి నిర్ధారించే నిబంధనలను నిర్దేశించింది. ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు పదవీకాలానికి భద్రత కల్పిస్తారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిని తొలగించాలంటే ఎటువంటి పద్ధతులను అవలంభిస్తారో ఎన్నికల కమిషనర్‌ను తొలగించాలన్నా అదే పద్ధతులను పాటించాల్సి ఉంటుంది. మరో మాటలో చెప్పాలంటే, నిరూపితమైన దుష్ప్రవర్తన లేదా అసమర్థత కారణంగా, ప్రత్యేక మెజారిటీతో పార్లమెంటు ఉభయ సభలు చేసిన తీర్మానం ఆధారంగా మాత్రమే రాష్ట్రపతి అతన్ని తొలగించడం సాధ్యం అవుతుంది. 1950 జనవరి 25న రాజ్యాంగం ప్రకారం భారత ఎన్నికల సంఘం ఏర్పడింది. ఇది శాశ్వత రాజ్యాంగ సంస్థ. 1990వ సంవత్సరం వరకు ఎన్నికల కమిషనర్‌గా ఒకే వ్యక్తి బాధ్యతలు నిర్వహించినప్పటికీ ఎన్నికల కమిషన్‌గా ఒకసారి నియమితులైన తర్వాత తన సర్వీసులను ఎవరి దయాదాక్షిణ్యాలపై ఆధారపడకుండా నిస్పాక్షికంగా నిర్వహించడానికి ఈ ఏర్పాటు చేశారు. మొదట్లో ఒక కమిషనరు ఉండేవాడు. 1989 అక్టోబరు 16న మరో ఇద్దరు ఎన్నికల కమిషనర్లను నియమించారు. అయితే అది కేవలం 1990 జనవరి 1వరకు మాత్రమే కొనసాగింది. మళ్లీ 1993 అక్టోబరు 1న ఈ నియమకాలు జరిగాయి. అప్పటి నుండి ముగ్గురు సభ్యుల కమిషను బాధ్యతలు నిర్వహిస్తూ వస్తూంది. రాష్ట్రాలకు చెందిన ఎన్నికల కమిషనర్లను ప్రధాన ఎన్నికల కమిషనర్ సిఫార్సుపై తప్ప ఇతర విధానాల ద్వారా తొలగించలేరు. అయితే 324 ఆర్టికల్‌లో రాజ్యాంగం ఎన్నికల కమిషన్ సభ్యుల అర్హతలను (చట్టపరమైన విద్యా, పరిపాలనా, లేదా న్యాయపరమైన) విధానాన్ని నిర్దేశించలేదు. ఇందుకు సంబంధించిన బాధ్యతలను పార్లమెంటుకు అప్పగించింది. 1990వ సంవత్సరం వరకు ఎన్నికల సంఘం ప్రధాన అధికారిని పార్లమెంటు సూచన మేరకు భారత రాష్ట్రపతి నియమిస్తూ వచ్చారు. ప్రధాన మంత్రి అధ్యక్షతతో కూడిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ





మూర్తి, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు లేదా అత్యధిక సభ్యులు కలిగిన ప్రతిపక్షపార్టీకి చెందిన సభ్యుడుతో కూడిన కమిటీ ప్రధాన ఎన్నికల అధికారి, ఇతరు ఇరువురు సభ్యులను ఎంపిక చేస్తే వారిని రాష్ట్రపతి నియమించే విధంగా ఉండాలంటూ ఎన్నికల సంస్కరణలలో భాగంగా 1990 దినేష్ గోస్వామి కమిషన్, 2015వ సంవత్సరంలో లా కమిషన్‌ల సూచన చేసింది. ఎన్నికల కమిషన్‌కు చెందిన చీఫ్ ఎలక్షన్ కమిషన్, ఎలక్షన్ కమిషనర్లను కొలిజియం విధానంలో నియమించాలని కోరుతూ 2015వ సంవత్సరంలో అనూప్ బరన్‌వాల్ అనే వ్యక్తి సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వాజ్యం చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల సంస్కరణ కమిషన్లు చేసిన సూచన ఆర్టికల్ 142కు అనుకూలంగా ఉందా? లేదా? అని సుప్రీంకోర్టు పరిశీలించింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంతోకీలకమైన చీఫ్ఎలక్షన్ కమిషనర్, ఎలక్షన్ కమిషనర్ల నియామకం గౌరవంగా ఉండాలని వ్యాఖ్యానించింది. అందువల్ల ఎలక్షన్ కమిషనర్లకు సంబంధించి పార్లమెంటులో నిర్దిష్టమైన చట్టం చేయాలని, అంతవరకు సంస్కరణ కమిషన్‌ల సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొంది. చీఫ్ ఎలక్షన్ కమిషనర్, ఎలక్షన్ కమిషనర్ల నియామకానికి సంబంధించిన బిల్లుకు డిసెంబరు 12వ తేదీన రాజ్యసభ ఆమోదం తెలుపగా, శీతాకాలం సమావేశాలలోనే లోక్‌సభ ఆమోదం తెలిపింది. అయితే ఈ బిల్లులో 1990లో దినేష్ గోస్వామి కమిషన్, 2015వ సంవత్సరంలో లా కమిషన్‌లు సూచినట్టుగా ఎలక్షన్ కమిషన్ నియామక కమిటీలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని సభ్యునిగా పేర్కొనకుండా ప్రధాన మంత్రి సూచించిన కేంద్రమంత్రి, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు సభ్యులుగా ప్రధానమంత్రి అధ్యక్షునిగా పేర్కొన్నారు. నియామక కమిటీలో ప్రధాన న్యాయమూర్తికి స్థానం కలిపించకపోవడమే కాకుండా ప్రధాన మంత్రి సూచించిన మరో కేంద్ర మంత్రి సభ్యునిగా నియమించడం వల్ల ఎలక్షన్ కమిషనర్ల నియామకంలో అధికారపార్టీ పక్షపాతం చూపించే అవకాశం ఉంటుందనే ఆరోపణలు వస్తున్నాయి. అయితే ఎన్నికల కమిషనర్లను నియమించడానికి ముందు కేంద్ర న్యాయశాఖ మంత్రితో కూడిన సెర్చ్‌కమిటీ ఎన్నికల కమిషనర్లుగా నియమించడానికి అర్హతకలిగిన అధికారుల జాబితాలను రూపొందిస్తుంది. ఆ జాబితాను ఎలక్షన్ కమిషనర్ల నియామక కమిటీకి సమర్పిస్తుంది. ప్రస్తుతం ఖాళీలను పూర్తి చేయడానికి సెర్చ్ కమిటీ 200 మంది అధికారుల దరఖాస్తులు పరిశీలించిన తర్వాత పంపిన అయిదుగురు అధికారులలో ఇరువుని ప్రధాన మంత్రి కమిటీ ఎంపిక చేసింది. అయితే ఆరోపణలను పట్టించుకోకుండానే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇరువురు సెక్రటరీ స్థాయి అధికారులను ఎన్నికల కమిషనర్లుగా నియమిస్తూ మార్చి 14వ తేదీఉత్తర్వులు జారీ చేశారు. ఎలక్షన్ కమిషనర్ల నియామక కమిటీలో ప్రధాన మంత్రితో కూడిన ముగ్గురు సభ్యులలో ఇరువురు అధికార పార్టీకి చెందిన వారు కావడం వల్ల కమిషనర్ల ఎంపికలో ఏదైనా పక్షపాతం కనిపించినా నియమితులైన అధికారులు చిత్తశుద్ధి కలిగినవారైతే ఎటువంటి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉండదు. గతంలో ఎన్నికల కమిషనర్ల నియామకానికి నిర్దిష్టమైన విధానంలేకపోయినా ఎన్నికల కమిషనర్లుగా పని చేసినవారు ఎన్నో ప్రజామోదమైన సంస్కరణలను అమలు చేశారు. 1990నుంచి 1996 సంవత్సరం వరకు భారత ఎన్నికల కమిషనర్‌గా పనిచేసిన టి.ఎన్.శేషన్ రాజకీయ పార్టీలను, ఆ పార్టీలనేతలకు సింహస్వప్నంమయ్యారు. కొత్త నియమితులైన కమిషనర్లు త్వరలో జరగనున్న జనరల్ ఎలక్షన్‌ను సజావుగాసమర్థంగా నిర్వహిస్తారని ఆశిద్దాం. ●

# గాజాలో తరుముకొస్తున్న కరవును ఆపేదెలా?

డి.జె.మోహన రావు

ఇంటిగ్రేటెడ్ ఫుడ్ సెక్యూరిటీ ఫేజ్ క్లాసిఫికేషన్ 2024 మార్చి 18న విడుదల చేసిన నివేదిక ప్రకారం గాజాలో మారణహోమం ఆగకపోతే మే నెల 2024 నాటికి పాలస్తీనా లోని గాజా ఉత్తర ప్రాంతం కరవుకోరల్లో చిక్కుకుంటుందని అలాగే మిగిలిన ప్రాంతం కూడా ప్రమాదకరంగా మారబోతుందని హెచ్చరించింది. కరవు పరిస్థితులను గుర్తించడంలో మిలి యన్ల మంది ప్రాణాలను కాపాడేందుకు అవసరమైన ప్రతిస్పం దనను తెలియచేయడంలో ఐపిసి కీలకపాత్ర పోషిస్తుంది. ఐపిసి ప్రకటన గాజా ప్రజలు ఎదుర్కొంటున్న భయంకరమైన పరిస్థితిని ఎత్తిచూపింది. సంక్షోభానికి ముందు గాజాలో జనాభాకు సరిపోయినంత ఆహారం ఉండేది. ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల్లో 0.8శాతం మంది మాత్రమే తీవ్రమైన పోషకాహార లోపంతో ఉండేవారు. ఉత్తర ప్రాంతాలలో ఈ ఫిబ్రవరి నాటికి ఆ సంఖ్య 12.4 శాతం, 16.5శాతం మధ్య ఉంది. ఇప్పుడు ప్రజలు చనిపోతున్నారు. ఇంకా చాలామంది అనారోగ్యంతో ఉన్నారు. బయట నుండి ఎక్కువ ఆహారాన్ని అనుమతించకపోతే మిలియన్ మందికిపైగా ప్రజలు ఆకలి విపత్తు ఎదుర్కొంటారు. గాజాలో సగం మంది సుమారు 10లక్షల ప్రజలు ఆహార భద్రతను కలిగిలేరు. ఉత్తర భాగం జనాభాలో 70 శాతం అంటే సుమారు 2,10,000 మంది కరవు విపత్తులో భాగం అవుతారు. మానవతా సంస్థలు పంపించే ఆహారంతో కూడిన ట్రక్కులను గాజాలోనికి పంపించకుండా మోకాలడ్డుతున్న ఇజ్రాయిల్ దళాలు ఈ విపత్తుకు కారకులవుతారు. ఇప్పటికీ ఈ ప్రాంతాలలో సరిపడినంత తాగునీరు లభ్యం కావడంలేదు. పిల్లలు తినడానికి పెద్దలు తమ భోజనాన్ని తగ్గిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితి వేలాది మంది జీవితాలు, ఆరోగ్యంపై దీర్ఘకాలిక ప్రభావాలను




చూపుతుంది. తీవ్రమైన పోషకాహార లోపం వలనఇతరేతర అంటువ్యాధులు సోకి పిల్లలు మరణిస్తున్నారు. పరిశుభ్రత, పారిశుధ్య సేవల లోపం దీర్ఘకాలిక ప్రభావాలు చూపిపిల్లలు మొత్తం ఎదుగుదలను నిరోధిస్తుంది. కరవు పరిస్థితుల్లో గాజా ప్రాంతంలో ప్రాణాలను రక్షించే శస్త్రచికిత్సలు లేకపోవడం, అవయవాలను కోల్పోయే జనాలు, కేన్సర్ దయాబెటిస్‌తో బాధపడుతున్న రోగులు, జన్మనిచ్చిన తల్లులు, నవజాత శిశువులు, అందరూ ఆకలితో బాధపడటం దానిని వెంటాడే వ్యాధుల నుండి కోలుకోవడానికి ప్రయత్నించడం కరవు పరిస్థితుల్లో కలగొచ్చు. కరవు రాకుండా ఉండాలంటే ప్రపంచ దేశాలు దృష్టి పెట్టాలి. గాజాలోని అన్ని కీలకమైన ఆస్పత్రులలో మరింత పోషకాహారం, స్థిరీకరణ కేంద్రాలను జోడించాల్సిన అవసరం ఉంది. స్థానికంగా పోషకాహార లోపాన్ని నివారించడానికి స్వచ్ఛంద కమ్యూనిటీలకు మద్దతు అవసరం. గాజా స్ట్రిప్‌కు మానవతావాద అందుబాటు పునరుద్ధరించేందుకు కృషిచేయాలి. ఆహారం, నీరు, మందులు, పౌరులకు రక్షణ, అలాగే ఆరోగ్యం, నీరు, పారిశుధ్య సేవలు, విద్యుత్, డీజిల్ ఇతర ఇంధనాలు పునరుద్ధరించడానికి అందించడానికి అన్ని ప్రయత్నాలుచేయాలి. ఆహారం, మందులు, స్పెషలిస్ట్ న్యూట్రిషన్ ఉత్పత్తులు, ఇంధనం ఇతర అవసరాలకు మాత్రమే పరిమితం కాకుండా తగినన్ని సహాయ వస్తువుల నిరంతర సరఫరానిమొత్తం గాజాస్ట్రిప్‌లో రోడ్డుమార్గంలో ప్రవేశించడానికి తరలించడానికి అనుమతించబడాలి. అవసరమైన వస్తువుల పరిణామానికి అనుగుణంగా వాణిజ్య వస్తువుల ట్రాఫిక్‌ను కూడా పూర్తిగా పునరుద్ధరించాలి. చిన్న పిల్లలకు, గర్భిణీ, పాలిచ్చే స్త్రీలకు, దీర్ఘకాలికంగాఅనారోగ్యంతో ఉన్నవారికి, వృద్ధులకు కాంప్లిమెంటరీ ఫుడ్స్ మైక్రోన్యూట్రియెంట్ సప్లిమెంట్లను అందించాలి. సాధ్యమయ్యే చోట మార్కెట్ సదుపాయాలు కల్పించాలి. హార్టికల్చర్, చేపలు పట్టడం వంటి ఆహార ఉత్పత్తివ్యవస్థలను వీలైనంత త్వరగా పునరుద్ధరించాలి. అన్నింటికీ మించి యుద్ధం ఆగడానికి ఐక్య రాజ్యసమితితోపాటు ప్రాపంచిక దేశాలు ప్రయత్నించాలి. ●

# మానవ మనుగడ అడవుల సంరక్షణతోనే

డాక్టర్ పి.ఎస్.చారి

భూమిపై జీవన చక్రాన్ని సమతుల్యం చేయడానికి అడవుల విలువలు, ప్రాముఖ్యత సహకారం గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం మార్చి 21న ప్రపంచ అటవీ దినోత్సవం జరుపుకుంటారు. ఐక్యరాజ్యసమితి ఆహార, వ్యవసాయ సంస్థ 1971 నుండి అంతర్జాతీయ అటవీ దినోత్సవం అడవుల ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి జరుపుకుంటారు. భూమి, భౌగోళిక ప్రాంతంలో 4.06 బిలియన్ హెక్టార్ల (31 శాతం) అడవులు ఉన్నాయి. అంతర్జాతీయ అటవీ దినోత్సవం 2024 నినాదం 'అడవులు ఆవిష్కరణ, మెరుగైన ప్రపంచానికి కొత్త పరిష్కారాలు' అటవీ నిర్మూలనకు వ్యతిరేకంగా జరిగే పోరాటానికి కొత్త సాంకేతిక పురోగతులు అవసరం. ప్రతి అంతర్జాతీయ అటవీ దినోత్సవం నాడు చెట్ల పెంపకం ప్రచారాల వంటి అడవులు చెట్లతో కూడిన కార్యకలాపాలను నిర్వహించడానికి స్థానిక, జాతీయ, అంతర్జాతీయ ప్రయత్నాలను చేపట్టడానికి దేశాలు ప్రోత్సహించబడతాయి. అడవులు మనకు ఆక్సిజన్, ఆశ్రయం, ఉద్యోగాలు, నీరు, పోషణ, ఇంధనాన్ని అందిస్తాయి. చాలా మంది ప్రజలు అడవులపై ఆధారపడి ఉన్నందున, సొంత భవిష్యత్తును కూడా నిర్ణయించవచ్చు. అడవులు భూమి ఆక్సిజన్‌లో దాదాపు 28శాతం ఉత్పత్తి చేస్తాయి. వర్షపాతాన్ని ప్రోత్సహించడం, శబ్దకాలుష్యాన్ని తగ్గించడం, పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడం, భారీ గాలుల నుండి గాలి అవరోధంగా పని చేయడం, తేమను అందించడం ఉష్ణోగ్రతలను తగ్గించడం మొదలైనవాటి ద్వారా పర్యావరణాన్ని రక్షించడంలో అడవులు కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. అడవులు లేకపోతే మనకు స్వచ్ఛమైన గాలి ఉండదు. తాగునీరు, జీవించడానికి అవసరమైన చాలా ఆహారం ఉండదు. అందుకే వాటికి రుణపడి ఉంటాం. ది స్టేట్ ఆఫ్ ది వరల్డ్స్ ఫారెస్టర్స్ అనేది యునైటెడ్ నేషన్స్ ఫుడ్అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ ప్రధాన ప్రచురణ 2022లో ప్రపంచంలో మొత్తం అటవీ ప్రాంతంలో 420 మిలియన్ హెక్టార్లను కోల్పోయిందని నివేదించింది. అటవీ నిర్మూలన కారణంగా గత 30 ఏళ్లలో అటవీ నిర్మూలన రేటు క్షీణిస్తున్నప్పటికీ, 2015, 2020 మధ్య ప్రతి సంవత్సరం 10 మిలియన్ హెక్టార్లు అడవులుపోతున్నాయి. ఇది అడవులలో నివసించే 68శాతం క్షీరద జాతులు, 75శాతం పక్షి జాతులు, 80 శాతం ఉభయచర జాతులకు తీవ్రమైన ప్రమాదాలను కలిగిస్తుంది. అటవీ నిర్మూలన నుండి అటవీ జీవవైవిధ్యం ముప్పులో ఉంది. 1960 నుండి నివేదించబడిన30 శాతం కొత్త వ్యాధులకు అటవీ నిర్మూలన భూ వినియోగ మార్పులే కారణమని నివేదిక పేర్కొంది. ఆహారం కోసం ప్రపంచ డిమాండ్ ఇప్పుడు 2050 మధ్య 50 శాతం పెరుగుతుంది. భద్రత, ఆహార స్థిరత్వాన్ని పెంచడానికి మరిన్ని పంటలు అవసరం. అటవీ నిర్మూలనను నివారించడానికి అటవీ అనుకూల వ్యవసాయ విధానాలు దీనికి అవసరం. ప్రపంచంలోని 33 శాతం కంటే ఎక్కువ అతి పెద్ద నగరాలకు అడవులు తాగునీటిని అందచేస్తున్నాయి. గ్రామీణ, పట్టణ, ఆరోగ్యం అభివృద్ధికి అవసరమైన వనరుల నాణ్యత అటవీ నిర్వహణతో ముడిపడి ఉంది. ప్రపం



చంలోని పునరుత్పాదక శక్తిలో 40శాతం అడవులు అందచేస్తున్నాయి. అందువల్ల అడవుల క్షీణతను తగ్గించడానికి మొక్కల ఇంధనాన్ని మరింత స్థిరమైన పద్ధతిలో పొందడం అవసరం. మంచి అటవీ నిర్వహణ వాతావరణ మార్పులకు సంబంధించిన ప్రకృతి వైపరీత్యాలకు, గ్లోబల్ వార్మింగ్‌ను ఎదుర్కోవడానికి ప్రపంచ చర్యలమద్దతు పొందడం అవసరం. అటవీ నిర్మూలనకు ప్రత్యక్ష కారణాలు వ్యవసాయ విస్తరణ, కలప వెలికితీత, రోడ్డు నిర్మాణం, పట్టణీకరణ వంటి మౌలిక సదుపాయాల విస్తరణ. వాణిజ్య లేదా పారిశ్రామిక వ్యవసాయం, పెరిగిన జనాభా, మైనింగ్, అటవీ ప్రాంతాలను నరికివేయడం మొదలైనవి. వాతావరణంలో మార్పుకూడా అడవులను కోల్పోవడం. ప్రకృతి వైపరీత్యాలు, అస్థిరమైన అటవీ నిర్వహణ వంటి వాటికి ప్రధాన సహజ కారణాలలో ఒకటి. అటవీ నిర్మూలన కారణంగా వివిధ జంతు వృక్ష జాతుల నివాసాలను కోల్పోవడం. పర్యావరణ అసమతుల్యత, తీవ్రమైన వాతావరణ మార్పులు, నేల నాణ్యత తగ్గడం, నీటి చక్రం చెదిరిపోవడం జరుగుతాయి. 2030 నాటికి హరిత పునరుద్ధరణను సాధించడానికి పర్యావరణ సంక్షోభాలను పరిష్కరించడానికి, క్షీణించిన భూములను పునరుద్ధరించడం, వ్యవసాయ అటవీ విస్తరణ, అడవులను స్థిరంగా ఉపయోగించడం, స్థిరమైన అటవీ సంరక్షణకు మద్దతివ్వడానికి 140 కంటే ఎక్కువ దేశాలు ప్రతిజ్ఞ చేసిన ప్రకటన కీలకం. ఈ క్రమంలో అభివృద్ధి చెందుతున్న దేశాలు ప్రపంచంలో అడవుల పెంపకాన్ని సాధించడంలో సహాయపడటానికి అదనంగా 19 బిలియన్ డాలర్లు కేటాయించబడ్డాయి. ఇందులో భాగంగాభారత జాతీయ అటవీ విధానం 1988 ప్రధానలక్ష్యం పర్యావరణ స్థిరత్వం, పర్యావరణ సమతుల్యతతో సహా పర్యావరణ సమతుల్యతను నిర్ధారించడం. ఇది అన్ని జీవ రూపాలు, మానవులు, జంతువులు, వృక్షాల జీవనోపాధికి కీలకం. మొత్తం భూభాగంలో మూడింట ఒకవంతు అటవీ విస్తీర్ణంలో ఉండాలి. భూమి నేల కోత, క్షీణత నివారించడానికి పర్వత కొండప్రాంతాలలో మూడింట రెండువంతుల విస్తీర్ణం అటవీ విస్తీర్ణంలో నిర్వహించబడుతుంది. ఈ విధానం అడవుల పెంపకం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత నివ్వాలని సూచించింది. ఈ విధానం ప్రకారం ఏటవాలులు, అసమాన భూభాగాలు, సరస్సుల పరీవాహక ప్రాంతాలు, నదులు, రిజర్వాయర్‌లు, తేమతో కూడిన వర్షారణ్యాలు, ఇతర సున్నితమైన ప్రాంతాలకు సంబంధించిన ప్రాజెక్టులకు పూర్తిగా రక్షణ కల్పించాలి. అటువంటి ప్రాంతాల్లో ఆపరేషన్ నిర్వహించడానికి ప్రభుత్వ అనుమతి తప్పనిసరి చేయాలి. కేంద్ర ప్రభుత్వం తప్పనిసరిగా రాష్ట్ర ప్రభుత్వానికి కొన్ని మార్గదర్శకాలను అందించాలి. వ్యవసాయాన్ని మార్చే పద్ధతిని తగ్గించడాన్ని సామాజిక అటవీ, శక్తితోటల ద్వారా భర్తీ చేయాలి. వనరుల పరిరక్షణ, రక్షణ సమర్థవంతమైన వినియోగం గురించి అవగాహన కల్పించేందుకు అటవీ విద్య, పరిశోధనలు నిర్వహించబడాలి. పథకం కింద చేపట్టిన వ్యూహాల ప్రభావవంతమైన పనితీరు కోసం సరైన చట్టాన్ని రూపొందించి, పాలసీని అమలు చేయాలి. ప్రత్యేక నిర్వహణ పద్ధతులను అనుసరించడం ద్వారా అడవి మంటలకు దారితీసే కార్యకలాపాలను నియంత్రించడం, మేత నియంత్రించడం చేయాలి. 1988 అటవీ విధానాన్ని ప్రవేశపెట్టడంతో చెట్లవిస్తీర్ణం, అటవీ విస్తీర్ణం, భౌగోళిక ప్రాంతంలో 20శాతం నుండి 25శాతానికి పెరిగింది. ప్రపంచంలో ఎక్కడైనా అడవుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలకు, అడవులను రక్షించేందుకు ప్రజలసహకారం అవసరం. ●

# టిడిపి గెలుపు చారిత్రక అవసరం : ప్రత్తిపాటి

చిలకలూరిపేట,మార్చి20,ప్రభాతవార్త: జరగనున్న ఎన్నికల్లో తెలుగుదేశం కూటమి గెలుపు చారిత్రక అవసరం అని మాజీమంత్రి ప్రత్తిపాటి, ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులు తెలిపారు. బుధవారం ప్రత్తిపాటి క్యాంపు కార్యాలయంలో టిడిపి నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రత్తిపాటిని కలిశారు. ఈ సందర్బంగా జరిగిన ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలను ప్రత్తిపాటి, టిడిపి నాయకులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గెలుపు అనివార్యమైన పరిస్థితులలో ప్రతి ఒక్కరూ పార్టీ గెలుపుకోసం చిత్తశుద్ధితో కృషిచేయాలని సూచించారు. జనసేన, బిజెపి నేతలను సమన్వయం చేసుకుంటూ ఇంటింటి ప్రచారంపై దృష్టి సారించాలని సమావేశంలో నిర్ణయించారు. యువతను సమీకరించి నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు ముఖ్యమంత్రి కావలసిన ఆవశ్యకతను, ఎన్నికల



హామీలు, సూపర్‌సిక్స్ పధకాలను వివరించాలని నేతలకు వారు సూచించారు. యువత, మహిళలు, తటస్థులు పార్టీపట్ల సానుకూలంగా ఉన్నారని, ప్రతి ఒక్కరిని కలిసి ఓటు అభ్యర్థించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ యువత, భవిష్యత్తు, నవ్యాంధ్ర పురోగతికి తెలుగుదేశం కూటమి అధికారంలోకి రావడం, చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఆవశ్యమన్నారు. బీసి సోదరులకు చంద్రన్న భీమా ద్వారా రూ10లక్షలు అందచేస్తామని, పెళ్లికానుక కింద రూలక్ష ఇస్తామన్న పార్టీ నిర్ణయాన్ని బీసి కాలనీలలో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. యువత స్వయం ఉపాధికి ఐదేళ్లలో రూ10వేల కోట్లు ఖర్చుచేసేలా చంద్రబాబు ప్రణాళిక రూపొందించారని, ఆదరణ పదకానికి రూ 5వేల కోట్లు కేటాయించి పనిముట్లు అందచేస్తామని ప్రత్తిపాటి వెల్లడించారు. ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ గెలుపే లక్ష్యంగా అడుగేద్దాం అని పిలుపునిచ్చారు. నరసరావుపేట పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి కొసం గెలుపే లక్ష్యంగా కూటమి నాయకులు, కార్యకర్తలు కలిసి పనిచేయాలని ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. తనకు వివాదాలు, ఘర్షణలు నచ్చవని అభివృద్దే అజెండాకే తొలి ప్రాధాన్యత ఇస్తానని అన్నారు.టిడిపి ప్రకటించిన సూపర్‌సిక్స్ పధకాలతో పాటు తన మార్క్ అభివృద్ధిని కూడా చేసి చూపిస్తానని ఎంపి తెలిపారు.

మండలంలోని కోమటినేనివారిపాలెం గ్రామానికి చెందిన సీనియర్ వైసిపి నాయకుడు నల్లూరి సాంబశివరావు బుధవారం ప్రత్తిపాటి, ఎంపి లావు సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్బంగా ప్రత్తిపాటి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సాంబశివరావుకు మాజీమంత్రి ప్రత్తిపాటి, ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ వైసిపి పాలనలో చిలకలూరిపేటలో అభివృద్ధి చేసింది ఏమిలేదని, టిడిపి హయంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల పెండింగ్ పనులు కూడా పూర్తి చేయలేదని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదేళ్లలో కనీసం బైపాస్ పూర్తిచేయలేకపోయారని, తమ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే దాన్ని పూర్తిచేసి తీరుతామని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.

# ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సులువుగా లక్ష్యసాధన


ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 20,ప్రభాతవార్త : మానవ ఆలోచనలు ఎన్నో రకాల సూపర్ కంప్యూటర్లను తయారుచేసే జ్ఞానం గలదని,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకొని అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని డాక్టర్ బుద్ధా చంద్రశేఖర అన్నారు.ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఐక్యూఏసి సెల్ ఆధ్వర్యంలో బుధవారం విద్యారంగంలో ఆధునిక సాంకేతిక సాధనం “అనువదిని” పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఐక్యుఏసి డైరెక్టర్ ఆచార్య సంధ్యకోలే అధ్యక్షత వహించారు.ముఖ్యఅతిధిగా పాల్గొన్న న్యూఢిల్లీలోని ఏఐసిటిఈ




చీఫ్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ డాక్టర్ బుద్ధా చంద్రశేఖర్ హాజరయ్యారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే మొట్టమొదటిగా అనువదిని అనే సాఫ్ట్‌వేర్ టూల్‌ను భారతదేశం రూపొందించిందని పేర్కొన్నారు.ఈ టూల్‌ను వినియోగించి వీడియోలను ఒక భాష నుంచి మరొక భాషకు,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి సాధనం ద్వారా అనుకున్న ఫోటోలను క్రియేట్ చేసుకోవడం,పిడిఎఫ్ రూపంలో ఉన్న పుస్తకాలను ఇతర భాషల్లోకి తర్జుమా చేయడం,ఇతర భాషల్లో ఉన్న వీడియోలను మనకు నచ్చిన భాషలోకి మార్చుకోవడం వంటివి సులభంగా చేసుకోవచ్చన్నారు.కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యావిధానం 2020కు అనువధిని టూల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.విశిష్ట అతిధిగా పాల్గొన్న విసి ఆచార్య పట్టేటి రాజశేఖర్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వివరించారు.నూతనంగా కేరిర్ లాంజ్‌ను ప్రారంభించామని ఇందులో విద్యార్థికి సంబంధించిన బయోడేటాను సమర్పించినట్లయితే అతని అర్హతలకు తగ్గ ఉద్యోగాలకు విశ్వవిద్యాలయమే దరఖాస్తు చేసుకునే వీలు కల్పిసు ్తందన్నారు.ఆచార్య సంధ్యాకోలే మాట్లాడుతూ ఉన్నత విద్యారంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,మిషన్ లెర్నింగ్,బిగ్ డేటా ఎనాలసిస్ వంటి రంగాలు ప్రత్యేకపాత్రను పోషిస్తున్నాయన్నారు.వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని లక్ష్యాలను సాధించాలని సూచించారు.సమావేశంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిద్దయ్య,ఆర్కిటెక్చర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య శ్రీనివాసరెడ్డి,ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ప్రమీలారాణి ఐక్యూఏసి అసిస్టెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ గోపికృష్ణ అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## శేషవాహనంపై శ్రీవారి నగరోత్సవం

గుంటూరు కల్చరల్, మార్చి 20,ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ 25వ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం స్వామిని శేషవాహనంపై నగరోత్సవం నిర్వహించారు.మూలవిరాట్‌లకు విశేషాభిషేకాలు,అర్చనలు,అలంకరణ జరిగాయి.విష్వకే్సన ఆరాధన,



సామూహిక ,విష్ణు,లలితా సహస్రనామ హనుమాన్ చాలీసా పారాయణాలు నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన శేషవాహనంపై ఉభయదేవేరి సమేతుడైన స్వామి ఉత్సవమూర్తులకు నగరోత్సవం నిర్వహించారు.రంగురంగుల విద్యుద్దీప కాంతులు,బాణాసంచా వెలుగులు, మంగళ వాయిద్యాల నడుమ నగరంలోని ప్రధానవీధుల్లో నగరోత్సవం సాగింది.సభకు ఆలయ కమిటీ సభ్యులు చిట్టిపోతు మస్తానయ్య అధ్యక్షత వహించారు.శేషాచల ఆశ్రమం పీఠాధిపతి నిర్వికలానందస్వామి భక్తులను ఉద్దేశించి అనుగ్రహభాషణం చేశారు.సభలో కేంద్రశాఖ సంక్షేమశాఖ చైర్మన్ వల్లూరి జయప్రకాష్ నారాయణ,జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు,విశ్రాంత న్యాయమూర్తి కె.జి.శంకర్,సాహితీవేత్తలు మల్లాప్రగధ శ్రీమన్నారాయణ,నోరి నారాయణమూర్తి,భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ అధ్యక్షుడు బొల్లేపల్లి సత్యనారాయణ,ఉపాధ్యక్షుడు లంకా విజయబాబు,ప్రధాన కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు,కోశాధికారి లంకా సూర్యనారయణ,సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు,పుట్టగుంట ప్రభాకరరావు తదితరులు పాల్గొని బ్రహ్మోత్సవాల విశిష్టతను తెలిపారు.

## ఉమెన్ రీసెర్చర్ అవార్డు



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 20,ప్రభాతవార్త : వర్సిటీలోని జువాలజీ అండ్ అక్వా కల్చర్ విభాగంలో విస్తృత పరిశోధనలు చేస్తున్నందుకు ఓఎస్‌డి,జువాలజీ-ఆక్వా కల్చర్ విభాగాధిపతి ఆచార్య కె.సునీతకు అవుట్ స్టాండింగ్ ఉమెన్ రీసెర్చర్ ఇన్ జువాలజీ అవార్డుకు ఎంపిక చేశారు.ఈ మేరకు తమిళనాడులోని వీనస్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సెంటర్ ఫర్ ఉమెన్ డెవలప్‌మెంట్ కేటగిరిలో అవార్డును ప్రకటించారు.వీనస్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ బోర్డు మేనేజ్‌మెంట్,వివా 2024 ఎక్స్‌ఫర్డ్ కమిటీ నివేదికతో పాటు అపెక్స్ కమిటీ సూచనలను పరిగణనలోనికి తీసుకొని ఈ అవార్డుకు సునీతను ఎంపిక చేశారు.

# గుంటూరు వార్త

## అసిస్టెంట్ సిటీ ప్లానర్‌పై దాడిచేసిన వ్యక్తి అరెస్టు

గుంటూరు నగరపాలకసంస్థ, మార్చి 20,ప్రభాతవార్త : గుంటూరు నగరపాలకసంస్థలో అసిస్టెంట్ సిటీ ప్లానర్‌గా పనిచేస్తున్న పొట్టేలి మురళీ,సోమవారం క్షేత్రస్థాయిలో తన సిబ్బందితో విధి నిర్వహణ చేస్తుండగా తాళ్ళకిషోర్ అనే అతను భౌతికదాడికి పాల్పడడంతో నగరపాలక సంస్థ కమీషనర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు నల్లపాడు పోలీస్టేషన్‌లో కిషోర్‌పై అసిస్టెంట్ సిటీ ప్లానర్,సిబ్బందితో కలసి సోమవారం ఫిర్యాదు చేశారు.మైత్రినగర్ 1వలైన్,మల్లికార్జున కాలనీ నందు సదరు కిషోర్



మున్సిపాలిటీకి చెందిన స్థలంలోకి అక్రమంగా ప్రవేశించినందున అసిస్టెంట్ సిటి ప్లానర్ ఆయన సిబ్బంది విధులను ఆటంక పరిచి,సహోద్యోగి సురేష్ అను అతన్ని కొట్టి అతని కళ్ళజోడు పగులగొట్టి మరల స్థలం వద్దకు వస్తే చంపుతానని బెదిరించినట్లుగా ఇచ్చిన రిపోర్టు మేరకు నల్లపాడు పోలీస్టేషన్ ఎస్సై ప్రవీణ్ కేసు రిజిస్టర్ చేసి దర్యాప్తు చేశారు.సదరు కేసులో ముద్దాయి అయినా తాళ్ళ కిషోర్ తండ్రి పోతురాజు అను అతని న 18వ తేది రాత్రి 11గంటలకు ఎస్పి చిల్లీస్ సెంటర్ వద్ద అరెస్టు చేసి కోర్టుకు పంపినారు.

## వైభవంగా ధైర్యలక్ష్మీ నారాయణుల కళ్యాణం

గుంటూరు కల్చరల్, మార్చి 20,ప్రభాతవార్త : స్థానిక అరండల్‌పేటలోని అష్టలక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీనారాయణ స్వామివారి 29వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం శ్రీచక్రాభిషేకం ధైర్యలక్ష్మీ నారాయణుల కళ్యాణం ఆలయ ప్రధానార్చకులు మర్రిపాటి ప్రసాద్,మరియు వారి బృందం ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ సుముహూర్తం,మాంగల్యపూజ,మాంగల్యధారణ అనేక పుష్పాలతో అభిషేకం,తలంబ్రాలు వంటి కార్యక్రమాలతో కనుల పండువగా జరిగింది.విశేషంగా



పాల్గొన్న దంపతులు భక్తులు,మహాహారతి,మంత్రపుష్పం అనంతరం తీర్థప్రసాదాలను అందుకున్నారు.సాయంత్రం ధైర్యలక్ష్మీ విశేషాలను వివరిస్తూ ప్రతి కార్యక్రమానికి సంకల్పబలాన్ని అమ్మవారిని సేవించడం వలన కలుగుతుందన్నారు.కుంకుమపూజలు,లలిత సహస్రనామ పారాయణాలు విశేషంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మర్రిపాటి ప్రసాద్ మాట్లాడుతూ ప్రతిరోజూ కళ్యాణాల్లో భాగంగా గురువారం గజలక్ష్మీ నారాయణుల కళ్యాణం జరుగుతుందన్నారు భక్తులకు,దంపతులకు అన్నప్రసాద వితరణ జరిగింది.

## సామాజిక సేవ - వాసవీమాత వరం

గుంటూరు కల్చరల్, మార్చి 20,ప్రభాతవార్త : తమ తండ్రి కీర్తిశేషులు దోగిపర్తి సుబ్బారావు వ్యాపారం ద్వారా సంపాదించిన సంపాదనలో కొంత భాగాన్ని ట్రస్ట్ ద్వారా సమాజంలోని పేద,బలహీన వర్గాల ప్రజల జీవన ప్రమాణాల కోసం ప్రతి సంవత్సరం ఖర్చు చేయటం వాసవి మాత వరంగా భావిస్తున్నట్లు డి.ఎస్.కళ్యాణ మందిరం ట్రస్టీ దోగిపర్తి అనంత సాంబశివరావు పేర్కొన్నారు.బుధవారం స్థానిక బ్రాడీపేటలోని హంస జ్యువలర్స్ లో పేద విద్యార్థులకు రూ.2లక్షలు



ఉపకార వేతనాలు అందజేశారు.ఈ సందర్భంగా మరొక ట్రస్టీ శివమోహన్ మాట్లాడుతూ తమ అన్నదమ్ముల మూడు కుటుంబాలు ప్రతి సంవత్సరం రూ.5లక్షలు పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు,ప్రతిభ,పేదరికం ఆధారంగా అందజేస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో సుజాత,సుబ్బారావు,సుబ్రహ్మణ్యం, రామారావు,లక్ష్మణరావు దీప్తి,హర్ష,చక్ర,ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్లను ప్రభుత్వం,సమాజం ఆదరించాలి

గుంటూరు కల్చరల్, మార్చి 20,ప్రభాతవార్త : సీనియర్ సిటిజన్ల జీవితానుభవాలను ప్రభుత్వాలు,సమాజం,కుటుంబాలు ఎంత వినియోగించుకుంటే ఆ సమాజం,ప్రభుత్వాలు ఆరోగ్యకరమైన దిశగా నడుస్తాయని జిల్లా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బైసాని కైలాసనాథ్ పేర్కొన్నారు.అసోసియేషన్ 4వ సర్వసభ్య సమావేశం స్థానిక ఓవర్‌బ్రిడ్జి పక్కన గల సంఘ కార్యాలయంలో బుధవారం ఘనంగా జరిపారు.60మంది సీనియర్ సిటిజనులను ఆక్సిలేట్ ల్యాబ్స్ సహకారంతో రక్తపరీక్షల శిబిరం నిర్వహించారు.అనంతరం జరిగిన సమావేశంలో అధ్యక్షత వహించిన అధ్యక్షులు కైలాస్‌నాథ్ మాట్లాడుతూ 2007వయోవృద్ధుల తల్లిదండ్రుల పోషణ సంరక్షణ చట్టాని న ప్రభుత్వాలు పకడ్బంధీగా అమలుచేసేల ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం సీనియర్ సిటిజన్ల రైల్వే రాయితీలను పునరుద్దరించాలని,అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో 25శాతం ఉన్న ప్రయాణ రాయితీ 50శాతం పెంచేలా చూడాలన్నారు.సంఘాన్ని బలోపేతం చేసే దిశలో జిల్లాతో పాటు గుంటూరు నగరంలోని అన్ని పేటలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు.వృద్ధాప్య పెన్షన్‌ను రూ.3000ల నుంచి రూ.5000ల వరకు పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నామని వివరించారు.కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేషన్ ఉపాధ్యక్షులు యు.వి.వి.సాగర్,అసోసియేట్ ప్రెసిడెంట్ ఏ.ఎం.జి.ఉమామహేశ్వరరావు,జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాంబాబు,కోశాధికారి కె.కామేశ్వరరావు,సలహాదారు వల్లూరి సదాశివరావు,ప్రసన్నలక్ష్మీ,తదితరులు పాల్గొన్నారు.



## పోతార్లంకలో ఆనంద్‌బాబు పర్యటన

కొల్లూరు, మార్చి 20, ప్రభాత వార్త : మండల పరిధిలోని పోతార్లంక గ్రామంలో బుధవారం సాయంత్రం టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి నక్కా ఆనందబాబు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో కొల్లూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, డాక్టర్ కనగాల మధుసూధన్ ప్రసాద్, సుంకర రాంబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు, కోగంటి శివ వెంకటేశ్వరరావు, గుమ్మడి శివ, సంగం డైరీ డైరెక్టర్ గుత్తికొండ జ్ఞానానంద భగవాన్, వేములపల్లి మోహన్‌కృష్ణ, దూళిపూడి కృష్ణ, బుర్రి జగన్, తోట సాంబయ్య, తుమ్మల బాపయ్యచౌదరి, గడపనేని వెంకటేశ్వరరావు, మున్నంగి విజయ్, సుంకర శ్రీనివాస్, బోయపాటి తేజ, కొల్లి శివరామకృష్ణ, సుంకర రమేష్, మోర్ల వెంకటేశ్వరరావు, మద్దూరి అజయ్, సుంకర నాగేశ్వరరావు, సిగిరిశెట్టి రాఘవరావు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

గుంటూరు విద్య, మార్చి 20,ప్రభాతవార్త : ఉమ్మడి గుంటూరు జిల్లాలో పనిచేస్తున్న ఎన్‌టిఈపి కాంట్రాక్టు ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రెసిడెంట్ కొలకపూడి రాంబాబు ఆధ్వర్యంలో ల్యాబ్‌టెక్నిషియన్ శాలరీలు రూ.35000లకు పెంచాలని,జిల్లా హెడ్‌క్వార్టర్‌లో పనిచేస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్ జీతాలుపెంచాలని,డిస్ట్రిక్ పిపిఎం కో-ఆర్డినేటర్ డిస్ట్రిక్ లెవల్ పోస్టు ఐనందున డిపిసీ పోస్టు సమానమైన జీతం పెంచాలని,2022 నవంబర్ నుంచి ఏరియర్స్ ఇవ్వాలని,జీవో నెంబర్ 64ప్రకారం ప్రతి సంవత్సరం 5శాతం జీతం పెంచాలని కోరుతూ డిఎంఅండ్ హెచ్‌ఓ డాక్టర్ విజయలక్ష్మికి వినతిపత్రం అందజేశారు.స్టాఫ్‌కి ఇప్పటి పెరిగిన పెట్రోల్ రేట్లకు అనుగుణంగా పెట్రోల్ అలవెన్సులు పెంచాలని,ఇప్పుడు పెరిగిన ట్రావెలింగ్ రేట్లకు అనుగుణంగా ఎఫ్‌టిఏ,డిఏ రేట్లు పెంచాలని వినతిపత్రంలో కోరారు.న్యాయపరమైన డిమాండ్లను,కమీషనర్ దృష్టికి తీసుకెళ్ళాలని ఎన్‌టీఈపి ఉమ్మడి గుంటూరు జిల్లా కుటుంబ సభ్యులు డిఎంహెచ్‌ఓ కి ఆ మేరకు వినతిపత్రం అందజేశారు.

## క్షయవ్యాధి నిర్మూలన పథక కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

గుంటూరు విద్య, మార్చి 20,ప్రభాతవార్త : ఉమ్మడి గుంటూరు జిల్లాలో క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమం కింద పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రెసిడెంట్ కొలికపూడి రాంబాబు ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా డిఎం



అండ్ హెచ్‌ఓ డాక్టర్ కె.విజయలక్ష్మి కి వనతిపత్రం అందించారు.ల్యాబ్ టెక్నిషియన్ శాలరీ రూ.35000లుకు పెంచాలని,జిల్లా హెడ్ క్వార్టర్‌లో పనిచేస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్ జీతాలు పెంచాలని,డిస్ట్రిక్ పిపిఎం కోఆర్డినేటర్ డిస్ట్రిక్ లెవల్ పోస్టు అయినందున డిపిసి పోస్ట్ సమానమైన జీతం పెంచాలని,2022 నవంబర్ నుంచి ఏరియర్స్ ఇవ్వాలని,జీవో నెంబర్ 64ప్రకారం ప్రతి ఏడాది 5శాతం జీతం పెంచాలని,ఫీల్డ్‌స్టాఫ్‌కి ఇప్పటి పెరిగిన పెట్రోల్ రేట్లకు అనుగుణంగా పెట్రోల్ అలవెన్సులు పెంచాలని,ఇప్పుడు పెరిగిన ట్రావెలింగ్ రేట్లు అనుగుణంగా ఎఫ్‌టిఏ పెంచాలని,డిఏ రేట్లు పెంచాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు.తమ న్యాయపరమైన డిమాండ్లను,కమీషనర్ దృష్టి తీసుకెళ్ళాలని ఆమేరకు డిఎం అండ్ హెచ్‌ఓ ను సంఘ నాయకులు కోరారు.

## సైడ్ ఎఫెక్ట్స్‌లేని శారీరకవైద్యమే ఫిజియోథెరపీ

గుంటూరు కల్చరల్, మార్చి 20,ప్రభాతవార్త : ఫిజియో థెరఫీ ఒక శారీరక చికిత్స అని ఏ విధమైన సైడ్ ఎఫెక్ట్‌లేని శారీరక వైద్యమైన ఫిజియోథెరఫీ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఆరోగ్యసభలో ఫిజియోథెరఫిస్ట్ డాక్టర్ వి.సుజాత అన్నారు.వివిధ రకాల శస్త్ర చికిత్సల అనంతరం రోగుల జీవన విధానం మెరుగుపర్చడం లో



ఫిజియోథెరఫీ ముఖ్యపాత్ర వహిస్తుందని,ఫిజియోథెరపీలో మునుపటి ఉత్సాహంతో పాటు స్వీయ విశ్వాసాన్ని అందిస్తుందన్నారు.సభానంతరం డాక్టర్ సుజాతను సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు.సభలో సీనియర్ ఇంజనీర్ సదాశివమ్,అంజిరెడ్డి,శివశంకరరావు,తదితరులు ప్రసంగించారు.

## సమాజాభివృద్ధిలో సోషల్ వర్కర్లపాత్ర ఎంతో ముఖ్యం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 20,ప్రభాతవార్త : సమాజాభివృద్ధికి సోషల్ వర్కర్ల కృషి ఎంతో అవసరమని సోషియాలజీ,సోషల్ వర్క్ విభాగాధిపతి ఆచార్య వి.వేంకటేశ్వర్లు అన్నారు.వర్సిటీలోని సోషియాలజీ విభాగంలో వరల్డ్ సోషల్‌వర్క్ దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆచార్య వేంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సోషల్ వర్కర్లు అనేక సామాజిక సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని,ప్రపంచవ్యాప్తంగా సోషల్ వర్కర్స్ సాధించిన ఘనతలను ప్రజలకు తెలియజేసి అనేక సామాజిక అంశాలపై అవగాహన కలి్పస్తున్నారని పేర్కొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న విభాగం అధ్యాపకులు ఆచార్య త్రిమూర్తిరావు మాట్లాడుతూ సోషల్ వర్కర్లు సమాజాన్ని నిత్యనూతనంగా నిర్మించేవారని కొనియాడారు.ప్రతివ్యక్తి జీవితంలో సామాజిక మార్పు అనివార్యమని ఆ మార్పును ఆచరణాత్మకమైన అభివృద్ధిలోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నారన్నారు.మరోక అధ్యాపకులు డాక్టర్ రాజకుమార్ మాట్లాడుతూ సోషల్ వర్క్ అకడమిక్ పరంగా ఉన్నత విలువలు కలిగి ఉందని సమాజంలో నశించిపోతున్న అనేక మానవ సంబంధాలను తిరిగి నిర్మించడంలో సోషల్ వర్కర్ల పాత్ర ఉందన్నారు.అనంతరం అధ్యాపకులను పరిశోధకులు,విద్యార్థులు ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో పరిశోధకులు ఆవులయ్య, స్వరూప్‌పాల్,బ్రహ్మం,తదితరులు పాల్గొన్నారు.

**పొన్నూరు పురపాలకసంఘము వారి**
**బహిరంగ వేలము ప్రకటన**

Roc.No. 64/2021/A1,Dt. 20-03-2024

తేది:15.03.2024 మరియు 19.03.2024న వాయిదా పడిన పొన్నూరు పురపాలక సంఘమునకు సంబంధించి కూరగాయల మార్కెట్ ఆశీలు 2024- 25 సంవత్సరం అనగా ది. 01.04.2024 నుండి ది.31.03.2025 వరకు ఈ దిగువ తెలిపిన కూరగాయల మార్కెట్ యందు ఆశీలు వసూలు చేసుకొనుహక్కును గుంటూరు జిల్లా గెజిట్ నెం. 26,తేదీ. 19.03.2021 మేరకు ప్రచురించబడిన నోటిఫికేషన్ నందలి నియమ నిబంధనలు మేరకు పురపాలకసంఘ కార్యాలయ ఆవరణలో తేది. 26.03.2024 మంగళవారం ఉదయం గం.11.00లకు బహిరంగ వేలం నిర్వహించబడును. అనివార్య కారణాల వలన వాయిదా పడినచో తదుపరి పని దినములలో కమీషనరు గారిచే గానీ లేక వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలం నిర్వహించబడును.

వ.నెం. :1, పాట వివరములు : కూరగాయల మార్కెట్
వేలమునకు ముందు చెల్లించవలసిన దరావత్తు: రూ. 3,00,000/-
కమీషనరు/తహశీల్దార్ వార్లచే జారీ చేయబడిన ఆస్తి విలువధ్రువపత్రము : రూ.15,00,000/-
పాటలో పాల్గొనుటకు ప్రవేశ రుసుము (నాన్ రిఫండబుల్ ) రూ.5,000/-

పాటలో పాల్గొనదలచిన వారు శ్రీ యుత కమిషనరు గారిచే గాని లేదా మండల రెవిన్యూ అధికారి వారిచే గాని జారీ చేయబడిన సాల్వెన్సీ సర్టిఫికెట్ మరియు ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్ (సదరు ఆస్తిపై ఏ విధమైన తనకాలు లేవని సబ్ రిజిస్టారు వారిచే జారీ చేయబడిన ఇ.సి) మరియు సదరు ఆస్థిపై సంబంధించి ఏ విధమైన వివాదాలు లేవని వ్యక్తిగత ధృవీకరణ పత్రం, ఆధార్‌కార్డు నకలుతో పాటకు ముందుగా దరావత్తు నగదు ప్రవేశ రుసుము చెల్లించి మరియు గజిట్ నోటిఫికేషన్ నందలి షరతులను పూర్తిగా చదువుకొని లేదా చదివించుకొని వేలం పాటలో పాల్గొనవలసినదిగా తెలియజేయడమైనది.
గమనిక: వేలం షరతులను ఆఫీసు పనిచేయు వేళల యందు రెవిన్యూ విభాగములో తెలుసుకొనవచ్చును.

**కమీషనరు: పొన్నూరు పురపాలకసంఘం**

# వైభవంగా శ్రీ నాగేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం

చిలకలూరిపేట, మార్చి20, ప్రభాతవార్త: పట్టణంలోని కళామందిర్ సెంటర్ వద్ద వేంచేసియున్న శ్రీ గంగా బాల త్రిపురసుందరీ సమేత నాగేశ్వరస్వామి దేవస్థానం పునర్నిర్మాణం, ధ్వజస్థంభ ప్రతిష్టా కార్యక్రమం బుధవారం అతివైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, పట్టణంనుంచి వేలాదిమంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని







పూజలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీ గంగా బాలత్రిపుర సుందరి, నాగేశ్వరస్వామి విగ్రహాలను వేదపండితులు పున:ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ దంపతులు హోమ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికి స్వామివారి ఆశీస్సులు లభించాలని ఆయన వేడుకున్నారు. ప్రజలకు మేలైన జీవనం ఇవ్వమని, రానున్న ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా సజావుగా సాగి ప్రజాభిష్టం మేరకు ఉమ్మడి కూటమి అధికారంలోకి రావాలని ఆకాంక్షించినట్లు తెలిపారు. అదేవిధంగా శాసనమండి సభ్యులు మర్రి రాజశేఖర్ ఆలయకమిటి వారి ప్రత్యేక ఆహ్వానంతో ప్రతిష్టా కార్యమ్రంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించేలా ఆశిస్సులు అందించాలని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్బంగా దేవాలయకమిటి ఆధ్వర్యంలో వేలాదిమంది భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని భారీ స్థాయిలో నిర్వహించారు. కళామందిర్ సెంటర్ వద్ద, పొట్టి శ్రీరాములు వీధి మొత్తం ప్రత్యేకంగా టెంట్‌లు వేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, పట్టణ ప్రముఖులు పాల్గొని పూజలు నిర్వహించారు.

## 'సూపర్ సిక్స్' పథకాలపై ప్రచారం

చిలకలూరిపేట, మార్చి20, ప్రభాతవార్త: పట్టణంలోని పండరీపురం 36వ వార్డు పరిధిలో బుధవారం తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాల గురించి బూత్ కన్వీనర్లు ఈదర వెంకట్రావు, పోపూరి లక్ష్మీలు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుమహిళా ప్రదాన కార్యదర్శి షేక్ జరీనా సుల్తానా, టిడిపి మహిళా నాయకులు అమరా రమాదేవి, అద్దంకి అనితాబాయి, టిడిపి మహిళా కౌన్సిలర్లు కొత్త కుమారి, రాయని హరిత, కంచర్ల



కరుణకుమారి, జంగా సుజాత, టిడిపి నాయకులు పాల్గొని రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్ధి ప్రత్తిపాటి పుల్లారావును సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటితో గెలిపించవలసినదిగా వారు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసారు.

## ప్రత్తిపాటికి ఘనసత్కారం



చిలకలూరిపేట, మార్చి20, ప్రభాతవార్త: టిడిపి, జనసేన, బిజెపి సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీన బొప్పూడిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రజాగళం సభను విజయవంతం చేసిన మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావును బుధవారం ప్రత్తిపాటి నివాసంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు కార్యదర్శి గుర్రం నాగ పూర్ణచంద్రరావు, 11వ వార్డు టిడిపి అధ్యక్షుడు కల్లి వీరారెడ్డిలు కలసి సత్కరించారు. చిలకలూరిపేట పేరును చిరస్థాయిలో నిలిచిపోయేలా ఎన్‌డిఏ తొలి భారీ బహిరంగసభను అత్యంత అద్భుతంగా నిర్వహించారని ప్రత్తిపాటిని అభినందించారు. ఈ సభ విజయవంతానికి కృషిచేసిన టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలందరికి ఈ సందర్బంగా వారు కృతజ్ఞతలు తెలియచేశారు.

## 'గుంటుపల్లి'కి ఘననివాళి

చిలకలూరిపేట, మార్చి20, ప్రభాతవార్త: గుంటుపల్లి నాగేశ్వరరావు మరణంతో తెలుగుదేశం పార్టీ ఒక బలమైన బిసి నాయకుడిని కోల్పోయిందని, మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ మాజీ ఛైర్మన్, టిడిపి జాతీయ క్రమశిక్షణ సంఘం



సభ్యుడు, బీసి నేత గుంటుపల్లి నాగేశ్వరరావు భౌతికకాయాన్ని బుధవారం ప్రత్తిపాటి సందర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్బంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ నాగేశ్వరరావు తనకు అత్యంత ఆప్తుడని, సోదరసమానుడని ఆయన మృతి విచారకరమని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నాలేకున్నా చిత్తశుద్దితో పనిచేశారని కొనియాడారు. తెలుగుదేశం పార్టీలో ఆదర్శవంతమైన నాయకులలో గుంటుపల్లి ఒకరని వ్యాఖ్యానించారు. తెలుగుదేశమే తన కుటుంబంగా భావించి అహర్నిశలు కష్టపడి పని చేశారని అన్నారు. పల్నాడు, గుంటూరు జిల్లాలకు నాగేశ్వరరావు అందించిన సేవలు మరిచిపోలేనివని తెలిపారు. చంద్రబాబు, లోకేష్‌తో పాటు తామంతా గుంటుపల్లి కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటామని ప్రత్తిపాటి హామీఇచ్చారు. నాగేశ్వరరావు ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.

## టిడిపి కార్యకర్త మృతికి సంతాపం

చిలకలూరిపేట, మార్చి20, ప్రభాతవార్త: పట్టణంలోని 10వ వార్డుకు చెందిన టిడిపి కార్యకర్త షేక్ గౌస్ బుధవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి ప్రత్తిపాటి వారి నివాసానికి వెళ్లి గౌస్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ప్రత్తిపాటితో పాటు రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా, కాటన్ రెహమాన్, పార్టీ ముఖ్యనాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

## సత్తెనపల్లిలో ఉద్రిక్తత



సత్తెనపల్లి, మార్చి 20 ప్రభాతవార్త : వైకాపా నాయకులకు సంబంధించిన కెవిఆర్ సూపర్ మార్ట్‌లో భారీ మొత్తంలో మహిళలకు పంచేందుకు చీరలు ఉన్నాయనే ఫిర్యాదుతో ఉద్రిక్తత నెలకొంది. ఈ వ్యవహారాన్ని టిడిపి శ్రేణులు ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేశారు. వారు కెవిఆర్ మార్ట్ వద్దకు చేరుకొని ఆందోళన చేశారు. అధికారులు అక్కడకు చేరుకొని తనిఖీలు చేశారు. ఈ నేపథ్యంలో వైకాపా, టిడిపి వర్గీయుల మధ్య ఘర్షణ జరిగింది. ఎన్నికల నిబంధనలను పాటించనివారిపై చర్యలు తీసుకోవాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. ఇరువర్గాల మధ్య ఘర్షణ జరగడంతో పోలీసులు అక్కడకు చేరుకొని కార్యకర్తలను చెదరగొట్టారు.

## శ్రీకృష్ణయ్యకు 'కన్నా' ఘననివాళి



సత్తెనపల్లి, మార్చి 20 ప్రభాతవార్త : మండలంలోని నందిగం గ్రామంలో సుంకర శ్రీకృష్ణమ్మ దశదిన కార్యక్రమంలో మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మృతి పట్ల సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కన్నా వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## జై భీమ్‌రావు భారత్ అభ్యర్థి పర్యటన

సత్తెనపల్లి, మార్చి 20 ప్రభాతవార్త : జై భీమ్ రావు భారత్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జొన్నలగడ్డ విజయ్‌కుమార్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నేను మీ వాడ్ని నన్ను ఆశీర్వదించండి అంటూ ప్రచారం చేశారు. పట్టణంలోని మాష్టిన్ క్రిష్టియన్‌పేటలో ప్రచారం నిర్వహించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తనకు ఓటు వేయాలన్నారు. కోటు గుర్తుపై ఓటు వేయాలన్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వం కోసం పాటపడుతున్నట్లు తెలిపారు. వారి వెంట మహంకాళి వెంకట్రావు, జొన్నలగడ్డ రాజేష్, దాసరి వెంకటేశ్వర్లు, విజయ్‌కుమార్, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## ప్రతి ఒక్కరికీ శాంతి, సంక్షేమం కోసమే క్రీస్తుబోధనలు

నరసరావుపేట, మార్చి 20 ప్రభాతవార్త : ప్రతి ఒక్కరికీ శాంతి, సంక్షేమం అందించడమే క్రీస్తు బోధనలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలో బైబిల్



బోధకుల సమ్మేళన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దైవజనులుగా కొనసాగుతున్న వారు సత్యాలను బోధించాలన్నారు. ప్రార్ధనా మందిరాలలో పేదలకు మంచి చేసినవారికి అండగా నిలవాలని తెలియజేయాలన్నారు. నియోజకవర్గంలో రూ.2.50 కోట్లతో దొండపాడు, కాకాని, పెట్లూరివారిపాలెం, గోగులపాడు, సంతగుడిపాడు, యల్లమంద, గురవాయపాలెం తదితర గ్రామాలలో చర్చిలను నిర్మించడం జరిగిందని ఆయన తెలిపారు. పేదలకు పెత్తందారి వ్యవస్థకు జరుగుతున్న యుద్ధంలో పేదల వైపు నిలిచిన వారి పక్షాన అందరూ నిలవాలని, తోడుగా ముందుకు కదలాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు. ఎం.పి.అభ్యర్థి అనీల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ అసత్యపు మాటలతో మభ్యపెట్టేవారిని ఎప్పటికీ దూరంగా ఉంచాలని, ఓడించాలని, తమకు మద్దతు తెలపాలని కోరారు. కార్యక్రమంలో క్రైస్తవ మత పెద్దలు, బోధకులు పాల్గొన్నారు.

## ఘనంగా కోదండరామస్వామి దేవాలయ ప్రతిష్ఠ



రొంపిచర్ల, మార్చి 20 ప్రభాతవార్త : మండలంలోని విప్పర్ల పంచాయితీ శివారు గ్రామమైన బెహరావారిపాలెం గ్రామంలో మంగళవారం ఘనంగా కోదండరామస్వామి దేవాలయ ప్రతిష్ఠ మహోత్సవం నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎం.పి.అభ్యర్థి అనీల్‌కుమార్ యాదవ్ ప్రతిష్ఠా మహోత్సవానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. టెంకాయలు కొట్టి గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. గ్రామ పెద్దలు ఈ సందర్భంగా వారికి ఘనంగా స్వాగతం పలికారు. కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రసాద వితరణ, అన్నప్రసాద వితరణ జరిగాయి. గ్రామానికి పెద్ద సంఖ్యలో బంధువులు, భక్తులు తరలివచ్చారు.

## అరవింద్‌బాబుకు సీటు కేటాయించాలని ...

## మార్కెట్‌యార్డుమాజీ ఛైర్మన్ పులిమి రామిరెడ్డి ఆత్మహత్యాయత్నం



నరసరావుపేట, మార్చి 20 ప్రభాతవార్త : మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ పులిమి రామిరెడ్డి ఆత్మహత్యాయత్నం చేశారు. మంగళవారం మండలంలోని పాలపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఒక్కసారిగా ఆయన పురుగుమందు సేవించారు. అప్రమత్తమైన పార్టీ నాయకులు ఆయనను హుటాహుటిన పట్టణంలోని వైద్యశాలకు తరలించారు. తొలుత పులిమి రామిరెడ్డి మాట్లాడుతూ టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ అరవింద్‌బాబుకు నరసరావుపేట టిడిపి టిక్కెట్‌ను కేటాయించాలన్నారు. ప్రజల కోసం గత పదేళ్ళుగా అలుపెరుగని పోరాటం చేస్తున్నారన్నారు. ప్రతి ఒక్క కార్యకర్తకు ఆర్థికంగా ఆయన అండగా నిలిచారన్నారు. ఎం.పి.అభ్యర్థిగా ఉన్న లావు శ్రీకృష్ణదేవరాయలు చేసే కుట్రలను సాగనివ్వబోమన్నారు. కార్యకర్తల కోసం పదేళ్ళుగా కష్టపడుతుంటే రెండు రోజుల క్రితం వచ్చి కార్యకర్తల మనోభావాలకు వ్యతిరేకంగా శ్రీకృష్ణదేవరాయలు మరొక అభ్యర్థిని ఇక్కడకు తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేయడం శోచనీయమన్నారు. అనేక మంది పేదలను ఆదుకున్న అరవింద్‌బాబుకు సీటు ఇవ్వకుంటే ప్రాణత్యాగానికైనా సిద్ధమని పులిమి రామిరెడ్డి అన్నారు. కాగా వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఆయనను డాక్టర్ అరవింద్‌బాబుతో పాటు పలువురు పార్టీ నాయకులు పరామర్శించి ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## 'ఓటర్లకు కానుకలు ఇస్తే చర్యలు'

నరసరావుపేట, మార్చి 20 ప్రభాతవార్త : ఓటర్లకు బహుమతులు ఇస్తే చర్యలు తీసుకుంటామని అసిస్టెంట్ కమిషనర్ డి.హెచ్.మనోరమఅన్నారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం వారు మాట్లాడారు. 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీల అభ్యర్ధులు నిబంధనలు పాటించాలన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే విధంగా బహుమతులు ఇవ్వవద్దన్నారు. తాయిలాలు పంపిణీ చేసే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పల్నాడు జిల్లాలో అభ్యర్థులు ఎవరైనా ఓటర్లకు బహుమతులు ఇస్తే తక్షణమే ఆ సమాచారాన్ని 9154970445 నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని అసిస్టెంట్ కమిషనర్ డి.హెచ్.మనోరమ కోరారు.

## 'ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి'

నరసరావుపేట, మార్చి 20 ప్రభాతవార్త : మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా రైతులు ప్రత్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకొని అధిక లాభాలను సాధించాలని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం అధిపతి డాక్టర్ బి.శ్రీలక్ష్మి సూచించారు. రావిపాడు ఆర్‌బికేలో జిల్లా స్థాయి సమన్వయ సంఘ సమావేశం నిర్వహించారు. డాక్టర్ బి.శ్రీలక్ష్మి మాట్లాడుతూ బెట్టను తట్టుకునే రకాలను ఎంపిక చేసుకోవాలన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి మురళీ మాట్లాడుతూ పెట్టుబడులు తగ్గించుకునే పద్ధతులను అవలంభించాలన్నారు. కార్యక్రమంలో ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ రమణ, డాక్టర్ సుధారాణిలు పత్తి, అపరాలలో పాటించాల్సిన జాగ్రత్తలను తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌సి శివకుమారి, ఏడిఏ మస్తానమ్మ, ఏడిఏ మోహన్, అధికారులు సురేష్, డాక్టర్ జి.రమేష్, ఏఈవో బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## 'వడ్డీ రాయితీని పన్ను చెల్లింపుదారులు వినియోగించుకోవాలి'

నరసరావుపేట టౌన్, మార్చి 20 ప్రభాతవార్త : వడ్డీ రాయితీని పన్ను చెల్లింపుదారులు వినియోగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ సి.రవిచంద్రారెడ్డి కోరారు. కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పురపాలక సంఘ పరిధిలో ఇంటి పన్ను, ఖాళీ స్థలం పన్నులు, నీటి పన్నులు తక్షణమే చెల్లించాలన్నారు. కొంత మంది మొండిబకాయిదారులు చెల్లించడం లేదన్నారు. అధికంగా పన్నులు చెల్లించాల్సిన 25 మందికి లీగల్ నోటీసులు జారీ చేశామన్నారు. వారి ఆస్తులను సైతం జప్తు చేస్తామన్నారు. అపరాధ రుసుం మినహాయింపు పది రోజులు మాత్రమే గడువు ఉన్నందువలన ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కమిషనర్ సి.రవిచంద్రారెడ్డి తెలియజేశారు.

## డాక్టర్ శ్రీనివాసరావుతో 'యరపతినేని' భేటీ



గురజాల, మార్చి 20 ప్రభాతవార్తః టీడీపీ సీనియర్ నేత డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాసరావును బుధవారం పట్టణంలోని ఆయన నివాసంలో టీడీపీ, జనసేన, బీజేపీ గురజాల నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి యరపతినేని శ్రీనివా సరావు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. దీనికి డాక్టర్ శ్రీనివాసరావు సానుకూలంగా స్పందించారు.

## రెడ్డి నగర్‌లో 'ఇంటింటికీ టిడిపి'

నుకొండ, మార్చి20, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని రెడ్డినగర్ నందు ఇంటింటికి టిడిపి ప్రచార కార్యరకమం బుధవారం నిర్వహించారు. జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు తనయుడు యువ నాయకులు గోనుగుంట్ల హరీష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి తెదేపా సూపర్ సిక్స్ పథకాలు గూర్చి వివరించారు.



చంద్రబాబునాయుడు సీఎం అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెదేపాకు ఓటు వేయాలని కోరారు. కార్య క్రమంలో సౌదాగర్ జానీ, వాసిరెడ్డి హనుమంతరావు, కౌన్సిలర్ వాసిరెడ్డి లింగమూర్తి, రామారావు, వెంకట్రావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## దేవస్థాన ప్రతిష్ఠాపనలో పాల్గొన్న జీ.వీ





నూజెండ్ల, మార్చి20, ప్రభాతవార్త: మండలంలోని అప్పాపురం నందు శ్రీ గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి వారి ధ్వజస్తంభ పరివార దేవత ప్రతిష్ట మహోత్సవం ఘనంగా బుధవారం జరిగింది. జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు, మండల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని అప్పాపురం నందు శ్రీ గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి వారి ధ్వజస్తంభ పరివార దేవత ప్రతిష్ట మహోత్సవం ఘనంగా బుధవారం జరిగింది. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, నియోజకవర్గ, మండల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## నాగవాణికి ఉత్తమ మహిళా సేవా పురస్కారం అందజేత



పట్టణానికి చెందిన అభిల్ కలాం థెరిస్సా సేవా సొసైటీ వ్యవస్థాపకులు చందోలు నాగవాణికి రాణి రుద్రమ దేవి జాతీయ ఉత్తమ మహిళా సేవా పురస్కారం లభించింది. రవీ oద్రభారతి హైదరాబాద్ ఆడిటోరియంలో జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో ఈ మేరకు నాగవాణిని మిస్ ప్లానెట్, మిస్ ఏషియన్ ఇంటర్నేషనల్ రష్మీ ఠాకూర్ చేతుల మీదుగా ఘనంగా సత్కరించినట్లు తెలిపారు.

## అంజిరెడ్డి హాస్పిటల్‌లో గుండె వైద్య శిబిరం

మాచర్ల, మార్చి 20 ప్రభాతవార్తః పట్టణంలోని రామాటాకీస్‌లైన్‌లో గల డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్‌లో మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యాన ఉచిత గుండె వైద్య శిబిరం



నిర్వహించారు. కార్డియాలజిస్ట్ డాక్టర్ కోట శబరి గిరీష్ శిబిరానికి వచ్చిన రోగులకు పలు సలహాలు, సూచనలు చేశారు. సుమారు 200 మందికి పైగా ఈసీజీ, ఏకో పరీక్షలు జరిపారు. ప్రతి రెండో, నాలుగవ బుధవారం ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు చెప్పారు. ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ కమిషనర్ వెంకటదాసు రోగులకు ఉచితంగా మందులను అందించారు. ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఎండీ డాక్టర్ లోకిరెడ్డి కోరారు.

## బీసీల అభివృద్ధికి కృషి చేస్తా: మల్లికార్జునయాదవ్

మాచర్ల, మార్చి 20 ప్రభాతవార్తః నియోజకవర్గంలో బీసీల అభివృద్ధికి కృషి చేస్తానని మల్లికార్జున యాదవ్ అన్నారు. ఈయన వైసీపీ బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షునిగా నూతనంగా నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందుకున్నారు. బీసీలు ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి చొరవ చూపుతునని మల్లికార్జున యాదవ్ అన్నారు.

## నాగేశ్వరరావు మృతి పార్టీకి తీరనిలోటు : బ్రహ్మారెడ్డి

మాచర్ల, మార్చి 20 ప్రభాతవార్తః టీడీపీ సీనియర్ నేత, నాయీ బ్రాహ్మణ ఫెడరేషన్ రాష్ట్ర మాజీ ఛైర్మన్ గుంటుపల్లి నాగేశ్వరరావు మృతి పార్టీకి తీరనిలోటని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. నాగేశ్వరరావు అనారోగ్య కారణాలతో మృతిచెందగా విషయం తెలుసుకున్న బ్రహ్మారెడ్డి దాచేపల్లి నాగేశ్వరరావు గృహానికి చేరుకున్నారు. నాగేశ్వరరావు భౌతికకాయం వద్ద నివాళులర్పించారు. పార్టీకి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం మృతుని కుటుంబసభ్యులను పరామర్శించారు.


## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన రిటర్నింగ్ అధికారి శ్యాంప్రసాద్



మాచర్ల, మార్చి 20 ప్రభాతవార్తః రెంటచింతల మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను బుధవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్యాంప్రసాద్ పరిశీలించారు. ఓటర్లకు అవసరమైన మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. పలు కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్ సరఫరా, కిటికీలు లేకపోవడం వంటివి గమనించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పటిష్టంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## దేవతామూర్తుల విగ్రహాలప్రతిష్ఠాపన

గురజాల, మార్చి 20 ప్రభాతవార్తః పట్టణంలోని శ్రీరాంపురంలో నూతనంగా నిర్మించిన ఆలయాల్లో బుధవారం శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, కనకదుర్గమ్మ అమ్మవారి విగ్రహాలను ప్రతిష్టించారు. ఈ సందర్భంగా శాంతి హోమం పూర్ణాహుతి మహోత్సవాలు జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పోతులూరి మల్లికార్జున, రావుట్ల శంకరశాస్త్రిలు పూజా కార్యక్రమాలను పర్యవేక్షించారు. మహా అన్నదానం జరిపారు. అలాగే మండలంలోని పల్లెగుంతలో శ్రీలక్ష్మీ గణపతి విగ్రహ ప్రతిష్ట గావించారు. యరపతినేని రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## పేదలను ధనికులుగా చేయడమే

## 'సూపర్ 6' లక్ష్యం: 'యరపతినేని'

గురజాల, మార్చి 20 ప్రభాతవార్తః రాష్ట్రంలోని పేదలను ధనికులుగా తీర్చిదిద్దేందుకు టీడీపీ అధినేత సూపర్ 6 పథకాలను రూపొందించారని టీడీపీ, జనసేన, బీజేపీ గురజాల నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పట్టణంలోని 8, 9 వార్డుల్లో నిర్వహించిన శంఖారావం సూపర్ 6 కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి సూపర్ 6 పథకాలను వివరించారు. యరపతినేని మాట్లాడుతూ అధికారంలోకి చంద్రబాబు ఎటువంటి వివక్ష లేకుండా సూపర్ 6 పథకాలను అమలు చేస్తారన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. రాష్ట్రాభివృద్ధికి ప్రతి ఒకనకరూ పాటుపడాలన్నారు. సూపర్ 6 పథకాలైన యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు, నెలకు రూ. 3 వేల నిరుద్యోగ భృతి, స్కూల్‌కు వెళ్లే ప్రతి విద్యార్థికి రూ. 15 వేలు, ప్రతి రైతుకు యేటా రూ. 20 వేల ఆర్థికసాయం, ప్రతి ఇంటికి యేడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, ప్రతి మహిళకు నెలకు రూ. 1500, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై వివరించి చైతన్యం తీసుకొచ్చారు. టీడీపీ మండల కన్వీనర్ జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు అడపా శ్రీనివాసరావు, కౌన్సిలర్ బుల్లయ్య, కొట్టే శ్రీనివాసరావు, పోటు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 48 గంటల్లో అనుమతులు మంజూరు చేస్తాం

పొన్నూరు, మార్చి 20,ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులకు అవసరమైన అనుమతులను దరఖాస్తు చేసుకొన్న 48గంటల్లో పరిశీలించి అనుమతులను మంజూరు చేస్తామని నియోజకవర్గ ఎన్నికల(రిటర్నింగ్) అధికారి అనంత లక్ష్మీకుమారి చెప్పారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో బుధవారం వివిధ రాజకీయ పార్టీల నాయకులతో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. రాజకీయ పార్టీల నాయకులు అనుమతుల కోసం కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఎన్నికల కమిషన్ సువిధ యాప్‌ను పొందుపరిచిందని, అవరమైన అనుమతుల కోసం దరఖాస్తు చేసే సందర్భంలోనే అవసరమైన పత్రాలను కూడా దరఖాస్తుతోపాటు పొందుపరచాలన్నారు. సమావేశంలో పొన్నూరు, చేబ్రోలు, పెదకాకాని తహశీల్దార్లు రసపుత్ర సూర్యనారాయణ సింగ్, బి.రమాదేవి, రత్నం, మునిసిపల్ కమిషనర్ సీఎంఎ నయీం అహ్మద్,రూరల్ సిఐ యాదల కోటేశ్వరరావు, సెబ్ సిఐ సుకన్య, రాజకీయ పార్టీల నాయకులు వట్టికూటి లీలాప్రసాద్, బొద్దులూరి రంగారావు, లక్ష్మీనారాయణచౌదరి, మాదల వెంకటేశ్వరరావు, ములుకుదుటి రఘురాం విద్యాసాగర్, అంబటి మురళీ, రుద్రపాటి ఆదిశేషు, కలపాల శ్రీనివాసరావు, చిలకపాటి లక్ష్మణరామాచార్యులు యాతాటి కిషోర్, తదితరులున్నారు.

## ఎన్నికల్లో బూత్ కమిటీ సభ్యులదే ప్రధాన భూమిక

పొన్నూరు, మార్చి 20,ప్రభాతవార్త: ఎన్నికల్లో బూత్ కమిటీ సభ్యులదే ప్రధాన భూమిక అని, ప్రతిబూత్‌కు సంబంధించిన సమాచారం ఆయా కమిటీ సభ్యుల వద్ద ఉండాలని వైకాపా నియోజకవర్గ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం బూత్ కమిటి సభ్యులతో జరిగిన సమావేశం లో ఆయన మాట్లాడారు.



సమావేశానికి అనుకున్న రీతిలో సభ్యులు హాజరుకా కపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. బూత్ కమిటి సభ్యులు పూర్తిస్థాయిలో హాజరుకాకపోవడానికి నాయకత్వ లోపమే కారణమని తాను భావిస్తున్నానని చెప్పారు. గతంలో ఏ విధంగా బూత్ కమిటీ సభ్యులను నియామకం చేశారో తెలియదు కానీ బూత్ కమిటీలో కొంత మంది టిడిపికి చెందినవారు కూడా ఉన్నారని, త్వరలో బూత్ కమిటీలను ప్రక్షాళన చేస్తానని చెప్పారు. సమావేశంలో నాయకులు,కార్యకర్తలు, వివిధ పదవులు పొందిన నాయకులు పాల్గొన్నారు.

**నరేంద్రకుమార్‌కు నామినేషన్ వేసే అర్హత లేదు: అంబటి**

మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌కు నామినేషన్ వేసే అర్హత కూడా లేదు. ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఉండి నియోజకవర్గ ప్రజలకు ఏమి చేశారో చెప్పాలన్నారు. సొంత డబ్బులతో ఒక్క సేవా కార్యక్రమమైని చేశాడా?అని ప్రశ్నించారు. సంగం డెయిరీని కూడా అక్రమ మార్గంలో తమ గుప్పెట్లో పెట్టుకున్నారు. సంగం డెయిరీకి 180రోజుల పాలు పోస్తేనే సభ్యత్వం వస్తుందని, సభ్యత్వం ఉన్న వ్యక్తులే సంగం డెయిరీలో ఛైర్మన్లుగా, సభ్యులుగా ఉండాలన్నారు. నరేంద్రకుమార్ ఒక్క పైసా కూడా సంగం డెయిరీలో పెట్టుబడి పెట్టకుండా సంగం డెయిరీని అనుభవిస్తున్నాడన్నారు.

## ఆపదలో ఉన్నవారిని ఆదుకొంటాం

పొన్నూరు, మార్చి 20,ప్రభాతవార్త: సేవ, స్నేహం అనే నినాదంతో ఏర్పాటైన లయనిజం ద్వారా ఆపదలో వున్నవారికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని లయన్ స్వర్ణపురి మహిళా అధ్యక్షురాలు మన్నవ అనసూయాదేవి అన్నారు. పట్టణానికి చెందిన జి.భూలక్ష్మి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు.



వైద్యానికి అయ్యే ఖర్చును భరించే స్తోమత ఆమెకు లేకపోవడంతో బాధితురాలు లయన్స్ స్వర్ణపురి మహిళా క్లబ్‌ను ఆశ్రయించింది. స్పందించిన స్వర్ణపురి మహిళలు రూ.7వేలు, వనితా నికేతన్ తరపున మరో రూ.3వేలు మొత్తం పదివేల రూపాయలను భూలక్ష్మికి అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పరవారం రంగవల్లి, బి.శబలాదేవి,గారా కృష్ణకుమారి,పరాశరం శేషుకుమారి, కొటగిర్ల విజయలక్ష్మి తదితరులున్నారు.

## కలిసి పనిచేద్దాం జగనన్నను గెలిపించుకొందాం

పొన్నూరు, మార్చి 20,ప్రభాతవార్త: కలిసి పనిచేద్దాం...జగనన్న గెలిపించుకొందామని అసెంబ్లీ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ బీసి నాయకుడు కొండిబోయిన బ్రహ్మయ్యను కోరారు. కొండిబోయిన బ్రహ్మయ్య వైకాపా నాయకుడిగా పనిచేస్తూ ఉన్నారు. అయితే గత ఐదేళ్ళ నుంచి ఎమ్మెల్యే రోశయ్యతో వచ్చిన చిన్న విబేధాల కారణంగా పార్టీకి దూరంగా ఉంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న అంబటి మురళీకృష్ణ బ్రహ్మయ్య ఇంటికి వెళ్ళి గతంలో ఏం జరిగిందో నాకు తెలియదు...ప్రస్తుతం జగనన్న తనను నియమించారు. మీరు వచ్చి పనిచేస్తే కలిసి పనిచేసి లక్ష్యాన్ని చేరుకుంటామని కోరారు. తాను పార్టీలో వున్న ప్రతి కార్యకర్తకు, నాయకుడికి ప్రాధాన్యత కల్పిస్తానని హామీ ఇచ్చారు. సహకరించాలని అంబటి కోరారు. అంబటి వెంట మునిసిపల్ మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బోయిన శివనాగరాజు, మైనార్టీ నాయకుడు షేక్ నాజర్ తదితరులున్నారు.

## ఇంజనీరింగ్ కళాశాలను పరిశీలించిన ఎస్పీ తుషార్ డూడి

పొన్నూరు, మార్చి 20,ప్రభాతవార్త: మండల పరిధిలోని చింతలపూడి ఇంజనీరింగ్ కళాశాలను జిల్లా ఎస్పీ తుషార్ డూడి బుధవారం పరిశీలించారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలకు



విఘాతం కలగకుండా, అందుకు సంబంధించిన పోలీస్ ఫోర్స్‌ను మోహరింపచేసేందుకు వచ్చిన కేంద్ర బలగాలకు విడిది ఏర్పాట్ల కోసం కళాశాలను పరిశీలించినట్లు చెప్పారు. ఇంజనీరింగ్ కళాశాల అయితే విశాలంగా, అన్ని వసతులు ఉంటాయని, బలగాలకు సౌకర్యంగా ఉండేందుకు ఉపయుక్తంగా ఉంటుందని ఎంపిక చేసినట్లు తెలిసింది. ఇంకేమైనా మౌళిక వసతులు అవసరమైతే చేయించాలని రూరల్ సిఐ కోటేశ్వరరావు, ఎస్సై బండ్ల భార్గవ్‌లను ఆదేశించారు.



## వైసిపిలో చేరిన యువత

తెనాలి, మార్చి 20, ప్రభాత వార్త : పట్టణంలోని 15,12 వార్డుల పరిధిలో గుంటూరు కోటేశ్వరరావు, కర్రా యశోధల ఆధ్వర్యంలో కాపు సామాజిక వర్గానికి చెందిన ది.తెనాలి తాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు దొడ్డెంపూడి నాగరాజు, మైలా నాగరాజుల ఆధ్వర్యంలో వారి మిత్ర బృందం 70మంది బుధవారం జనసేన నుండి వైసిపి పార్టీలో చేరారు. వీరికి స్థానిక ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అధికార పార్టీ అందిస్తున్న సంక్షేమ సేవా కార్యక్రమాల పట్ల ఆకర్షితులై జనసేన నుండి వైసిపిలోకి చేరుతున్నట్లు పార్టీలో చేరిన వారు ప్రకటించారు.

## 108 అంబులెన్సులో సుఖ ప్రసవం తల్లి బిడ్డ క్షేమం

కొల్లూరు, మార్చి 20, ప్రభాత వార్త : మండల పరిధిలోని కిష్కిందపాలెం గ్రామం నుండి జి.కీర్తి అనే మహిళ బుథవారం 4.30గంటల సమయంలో ప్రసవ వేదనతో బాధపడుతూ ఉంటే ఆశా వర్కర్ కమలమ్మ 108కు సమాచారం అందించారు.



సమాచారం అందుకున్న సిబ్బంది త్వరిత గతిన సంఘటనా స్థలానికి చేరుకొని కీర్తి అనే మహిళను అంబులెన్సులో ఎక్కించుకుని తెనాలి గవర్నమెంట్ హాస్పటల్‌కి బయలుదేరారు. మార్గమధ్యమున కొల్లూరు గ్రామం దగ్గరకు రాగానే పురిటినొప్పులు ఎక్కువ అవ్వడంతో సుజాత అంబులెన్సును పక్కన ఉంచమని, ఆశా వర్కర్‌సహాయంతో సుఖ ప్రసవం చేయగా పండంటి మగ బిడ్డకు జన్మనించింది. తల్లి, బిడ్డను దగ్గరలో ఉన్న కొల్లూరు గవర్నమెంట్ హాస్పటల్‌కి తీసుకువెళ్ళారు. తల్లి, బిక్ష క్షేమంగా ఉన్నారు. ఈ సమాచారం తెలుసుకున్న జిల్లా మేనేజర్ బాలకృష్ణ, 108 సిబ్బందిని అభినందించారు.

## తక్కువ ధరకు అమ్ముకోవద్దు: ఎఓ లోకేశ్వరి

అమృతలూరు, మార్చి 20, ప్రభాత వార్త: రైతులు కష్టపడి పండించిన అపరాల పంటలు పెసర, మినుము దిగుబడులను బయట మార్కెట్‌లో తక్కువ ధరకు అమ్ముకోవద్దని ఎఓ వి.లోకేశ్వరి



తెలిపారు. మండలంలో రబీ సాగు పెసర, మినుము పంట కోత, నూర్పిడి పనులు ముమ్మరంగా సాగుతున్నాయని తెలిపారు. పంటల దిగుబడి రైతులు ఆశించిన స్థాయిలో ఉందని తెలిపారు. ప్రభుత్వం ఈ సంవత్సరం మినుములకు క్వింటాకు రూ.6,950లు, పెసర క్వింటాకు రూ.8,558లు మద్దతు ధర ప్రకటించిందని తెలిపారు. రైతులు గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల్లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని, బయట మార్కెట్ కంటే ప్రభుత్వ మద్దతు ధర ఎక్కువగా ఉంటే మార్క్‌ఫెడ్ ద్వారా మినుము, పెసర పంటలను రైతు భరోసా కేంద్రాల్లో అమ్ముకోవాలని సూచించారు. బయట మార్కెట్‌లో తక్కువ ధరకు పంటలను అమ్ముకొని రైతులు నష్టపోవద్దని సలహా ఇచ్చారు.

# బాపట్ల జిల్లా వార్త



## 'ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులపై ఎలాంటి దరఖాస్తులు స్వీకరించేది లేదు'

బాపట్ల,మార్చి20,ప్రభాతవార్త: ఓటర్ల జాబితాలో మార్పులు ,చేర్పులు పై ఎటువంటి దరఖాస్తులు స్వీకరించేది లేదని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష తెలిపారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం గుర్తింపు పొందిన రాజకీయపార్టీల నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున ఫారం 6 దరఖాస్తులుమాత్రమే స్వీకరిస్తామన్నారు.18 సంవత్సరాలు నిండిన యువతి,యువకులకు ఓటు హాక్కు కల్పించడానికి మాత్రమే దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు,ప్రాంగణాలలో రాజకీయ పార్టీల ప్రచారం ఉండరాదన్నారు. హోర్డింగ్,ప్రచార బోర్డులు, గోడపత్రాల ద్వారా ప్రచారం చేయరాదన్నారు. మున్సిపాలిటిలలో హోర్డింగ్‌ల ద్వారా రాజకీయ పార్టీ ప్రచారానికి అనుమతులు లేవన్నారు. కేవలం జాతీయ రహదారుల వెంట హోర్డింగ్‌లతో ప్రచారం చేసుకోవచ్చునన్నారు. ఆర్‌వోలకు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు.అన్ని రాజకీయ పార్టీలకు సమానంగా అనుమతులు ఇవ్వడం జరగుతుందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున రూ.50వేలకు మించి నగదు వెంట తీసుకువెళ్ళరాదని స్పష్టం చేశారు.ధ్రువీకరణ పత్రాలు లేకుండా రూ.50వేలకు మించి నగదు ఉంటే సీజ్ చేస్తామని ఆయన తెలిపారు. పార్లమెంట్,శాసన సభ ఎన్నికల కోసం ఓటర్ల జాబితా సిద్ధమవుతుందన్నారు. గత ఏడాది ఏప్రిల్ ఒకటి నుంచి నేటి వరకు ఓటర్ల జాబితా సవరణ కొరకు 2,22,48 దరఖాస్తులు వచ్చాయన్నారు. 1,82,400 దరఖాస్తులను ఇప్పటివరకు పరిష్కరించామన్నారు.36555 దరఖాస్తులను తిరస్కరించామన్నారు. మిగిలిన 3453 దరఖాస్తులు పెండ్డింగ్‌లో ఉన్నాయన్నారు.మే నెలలో జరుగనున్న ఎన్నికలకు యంత్రాంగం సంసిద్ధమవుతోందన్నారు.ఈ సమావేశంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్య, వివిధపార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## 'పూర్వవిద్యార్థుల స్పందన అపూర్వం'

బాపట్ల,మార్చి20,ప్రభాతవార్త: ఈ అలమ్ని హాస్ నిర్మాణంలో పూర్వ విద్యార్థుల స్పందన అపూర్వమని బాపట్ల వ్యవసాయకళాశాల అసోసియేట్ డీన్ వి.శ్రీనివాసరావు అన్నారు. స్థానిక వ్యవసాయ కళాశాలలో బుధవారం నిర్వహించిన పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థుల గృహనిర్మాణానికి 1967 71 బ్యాచ్ విద్యార్థులు రూ.10లక్షల41వేల116 రూపాయల విరాళాల నగదు చెక్కును అసోసియేట్‌డీన్ శ్రీనివాసరావుకు అందించారు.ఈ సందర్భంగా ఆసోసియేట్ డీన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ బాపట్ల వ్యవసాయ కళాశాలలో పూర్వ విద్యార్థు ఆర్థిక సమాకారంతో అలమ్ని ఆగ్రికల్చరల్ గ్రాడ్యుయేట్స్ ట్రస్ట్ ఫర్ కాలేజ్ డెవలప్ మెంట్ అధ్వరనయంలో నూతనంగా పూర్వ విద్యార్థుల విశ్రాంతి గృహాన్ని నిర్మిస్తున్నామన్నారు. దానికి గానూ పూర్వ విద్యార్థులు 1967 71 బ్యాచ్ కు చెందిన విద్యార్థులు రూ.10లక్షల నగదు ను విరాళంగా అందించి కళాశాల పట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ విశ్రాంత గృహం కింద అంతస్తు పూర్తికాబడి ఫిబ్రవరి 11వ తేదిన ప్రారంబించబడిందన్నారు. మొదటి అంతస్తుకు చెందిన 12 గదులు కూడా జూన్ నెల నాటికి పూర్తి కాబడతాయన్నారు. భవన నిర్మాణం శరవేగంగా జరుగుతుందన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు డీన్ శ్రీనివాసరావును ప్రత్యేకంగా అభినందించారు.

## అగ్ని బాధిత కుటుంబాలకు 'వేగేశన' చేయూత

బాపట్ల,మార్చి20,ప్రభాతవార్త: బాదితులకు తాము ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని టిడిపి.బిజెపి.జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్ది వేగేశన నరేంద్రవర్మ అన్నారు. మండల పరిదిలో ని మర్రుప్రోలువారిపాలెంలో ఆగ్ని ప్రమాదానికి గురైన గృహాన్ని బుదవారం వేగేశన నరేంద్రవర్మ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిదిలో ని మర్రుప్రోలువారిపాలెం



కు చెందిన మున్నం చిన్న కొండలురెడ్డి గృహం ప్రమాదవశాత్తు ఆగ్ని ప్రమాదానికి గురైందన్నారు. విషయాన్ని తెలుసుకుని వెంటనే ఆగ్ని ప్రమాద బాదితులను పరామర్శించామన్నారు.వారికి ధైర్యం చెప్పి వారికి అండగా నిలిచామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా వైకాపా ముస్లిం మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శిగా షేక్ ఛాన్‌బాషా



తెనాలి, మార్చి 20, ప్రభాత వార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహ నరెడ్డి ఆశీస్సులతో తెనాలి పట్టణంలోని 5వ వార్డుకు చెందిన షేక్ ఛాన్‌బాషా గుంటూరు జిల్లా వైఎస్ఆర్‌సిపి ముస్లిం, మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భాన్ని పురస్కరించుకుని బుధవారం ఛాన్‌బాషా మిత్ర బృందం ఎమ్మెల్యే శివకుమార్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకుని ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా శివకుమార్‌ను గజమాలతో సత్కరించారు.

## శివాజీచౌక్‌లో పేదలకు అన్నదానం

తెనాలి, మార్చి 20, ప్రభాత వార్త : కాళీమాత దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో శివాజీచౌక్‌లో బుధవారం పరుచూరి అబిజిత్ జ్ఞాపకార్థం పేదలకు అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు. కాళీమాత



దేవస్థానం కమిటీ ముఖ్యులు గుమ్మడి రమేష్ ఆధ్వర్యంలో అన్నదాన సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఇటీవల అమెరికాలో చోటు చేసుకున్న కాల్పుల్లో మృత్యువాత పడిన బుర్రిపాలెం గ్రామానికి చెందిన అభిజిత్‌ను స్మరించుకుంటూ కుటుంబ సభ్యులు పేదలకు అన్నదాన సేవలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యర్రా శ్రీనివాసరావు, కనకమేడల మురళీకృష్ణ, కందేటి సీతారామయ్య, శ్రీలక్ష్మీ, చక్రధర్, మహీదర్, అబిజిత్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేది ఓటు: కమీషనర్ శేషన్న

తెనాలి, మార్చి 20, ప్రభాత వార్త : ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం, పౌరులకు కల్పించిన ఓటు హక్కు ద్వారానే ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రాధాన్యత చేకూరుతుందని ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ బి.శేషన్న అన్నారు. బుధవారం తెనాలి పురపాలక సంఘ సిబ్బంది పట్టణ పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో ఓటు హక్కు అవగాహన ర్యాలీని నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం నుండి శివాజీచౌక్ వరకు నిర్వహించిన ప్రదర్శనలో ప్రజలకు ఓటు హక్కు ప్రాముఖ్యతపై అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శేషన్న మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఓటు పునాది అని ఓటు అనే రెండు అక్షరాల పథం దేశ భవిష్యత్‌ను మార్చేస్తుందని అన్నారు. కులం, మతం, ప్రాంతం లింగ జాతి బాషా బేదాలు లేకుండా దేశంలో నివశించే 18సంవత్సరాలు నిండిన పౌరులందరికి భారత రాజ్యాంగం ఓటు హక్కును కల్పించిందని అన్నారు. ఓటును సద్వినియోగం చేసుకోవడం పౌరుల బాధ్యత అని, నిర్భయంగా నచ్చిన వారికి ఓటు వేసుకునే అవకాశం రాజ్యాంగం పౌరులకు కల్పించిందన్నారు. పట్టణ ఒన్‌టౌన్ సిఐ దశరథరామయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మన దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను స్వేచ్ఛాయుత, నిష్పక్షతపాతంగా ప్రశాంత ఎన్నికలు ప్రభావాన్ని నిలబెడతామని జాతిమత, కుల బేదాలు లేకుండా ఎటువంటి ఒత్తిళ్ళకు ప్రభావితం కాకుండా ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ రామచంద్రరావు, మెప్మా ఆర్‌పిలు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ పరీక్షా కేంద్రాల్లో ఎస్పీ ఆకస్మిక తనిఖీ

బాపట్ల,మార్చి20,ప్రభాతవార్త: జిల్లాలో 10 వ తరగతి పరిక్షలు జరుగుతున్న పరీక్షా కేంద్రాల వద్ద పటిషటమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరగిందని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.పట్టణంలో పదిపరిక్షలు జరుగుతున్న మున్సిపల్ ఉన్నత పాఠశాల,బాలికల ఉన్నత పాఠశాల,లిటిల్ ఏంజల్స్ హైస్కూల్ ను ప్రత్యక్షంగా ను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ బుధవారం ప్రత్యక్షంగా సందర్శించి పరీక్షా కేంద్రాల వద్ద భద్రతాఏర్పాట్లను పరిశీలించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొతం 108 సెంటర్లలో 10వ తరగతి పరీక్షలు



జరుగుతున్నాయన్నారు. పరిక్ష కేంద్రాల వద్దపరిక్షలు ప్రశాంతమైన వాతావరణంలో జరగడానికి ప్రతి సెంటర్‌లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశామన్నారు. ఫ్లయింగ్ స్వాడ్ల్ ఏర్పాటు చేశామని ఏదైనా అవాంచనీయ సంఘటసన జరిగిన వెంటనే అ పరిక్షా కేంద్రానికి చేరుకునే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. పరీక్ష పేపర్లు స్టేషన్ నుంచి బయలుదేరి పరిక్ష కేంద్రాల వద్దకు చేరే వరకు జవాబు పత్రాలు పరిక్ష కేంద్రాల నుంచి పోస్ట్ ఆఫీస్‌కు చేరే వరకు కావల్సిన అన్ని జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే ఉపాధ్యాయులు,సహాయక సిబ్బంది వారి మొబైల్‌ఫోన్‌లను పరిక్షా కేంద్రాల వద్దకు తీసుకురాకూడదన్నారు. మొబైల్ ఫోన్‌లను పరిక్షా సమయానికి ముందుగానే భద్రంగా డిపాజిట్ చేయించాల్సిన బాధ్యత చీఫ్ ఇన్విజిలేటర్లదేనన్నారు. పరిక్షా కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహిసునతన్న పోలీస్ సిబ్బంది అలసత్వం వహించడకుండా విధులు నిర్వహించాలని ఏదైనా అవాంచనీయ సంఘటనలు జరిగితే వారిపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పీ మురళీకృష్ణ,ఎస్‌బి ఇన్స్‌పెక్టర్ మల్లిఖార్జునరావు,బాపట్ల పట్టణ సిఐ శ్రీనివాసరావు,తదితరులు పాల్గొనా న్నరు.

## అవినీతి జగన్‌పై ప్రజాసైనికుల యుద్ధం

రేపల్లె, మార్చి 20, ప్రభాతవార్త : అవినీతి జగన్ పాలనపై ప్రజాసైనికుల యుద్ధం చేసేలా ప్రజాగళం సభ విజయవంతమైందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్థానిక శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల చిలకలూరిపేటలో జరిగిన



ప్రజాగళం సభకు వచ్చిన జనసందోహాన్ని చూస్తే ప్రభుత్వంపై ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతుందన్నారు. అరాచక జగన్‌మోహన్ రెడ్డి పాలనపై యుద్ధం చేయటానికి వచ్చిన అఖండ సైనికులవలె ప్రజలు తరలివచ్చారు. ఐదు సంవత్సరాల పాలనలో ప్రజలు ఎంతో విసుగుచెందారని, ఎంతో అణచివేతకు గురయ్యారన్నారు. అన్ని వర్గాల ప్రజల్లో తిరుగుబాటు వస్తుందటానికి ప్రజాగళం సభకు పోటెత్తిన జనమే నిదర్శనమన్నారు. టిడిపి,జనసేన–బిజెపి పార్టీలకు చెందిన అనేకమంది ప్రజలు స్వచ్ఛంధంగా తరలిరావటంతో సభ విజయవంతమైందన్నారు. రాజధాని రైతుల కంటతడి, ఇసుక దొరకక కార్మికులు ఎదుర్కొంటున్న ఆకలి కష్టాలు, బడుగు, బలహీన వర్గాల హత్యలు, మద్యం త్రాగి కిడ్నీలు, లివర్లు పాడై ప్రాణాలు కోల్పోయిన అనేకమంది బాధిత కుటుంబాల కష్టాలు జగన్‌మాఫియా చేతిలో బలైన ప్రజల కన్నీటి గాధలు వినించటానికి ప్రజాగళానికి ప్రజలు పోటెత్తారన్నారు. పోలీసుల వైఫల్యంతో రహదారిపై ఇరుప్రక్కల 15 కి.మీటర్ల వరకు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడిందన్నారు. ప్రజాగళం సభకు చాలా కాలం తర్వాత లారీలు, ట్రాక్టర్లలో జనం వచ్చారన్నారు. యువగళం, ప్రజాగళం సబలకు ప్రజలు స్వచ్ఛంధంగా తరలివచ్చారాన్నరు. ప్రజాసంక్షేమం కోసం రాష్ట్రంలో టిడిపి–జనసేన, బిజెపిలు పొత్తులు పెట్టుకున్నాయని వివరించారు. 30 సంవత్సరాల పాటు రాజకీయాలకు దూరంగా ఉన్న వ్యక్తి తర్వాత గెలిచేనాయకుడు పొత్తులపై మాట్లాడటం సిగ్గుచేటని అంబటిరాంబాబుపై చురకలు అంటించారు.స్వార్థ రాజకీయాలతో ప్రజలను తప్పుద్రోవ పట్టించాలని చూడటం అవివేకమన్నారు. వాలంటీర్లు, ప్రజాహితం కోసం పనిచేయాలి కాని పార్టీలకోసం కాదని చెప్పారు. పోలీసులు చట్టపరంగా నిర్వహించాల్సిన విధులను సక్రమంగా నిర్వహించలేదనా న్నరు. ఎన్నికల కమీషన్ సూచనల మేరకు అధికారులు పనిచేయాలన్నారు. ప్రజాహితం కోసం పాటుపడుతున్న చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి అభ్యర్థులను గెలిపించి సైకో పాలనను తుదిముట్టించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, కార్యనిర్వహక కార్యదర్శి పంతానిమురళీధర్‌రావు, టిడిపి రైతు నాయకులు మేకా శివరామకృష్ణ, ధర్మతేజ, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆలయ పునర్నిర్మాణం

రేపల్లె, మార్చి 20, ప్రభాతవార్త : పాతపట్నంలో వేంచేసియున్న శ్రీవాసవీకన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయం పునర్నిర్మాణ కార్యక్రమం శరవేగంగా జరిగింది. బుధవారం దేవాలయం ముందు ధ్వజస్తంభం పున:ప్రతిష్టా కార్యక్రమం వేదపండితుల ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది.



ముఖ్య అతిథిగా రేపల్లె వైసిపి నియోజకవర్గ ఇన్‌చార్జి ఈవూరి గణేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణమున్సిపల్ వైస్ చైర్మన్ టికెవి గుప్తా మాట్లాడుతూ ప్రధానరహదారి విస్తరణలో భాగంగా శ్రీవాసవీకన్యకాపరమేశ్వరి అమ్మవారిదేవాలయం ముందుభాగం కొంత తొలగించటం జరిగిందన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టామంగా, పట్టణ వైసిపి కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ తూనుగుంట్ల పాండురంగారావు, వైస్‌ఆర్‌సిపి బపట్ల జిల్లా లీగల్‌సెల్ అధ్యక్షులు అల్లంశెట్టి శ్రీనివాసరావు, ఆర్యవైశ్యసభ్యులు, కౌన్సిలరుప్ల పాల్గొన్నారు.

## కొల్లిపరలో కనులపండువగా స్వామి వారి గ్రామోత్సవం

కొల్లిపర,మార్చి 20 ప్రభాతవార్త: మండల కేంద్రం కొల్లిపర శ్రీదేవి భూదేవి సమేత శ్రీజనార్ధనస్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవములలో భాగ ంగా బుధవారం స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు పరాశరం జగన్నాధాచార్యులు ప్రత్యేక పూజలు చేసారు.ఉదయం 7 గంటలకు స్వామి వార్లకు నిత్యహోమము,బలిహరణ వంటి కార్యక్రమాలు కన్నుల పండువగా నిర్వహించారు.అనంతరం స్వామి వార్లను గరుడవాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు.రాత్రి 7 గంటలకు పూర్ణాహుతి,ధ్వజారోహణ వంటి కార్యక్రమాలు నిర్వహించారు.భక్తులు ఈ కార్యక్రమాలు చూసేందుకు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.తరువాత భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయటం జరిగింది.భజన సమాజం వారు ఆలయంలో రాత్రి పొద్దుపోయే వరకు భజనలు చేసారు.ఆలయం విద్యుత్‌ధీపాలతో దగదగ మెరిసింది.కార్యక్రమంలో అర్చకులు పరాశరం రామాచార్యులు,పోగుల రామలింగేశ్వశర్మ,చిలుకూరు వెంకటేశ్వరశర్మ,కలువకొల్లు వీరభద్రయ్య,భక్తులు పాల్గొన్నారు.

## గెలిపిస్తే..ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తా: మనోహర్

కొల్లిపర,మార్చి 20 ప్రభాతవార్త: తనను గెలిపిస్తే..ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని తెనాలి జనసేన,టీడీపీ,బీజెపీ కూటమి అభ్యర్థి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.బుధవారం మండల పరిధిలోని వల్లభాపురం,మున్నంగి,పిడపర్రు,కొల్లిపర గ్రామాల్లో పర్యటించి టీడీపీ నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ తాను స్పీకర్‌గా పనిచేసిన కాలంలో పల్లెల్లో పల్లె నిద్ర కార్యక్రమం చేపట్టి అధికారులను రప్పించి ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించామన్నారు.జనసేన,టీడీపీ,బిజెపీ కూటమి ప్రభుత్వంలో ప్రతి కుటుంబాన్ని ఆదుకునే పాలన తెస్తామన్నారు.నాడు కొల్లిపర మండలం ఉమ్మడి గుంటూరు జిల్లాలోనే అభివృద్ధిలో నంబర్‌వన్ స్థానంలో ఉందన్నారు.జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక తెనాలి నియోజకవర్గంలో 6 గురు కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే జనసేన పార్టీ నుండి ఆ కుటుంబాలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేసి ఆదుకున్నామన్నారుతెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి,టీడీపీ మండల అద్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి,జనసేన మండల అద్యక్షుడు యర్రు వెంకయ్యానాయుడు,టీడీపీ సీనియర్ నాయకుడు ఘట్టమనేని రామకృష్ణ,నాయకులు గుదిబండి గోవర్ధన రెడ్డి,భీమవరపు లంక కోటిరెడ్డి,భీమవరపు కిషోర్‌రెడ్డి,టీడీపీ,జనసేన,బీజేపీ ,కార్యకర్తలు పాల్గొన్నారు.

వార్త గురువారం 21, మార్చి 2024

# మోహన్‌బాబు బర్త్‌డే సందర్భంగా 'కన్నప్ప' కామిక్ బుక్ రిలీజ్

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్టు కన్నప్ప... రెండో షెడ్యూల్ ఇటీవల పూర్తయిన సంగతి తెలిసిందే.. తదుపరి షెడ్యూల్ త్వరలో ప్రారంభంకానుంది. కాగా తండ్రి మోహన్‌బాబు పుట్టినరోజు సందర్భంగా విష్ణు మంచు మార్చి 19న కన్నప్ప స్టోరీ బుక్ వాల్యూమ్1ను లాంచ్ చేశారు.. ఇది భక్తకన్నప్ప పురాణకథను కామిక్ రూపంలో చూపిస్తుంది.. ఈవినూత్న ప్రాజెక్టు కన్నప్ప కథను తెలుసుకోవటానికి ఉపయోగపడుతుంది. ఇందులో కన్నప్ప సాహసం,భావోద్వేగం,



ఆధానయత్మిక భావనలను చూపించనున్నారు. ఈ కామిక్ పుస్తకంతో విష్ణు భక్తకన్నప్ప చరిత్రను ఈ తరానికి అందుబాటులో ఉండాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో డిఎం చేసిన వారికి, వారి చిరునామాకు మెసేజ్ చేసిన వారికి ఉచితంగా పుస్తకాలు అందుతాయని తెలిపారు. విష్ణు మంచు మాట్లాడుతూ, ఈ కథ గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు. కామిక్ పుస్తకం సినిమాలానే ఉంటుందన్నారు. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు.

# 'కలియుగం పట్టణంలో' ట్రైలర్ లాంచ్

నాని మూవీ వర్క్స్, రామా క్రియేషన్స్ ఆధ్వరనయంలో విశ్వకార్తికేయ, ఆయూషి పటేల్ హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం కలియుగం పట్టణంలో... డిఫరెంట్ కాన్సెప్ట్‌తో రాబోతోంది.. ఈమూవీ కథ, డైలాగులు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం అన్ని బాధ్యతలను రమాకాంత్‌రెడ్డి చూసుకునానరు.. డాక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి, టి.మహేశ్వరరెడ్డి, కాటం రమేష్‌లు నిర్మిస్తున్నారు. మార్చి 29న ఈచిత్రం రాబోతోంది.. తాజాగా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు.



నిర్మాతలు మాట్లాడుతూ, మా కలియుగం పట్టణంలో.. సినిమా అంతా కూడ కడపలోనే తీశామన్నారు. దర్శకుడు రమాకాంత్‌రెడ్డి చెప్పిన కథ నచ్చటంతో ఈప్రాజెక్టును స్టార్ట్‌చేశామని, సినిమా చాలా బాగా వచ్చిందని తెలిపారు.. హీరో విశ్వకార్తికేయ మాకు ఎంతో సపోర్ట్‌చేశారని తెలిపారు. ఈచిత్రాన్నిప్రేక్షకులు సక్సెస్ చేయాలని కోరుకుంటున్నానని అన్నారు. రమాకాంత్‌రెడ్డి మాట్లాడుతూ, సినిమాలో క్రైమ్ ఉంటుందని, అలా అని స్టూడెంట్స్ దాన్ని ఫాలో అవ్వొద్దని అన్నారు. విశ్వకార్తికేయ మాట్లాడుతూ, ఈచిత్రంలో ప్రతిపాత్రకు ఎంతో ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. కచ్చితంగా యూనిక్ పాయింట్ అని అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఆయుషి పటేల్ తదితరులు మాట్లాడారు.

# 'టిల్లు స్క్వేర్' నుంచి సాంగ్ రిలీజ్


స్టార్‌బాయ్ సిద్ధ జొన్నలగడ్డ 'డీజే టిల్లు' చిత్రంతో సంచలన బ్లాక్‌బస్టర్‌ను అందుకున్నారు ఆ సినిమాలోఆయన పోషించిన టల్లు పాత్ర యువతలో కల్ట్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. టిల్లుగా సిద్ధు పంచిన వినోదాన్ని ప్రేక్షకులు అంత తేలికగా మర్చిపోలేరు. .ఇపుడు డీజే టిల్లు చిత్రానికి సీక్వెల్‌గా టిల్లు స్క్వేర్ ' వస్తోంది.. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈచిత్రానికి మల్లిక్‌రామ్ దర్శకత్వం వహించారు.. ఈసినిమా ప్రకటన వచ్చినప్పటి నుంచి టిల్లుని అతని చేష్టలను మళ్లీ వెండితెరపై చూడటం కోసం ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈచిత్రం నుంచి తాజాగా ఓ మై లిల్లీ అనే పాట విడుదలైంది..తాజాగా హైదరాబాద్ ఏఎంబి మాల్‌లో అభిమానుల కోలాహలం మధ్య ఈ



వేడుక జరిగింది.. అచ్చు రాజమణి సంగీతం అందించారు.. దర్శకుడు మల్లిక్ రామ్ మాట్లాడుతూ, ఈ పాట అందరికీ నచ్చిందని భావిస్తున్నానని అన్నారు. మాకు మంచి టీం దొరికిందని చెప్పారు.. అందరం కలిసి మంచి అవుట్‌పుట్‌ను తీసుకొచ్చా మన్నా రు. ఈచిత్రం మార్చి 29న థియేటర్లలో విడుదలకానుందని తెలిపారు. హీరో సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ, ఈచిత్రంపై ప్రేక్షకుల్లో చాలా అంచనాలున్నాయని, అందుకే చాలా జాగ్రత్తగా మొదటి భాగాన్ని మించేలా సినిమాను రూపొందించటం జరిగిందన్నారు.. టిల్లు పాత్ర అలాగే ఉంటుందని కానీ, కథ మాత్రం వేరేలా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో అనుపరమ పరమేశ్వరన్, నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ, మార్చి 29న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుం దని తెలిపారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది. రామ్ మిరియాల, అచ్చు రాజమణి నేపథ్య

# షాహిద్ కపూర్ 'అశ్వత్థామ ది సాగా కంటిన్యూస్'

పురాణాల్లో అద్భుతమైన పాత్రను ఆ ఆధునిక యుగానికి పరిచయంచేసేందుకు , థ్రిల్లింగ్ జర్నీని ప్రేక్షకులను ఇచ్చేందుకు పూజా ఎంటర్‌టైన్‌మెంట్ సిద్ధమవుతోంది.. షాహిద్ కపూర్ హీరోగా, ఈమాగ్నమ్ ఓవస్‌ను సచిన్‌రవి తెరకెక్కిస్తున్నారు. ఊహకు, వాస్తవాలకు మధ్యఉండే అద్భుతమైన కథను, గాథను అశ్వద్ధామ ది సాగా కంటిన్యూస్' ద్వారా చూపించబోతున్నారు. ఈ అత్యంత




ప్రతిష్టాత్మక చిత్రం హిందీ, తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో రానుంది.. మహాభారతంలోని చిరంజీవి అయిన ఓ యోధుడు (అశ్వత్థామ) కథను చెప్పబోతోంది.. ఈప్రస్తుత యుగంలో అశ్వత్థామ ఎలాంటి సవాళ్లను ఎదుర్కొంటాడు. అనేది చూపించబోతున్నారు. ఆయన అమరజీవిగా ఇన్నివేల సంవత్స రాలుఎలా బతికి ఉన్నారు అనే పాయింట్‌ను కూడ చూపించబోతున్నామని నిర్మాత జాకీ భగ్నాని తెలిపారు. మేం చేపట్టే ప్రతి ప్రాజెక్టు వినోదం మాత్రమే కాదు.. ప్రేక్షకులను మర్చిపోలేని ఓ అద్భుతమైన అనుభవాన్ని ఇవ్వాలని ప్రయత్నిస్తున్నామన్నారు. కార్యక్రమంలో దర్శకుడు సచిన్ రవి తదితరులు మాట్లాడారు. పూజా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై వాసు భగ్నానీ, జాకీ భగ్నానీ, దీప్షికా దేశ్‌ముఖ్ నిర్మించారు. త్వరలో ప్రపంచ వ్యాప్తంగా ఈచిత్రం థియేటర్లలో విడుదల కానుంది.

# మెగాస్టార్ చిరంజీవి క్లాప్‌తో ఆర్‌సి16..చిత్రం ప్రారంభం

ప్రపంచ వ్యాప్తంగా సుపరిచితుడైన గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్, ఆర్‌ఆర్‌ఆర్ ఘన విజయం తర్వాత ప్రేక్షకులను ఆకట్టుకునే కథలను ఎంచుకుంటున్నారు. రామ్‌చరణ్ తన 16వ సినిమా కోసం ఉప్పెన బ్లాక్‌బస్టర్‌తో సంచలనం సృష్టించిన దర్శకుడు బుచ్చిబాబు సానతో కలిసి పనిచేస్తునానరు. పాన్‌ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సగర్వ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై మెగా బడ్జెట్ హై క్లాస్ ప్రొడక్షన్, సాంకేతిక విలువలతో భారీ కాన్వాయ్‌పై నిర్మిస్తున్న ఆర్‌సి16..తోనిర్మాత వెంకట సతీష్ కిలారు గ్రాండ్‌గా చిత్ర నిర్మాణంలోకి అడుగుపెడుతున్నారు. బుధవారం ఈ చిత్రం టీం, ఇండస్ట్రీకి చెందిన పలువురు ప్రముఖుల సమక్షంలో అద్భుతంగా లాంచ్ అయ్యింది.. మెగాస్టార్ చిరంజీవి







హాజరయ్యారు. గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్, జాన్వీకపూర్‌లపై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి మెగాస్టార్ క్లాప్ ఇచ్చారు.. మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ స్క్రిప్టు అందించారు. బోనీ కపూర్ కెమెరా స్విచ్చాన్‌చేశారు.. ప్రముఖ దర్శకుడు శంకర్ తొలి షాట్‌కు గౌరవ దర్శకత్వం వహించారు.ఏఆర్ రెహమాన్ కూడ పాల్గొన్నారు. దర్శకుడు బుచ్చిబాబు సాన మాట్లాడుతూ, మెగాస్టార్ చిరంజీవిగారికి, నా గురువు సుకుమార్‌గారికి థాంక్స్ అని అన్నారు. ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుంటానని అన్నారు. ఏఆర్ రెహమాన్‌గారితో కలిసి పనిచేయాలనే నా కోరిక నాకు రెండో చిత్రంతోనే లభిస్తుందని ఊహించలేదన్నారు. సుకుమార్ మాట్లాడుతూ, బుచ్చికి సబ్జెక్టు మీద నమ్మకం ఉందని, కష్టపడి పనిచేస్తాడని అన్నారు. కథ విన్న తర్వాత చరణ్ ఓకే చెప్పారని అన్నారు. రామ్‌చరణ్ మాట్లాడుతూ, రెహమాన్ సార్ చెప్పినట్టు బుచ్చి నిజంగా క్రేజీ మాన్ అని అన్నారు. స్క్రిప్టును సొంతం చేసుకుని కథలో లీనం చేస్తారన్నారు. ఇంత పెద్ద టీంను పొందటం అంత సులభం కాదని అన్నారు. సుకుమార్‌గారి బెస్ట్ ప్రొటీజ్ బుచ్చిబాబుతో కలిసి పనిచేయటం ఆనందంగా ఉందన్నారు. జాన్వీకపూర్ మాట్లాడుతూ, నా కెరీర్ ప్రారంభం దశలో నేను ఇష్టపడే, ఆరాధించే చాలా మంది వ్యకుతలతో స్టేజ్‌పై ఉండటం చాలా ఆనందంగా ఉందన్నారు. దీన్ని ఆశీర్వాదంగా భావిస్తానని తెలిపారు. బుచ్చి కళ్లలో క్రేజీ, ప్యాషన్ కన్పించాయని, టీంలో భాగమైనందుకు ఆనందంగా ఉందని, నేను మీ అందరిరనీ గర్వపడేలా చేస్తానని ఆశిస్తున్నానని తెలిపారు. బోనీకపూర్ మాట్లాడుతూ, హైదరాబాద్ నాకు రెండో ఇల్లు అని, ఇక్కడే దాదాపు 10-12 సినిమాలు చేశానని అనానరు. తెలుగులోకూడా 3,4 సినిమాలు చేశానని గుర్తుచేశారు. ఈసినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. బుచ్చిబాబు అద్భుతమైన సినిమా తీస్తాడని నమ్ముతున్నానని అన్నారు. కార్యక్రమంలో నిర్మాత నవీన్‌యెర్నేని తదితరులు మాట్లాడారు.

# అరుణ్ ఆదిత్య-అప్సర రాణి జంటగా కొత్త సినిమా


అరుణ్ ఆదిత్య, అప్సర రాణి జంటగా సెల్యూలాయిడ్ ఇండియా ప్రై.లి బ్యానర్‌పై కృష్ణబాబు దర్శకత్వంలో కొత్త సినిమా ప్రొడక్షన్ నెం1 ప్రారంభోత్సవం ఫిల్మ్‌నగర్ దైవసన్నిధానంలో జరిగింది. జస్ట్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సమర్పణ. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దర్శకుడు వి.సముద్ర తొలిషాట్‌కు గౌరవదర్శకత్వం వహించారు.. ప్రముఖ రైటర్ పరుచూరి గోపాలకృష్ణ హీరోయిన్‌పై క్లాప్ ఇచ్చారు. తొలిషాట్‌కు సంగీత దర్శకురాలు ఎంఎం శ్రీలేఖ కెమెరా స్విచ్చాన్ చేశారు..



తెలంగాణ ర్ట్రా బిసి కమిషన్ చైర్మన్ వకుళాభరణం ,కృష్ణమోహన్‌రావు, మాజీ కార్పొరేటర్ కాజా సూర్యనారాయణ కార్యక్రమంలో కార్యక్రమంలో దర్శకుడు కృష్ణబాబు మాట్లాడుతూ, ఏప్రిల్ 20 నుంచి 10 రోజులపాటు షెడ్యూల్ చేస్తామని అన్నారు. కథ బాగా వచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో అప్సరరాణి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ వెంకటేష్, రిటైర్డ్ ఐపిఎస్ అధికారి సిఎన్ గోపీనాథ్‌రెడ్డి తదితరులు మాట్లాడారు.

# సుహాస్ హీరోగా దిల్‌రాజు ప్రొడక్షన్స్ మూవీ

ప్రముఖ నిర్మాణ సంస్థ దిల్‌రాజు ప్రొడక్షన్స్ ఇపుడు క్రేజీ చిత్రాలను నిర్మిస్తోంది.. కొత్త టాలెంట్‌ను ఎంకరేజ్ చేస్తూ సినిమానురూపొందిస్తున్న ఈ నిర్మాణ సంస్థలో సుహాస్ హీరోగా ఓ సినిమాను నిర్మిస్తున్నారు. దిల్ రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌లో ప్రొడక్షన్ నెం4గా గత ఏడాది ఈచిత్రం ప్రారంభమైంది.. ఇందులోసంకీర్తన విపిన్ హీరోయిన్‌గా నటిస్తోంది. నిర్మాత శిరీష్ సమర్పణలో హర్షిత్‌రెడ్డి, హన్సితారెడ్డి సమర్పిస్తున్నారు. తాజాగా ఈచిత్రం రిలీజ్ డేట్‌ను ప్రకటించారు.. మే 24న ఈచిత్రం విడుదల కానుందని మేకర్స్ తెలిపారు. సుహాస్ మాట్లాడుతూ, మేం ఈచిత్రంలో అద్భుతమైన కామెడీతో వేడి పుట్టించ టానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. దీనికి సంబం ధించిన పోస్టర్‌ను యూనిట్ విడుదల చేసింది. పోస్టర్ ఆకట్టుకుంటోంది. త్వరలోనే టైటిల్‌ను ప్రకటిస్తామని తెలిపారు. విజయ్ బుల్గానిన్ సంగీతం అందిస్తున్నారు.



# హిలేరియస్ ఎంటర్‌టైనర్: హీరో శ్రీవిష్ణు

**హీరో శ్రీవిష్ణుప, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ, శ్రీహర్ష కొనుగంటి దర్శకత్వం వహించిన అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ 'ఓం భీమ్ బుష్'తో ప్రేక్షకులను అలరించబోతున్నారు. వి.సెల్యూలాయిడ్, సునీల్ బలుసు కలిసి నిర్మిస్తున్నారు. యూవీ క్రియేషన్స్ సమర్పిస్తోంది. ఈచిత్రం మార్చి 22న విడుదల కానుంది. ఈనేపథ్యంలోహీరో శ్రీవిష్ణు మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**



ఇందులో కొత్తపాయింట్, ఐడియాచెప్పటం జరిగింది.. ఇప్పటివరకు ఎవరూ టచ్ చేయని పాయింట్.. చాలా సార్లు కొత్త పాయింట్ దొరికినపుడు ఒకే జోనర్‌కి కట్టుబడి ఉండిపోతాం.. మేంచెప్పే కొత్త పాయింట్ రివీల్ అయినపుడు ఆడియెన్స్ తప్పకుండా ఎంటర్‌టైన్ అవుతారు. ఆ సమయానికి కథలో మా పాత్రల పరిస్థితి ఎలా ఉన్నప్పటికీ సినిమా చూస్తున్న ఆడియెన్స్ మాత్రం హిలేరియస్‌గా ఎంజాయ్ చేస్తారు. మొదట్లో రెండు, మూడు టైటిల్స్ అనుకున్నాం.. నేను మాత్రం ఓం భీం బుష్ వైపే ఉన్నాను.. ఇది చాలా క్యాచీ టైటిల్. అందరూ కూడ దీనికి ఫిక్స్ అయ్యారు.. ఈచిత్రం పాయింట్ ఇప్పటి వరకు ఎక్కడా రాలేదు. ఇందులోమిస్టరీ, థ్రిల్, ఇలా అన్నీ ఎలిమెంట్స్ ఉంటాయి. ఇవన్నీఎలా వర్కవుట్ అవుతాయో ప్రేక్షకులు చూస్తున్నపుడు తెలుస్తుంది. అయితే ఎంటర్‌టైన్‌మెంట్ పక్కాగా ఉంటుంది. సమయం ఉంది కాబట్టి ప్రీమియర్స్ చేయాలనే ఆలోచన ఉంది.. కొత్తగా 'శ్వాగ్' దాదాపు పూర్తయింది.. దీంతో పాటు ఓ థ్రిల్లర్ మూవీ చేస్తునానను. అలాగే గీతా ఆర్ట్సులో ఒక సినిమా ,కోనగారితో ఒక సినిమా చేస్తున్నాను.

# 'ఆయ్' నుంచి తొలిపాట రిలీజ్



జిఎ2 పిక్చర్స్ బ్యానర్ ప్రొడక్షన్ నెం9గా రూపొందుతున్నచిత్రం ఆయ్... నార్నే నితిన్, నయన్ సారిక జంటగా నటిస్తునానరు. అంజి కంచిపల్లి ఈచిత్రంతో దర్శకుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. బన్నీ, విద్యా కొప్పినీడి ఈచిత్రాన్ని నిర్మిస్తు న్నారు. ఆయ్ సినిమాకు సంబంధించిన పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఇప్పటికే ఫస్ట్‌లుక్‌కు మంచిస్పందన వచ్చింది.. ఈచిత్రం నుంచి ఆకట్టుకునేలా మెలోడీ ఆఫ్ ది సీజన్ అన్పించేలా సూఫియానా.. అనే పాటను మేకర్స్ విడుదలచేశారు.. రామ్ మిర్యాల సంగీతం అందిస్తున్నారు. అందమైన లొకేషన్స్, బ్యాగ్రౌండ్‌తో అలరించే గోదావరి అందాలు, నార్నేనితిన్, నయన్ సారిక మధ్య కెమిస్ట్రీ మైమరపించేలా ఉంది.. ఈచిత్రం ప్రారంభం నుంచి వైవిధ్యంగా ప్రమోషన్స్ నిర్వహిస్తున్నారు. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో ఈచిత్రం రాబోతోంది.

# 'మెర్సి కిల్లింగ్' ఫస్ట్‌లుక్ మోషన్ పోస్టర్

సాయి సిద్ధార్థ్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం1గా తెరకెక్కిన సినిమా మెర్సి కిల్లింగ్.. సాయికుమార్, పార్వతీశం, ఐశ్వర్య, హారిక ప్రధాన పాత్రలోన్ల సిద్ధార్థ్ హారియల, మాధవి తాలబత్తుల నిర్మిస్తున్నారు. ఈసినిమాను వేదుల బాల కామేశ్వరి సమర్పిస్తున్నారు. సూరపల్లి వెంకటరమణ దర్శకత్వం వహిస్తున్నారు. ఎంఎల్ రాజా సంగీతం అందిస్తున్నారు. తాజాగా



ఈచిత్రం ఫస్ట్‌లుక్ మోషన్ పోస్టర్‌ను యువ హీరో ఆకాష్ పూరి విడుదల చేశారు. ఈసందర్భగా ఆయన మాట్లాడుతూ, కాన్సెప్ట్ బాగుందన్నారు. ఈచిత్రం మంచి సక్సెస్ అందుకోవాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ఆధారంగా తెరకెక్కిన చిత్రమని మేకర్స్ తెలిపారు. స్వేచ్ఛ అనే అనాధ బాలిక తనకు న్యాయం జరగాలంటూ ఈ కథ ప్రారంభం అవుతుందని దర్శకుడు తెలిపారు.

# ప్రభుదేవా 'ప్రేమికుడు' రీరిలీజ్

కేటి కుంజుమోహన్ నిరానమతగా, ఎన్.శంకర్ దర్శకత్వంలో ఏఆర్ రెహమాన్ సంగీతం అందించగా డాన్సర్ యాక్టర్ ప్రభుదేవా అందాలనటి నగ్మ నటించిన చిత్రం ప్రేమికుడు.. ఇపుడు ఇది రీరిలీజ్‌కు రాబోతోంది.. ఈసినిమా రిలీజ్ నిర్మాతలుగా రమణ, మురళీధర్ వ్యవహరిస్తున్నారు. ఈసందర్భంగా మీడియాతో మాట్లాడారు. తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్, కోశాధికారి రామసత్యనారాయణ, దర్శకుడు ముప్పలనేని శివ, శివనాగు నర్రా, శోభారాణి, నిర్మాతలు రమణ, మురళీధర్ తదితరులు పాల్గొన్నారు. ముప్పలనేని మాట్లాడుతూ,



30 ఏళ్ల క్రితం వచ్చిన ప్రేమికుడు సినిమా ఇపుడు రీరిలీజ్ అవ్వటం చాలా ఆనందంగా ఉందన్నారు.. ఇపుడు మళ్లీ ప్రేక్షకులను అలరిస్తుందని అన్నారు. ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, ఈసినిమా రీరిలీజ్‌లో కూడా మంచి విజయం అందుకుంటుందని చెప్పారు. శివనాగు, రమణ, మురళీధర్ తదితరులు మాట్లాడారు.

21-3pg5.qxd:21-3pg5.qxd 01/01/01 6:36 AM Page 1



# అత్యంత సంతోషకరమైన దేశాలివే..



## 126వ స్థానంలో భారత్

**న్యూయార్క్, మార్చి 20:** ప్రపంచంలోనే అత్యంత సంతోషకరమైన దేశాల్లో ఫిన్లాండ్ మరోసారి అగ్రభాగాన నిలిచింది. ఏడు దఫాలుగా అదే స్థానంలో కొనసాగుతుండడం విశేషం. 'అంతర్జాతీయ ఆనంద దినోత్సవ'మైన బుధవారం మార్చి 20న యుఎన్ ఆధారిత సంస్థ తాజా ర్యాంకులను విడుదల చేసింది. ప్రపంచంలోని 143కి పైగా దేశాల ప్రజల మనోభావాలను తెలుసుకుని దీన్ని రూపొందించారు. సంతోష సూచీల్లో నార్డిక్ దేశాలైన ఫిన్లాండ్ మొదటి స్థానం, డెన్మార్క్ రెండవ స్థానం, ఐస్‌లాండ్ మూడవ స్థానంలో వరుసగా తొలి మూడు ర్యాంకులను దక్కించుకున్నాయి. ఈ జాబితాలో భారత్ 126వ స్థానంలో నిలిచింది. చైనా 60వ స్థానం, నేపాల్ 93వ స్థానం, పాకిస్థాన్ 108వ స్థానం, మయన్మార్ 118వ స్థానాల్లో నిలిచాయి. అయితే ఈ విషయంలో మనకన్నా మెరుగైన స్థితిలో ఉన్నాయని నివేదిక పేర్కొంది. తాలిబన్ల పాలనలోకి వెళ్లిన తర్వాత తీవ్ర సంక్షోభం ఎదుర్కొంటున్న అఫ్గానిస్థాన్ ఈ జాబితాలో అట్టడుగున నిలిచింది.

ఆత్మ సంతృప్తి, తలసరి జిడిపి, సామాజిక మద్దతు, జీవన కాలం, స్వేచ్ఛ, దాతృత్వం, అవినీతివంటి అంశాల ఆధారంగా ఈ జాబితాను రూపొందిస్తారు. దాదాపు దశాబ్దకాలంలో అమెరికా, జర్మనీ మొదటిసారిగా తొలి 20 స్థానాల నుంచి ఈ యేడాది కిందకు దిగజారాయి. కోస్టారికా, కువైట్ తొలిసారి టాప్-20లోకి చేరాయి. వరుసగా 12, 13 స్థానాలు దక్కించుకున్నాయి. తొలి పది దేశాల్లో పెద్ద దేశమేదీ లేదని నివేదిక తెలిపింది. తొలి పదింటిలో 1.5కోట్ల కంటే ఎక్కువ జనాభా కలిగినవి నెదర్లాండ్స్, ఆస్ట్రేలియా మాత్రమే. టాప్-20లో కెనడా, యూకే మాత్రమే మూడు కోట్ల కంటే అధిక జనాభా ఉన్న దేశాలు. 2006-10 నుంచి అఫ్గానిస్థాన్, లెబనాన్, జోర్డాన్ ప్రజలు సంతోషాన్ని గణనీయంగా కోల్పోయినట్లు నివేదిక తెలిపింది. సెర్బియా, బల్గేరియా, లాత్వియా వంటి దేశాల్లో పరిస్థితి గణనీయంగా మెరుగుపడింది. పెద్ద వారితో పోలిస్తే తక్కువ వయసు వారే ఆనందంగా ఉన్నట్లు ఈ యేడాది నివేదిక పేర్కొంది.

అయితే ప్రపంచవ్యాప్తంగా ఇది ఒకేరకంగా లేదని తెలిపింది. ఉత్తర అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వంటి దేశాల్లో 30 యేళ్ల కంటే తక్కువ వయసున్న వారిలో సంతోషం గణనీయంగా తగ్గింది. అక్కడి పెద్దలే ఆనందంగా ఉన్నట్లు తేలింది. మధ్య, తూర్పు ఐరోపాలో మాత్రం అన్ని వయసుల వారిలో సంతోషం పెరిగినట్లు వెల్లడించింది. పశ్చిమ ఐరోపాలో అందరూ ఒకేరకమైన ఆనంద స్థాయులను అనుభవిస్తున్నట్లు తేలింది. సంతోషకర స్థాయిలో అసమానత ఒక్క ఐరోపా మినహా ప్రపంచవ్యాప్తంగా పెరిగిందని, ఇది ఆందోళన కలిగించే విషయమని నివేదిక అభిప్రాయపడింది.

**ఫిన్లాండ్ ప్రజల సంతోషానికి కారణాలివే..**

ఫిన్లాండ్ ప్రజలు ఆనందంగా ఉండడానికి ప్రకృతితో దగ్గరి సంబంధం, ఆరోగ్యకరమైన వర్క్-లైఫ్ బ్యాలెన్స్ కారణమని యూనివర్సిటీ ఆఫ్ హెల్సింకీ పరిశోధకురాలు జెన్నిఫర్ డీ పావోలా తెలిపారు. 'జీవితంలో విజయం' అనే అంశంపై అక్కడి ప్రజలకు మెరుగైన అవగాహన ఉందని పేర్కొన్నారు. అమెరికా వంటి దేశాల్లో ఆర్థిక ఎదుగుదలను జీవితంలో విజయానికి ముడిపెడతారని, ఫిన్లాండ్‌లో మాత్రం పరిస్థితులు అందుకు భిన్నంగా ఉంటాయని వివరించారు. ప్రభుత్వ వ్యవస్థలపై విశ్వాసం, చాలా తక్కువ స్థాయిలో అవినీతి, ఉచిత ఆరోగ్య సంరక్షణ, విద్య కూడా వారి సంతోషకరమైన జీవితానికి మరికొన్ని కారణాలుగా పేర్కొన్నారు.



## రాజకీయాల్లో స్టార్టప్‌లను పదేపదే లాంచ్‌చేయాలి..!

### రాహుల్‌పై ప్రధానిమోడీ సెటైర్లు

**న్యూఢిల్లీ, మార్చి 20:** ప్రధాని నరేంద్రమోడీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్‌పార్టీ, రాహుల్‌గాంధీలపై సెటైర్లు ఎక్కువ పేలుస్తున్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై మరోసారి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఒక వెంచర్‌పనిచేయకపోతే ఇతర మార్గాల్లోకివెళ్లే స్టార్టప్‌ల మాదిరిగా కాకుండా రాజకీయాల్లో కొందరిని పదేపదే లాంచ్‌చేయాల్సిన అవసరం ఉంటుందని రాహుల్‌పై సెటైర్లువేసారు. స్టార్టప్ మహా కుంభ్‌లో ఆయన మాట్లాడుతూ స్టార్టప్‌లను చాలామంది ప్రారంభిస్తారని రాజకీయాల్లో ఆసంఖ్య చాలా ఎక్కువగా ఉంటుందని అన్నారు. కొందరినయితే పదేపదే లాంచ్‌చేయాల్సి ఉంటుందని ఎద్దేవాచేసారు. తాము మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని, ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి ఆర్థిక సంవత్సరానికి పూర్తిస్థాయి బడ్జెట్‌ను సమర్పిస్తామని స్పష్టం చేసారు. 2014లో మనదేశంలో 100 కంటే తక్కువ స్టార్టప్‌లు ఉండేవని కానీ ఇపుడు 1.25 లక్షల రిజిస్టర్డ్‌స్టార్టప్‌లు ఉన్నాయన్నారు. 12 లక్షలమంది యువత నేరుగా వాటితో అనుబంధం కలిగి ఉన్నారన్నారు. ఈరోజు భారత దేశం ప్రపంచంలోనే మూడో అతిపెద్దస్టార్టప్ ఎకోసిస్టమ్‌గా అవతరించిందని, మనవద్ద 100కు పైగా యూనికార్న్‌లు ఉన్నాయని అన్నారు. ఇండియన్ స్టార్టప్స్ 12 వేలకంటే ఎక్కువ పేటెంట్లను దాఖలుచేసాయని, అయితే పేటెంట్ల ప్రాముఖ్యతను గ్రహించనివారు ఇంకా చాలా మంది ఉన్నారన్నారు.

ప్రపంచం వేగంగా దూసుకుపోతున్న తరుణంలో పేటెంట్‌లకోసం దాఖలుచేయాలని పారిశ్రామికవేత్తలను ఆవిష్కర్తలను సూచించారు. ఒకప్పుడు చదువుకుంటే ఉద్యోగం వచ్చేదని, ప్రభుత్వ ఉద్యోగం ఉంటే స్థిరపడొచ్చని అనుకునేవారని కానీ ఇపుడు ఆ మైండ్‌సెట్ పూర్తిగా మారిపోయిందని ప్రధాని అన్నారు. అంతకుముందు ఆవిష్కర్తలు నిధులగురించి ఆందోళన చెందేవారని ఫైనాన్సింగ్ ఉన్నవారు మాత్రమే వ్యాపారం చేయగలరని నమ్మేవారని కానీ స్టార్టప్ సంస్కృతి ఆ ఆలోచనా విధానాన్ని విచ్ఛిన్నంచేసిందన్నారు. స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా వంటి కార్యక్రమాలతో దేశ యువత తమ సత్తా నిరూపిస్తోందని అన్నారు. ఇండియన్‌స్టార్టప్స్ స్పేస్ వంటి కీలకరంగాల్లోకూడా తమ పనితనం చాటుతున్నాయని, ఇప్పటికే కొన్ని స్టార్టప్‌లు స్పేస్ షటిల్‌నుప్రారంభించాయనిమోడీ ప్రశంసించారు.



## 22 వరకు హెచ్ 1బి వీసా దరఖాస్తు గడువు

**వాషింగ్టన్, మార్చి 20:** విదేశీ వృత్తి నిపుణులు 2025 ఆర్థిక సంవత్సరానికి హెచ్ 1బి వీసా దరఖాస్తు పెట్టుకోవడానికి ఈ నెల 22తో గడువు ముగుస్తుంది. భారతీయ సాంకేతిక నిపుణుల్లో విపరీతమైన గిరాకీ ఉన్న ఈ వీసా కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియ మార్చి 6న మొదలైంది. విదేశీ ఉద్యోగులు అమెరికాలో పనిచేయడానికి అనుమతించే హెచ్ 1 బి వీసా కోసం ఐ129 ఫారంను, ప్రీమియం ప్రాసెసింగ్‌కు ఐ907 ఫారంను నింపవలసి ఉంటుంది. ఇవి రెండూ మైయు. ఎస్.సి.ఐ.ఎస్ వెబ్ సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. హెచ్1బి క్యాప్ పిటిషన్లకు ఆన్‌లైన్‌లో ఫారాల దాఖలు ప్రక్రియ ఏప్రిల్ 1 నుంచి ప్రారంభం కానుంది. ప్రతి యేటా 65,000 హెచ్1 బి వీసాలను మంజూరు చేస్తారు. దీన్నే హెచ్ 1 బి క్యాప్ అంటారు. మరో 20,000వీసాలను అమెరికాలో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసిన వారికి కేటాయిస్తారు. హెచ్1బి వీసాలలో అత్యధికం భారతీయ, చైనా టెక్ నిపుణులకే అందుతున్నాయి.

## 'ఉచిత హామీల్ను విచారణకు అంగీకరించిన సుప్రీం



**న్యూఢిల్లీ, మార్చి 20:** ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఉచిత హామీలు ఇస్తున్నతీరుపై దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని విచారించేందుకు భారత సర్వోన్నత న్యాయస్థానం అంగీకరించింది. సార్వత్రిక ఎన్నికలకు తొలి నోటిఫికేషన్ విడుదలైన రోజు కీలక పరిణామం చోటు చేసుకుంది ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఉచిత హామీలు ఇస్తున్న తీరుపై దాఖలైన ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాన్ని విచారించేంకదు భారత సర్వోన్నత న్యాయస్థానం అంగీకిరంచింది. త్వరలోనే దీన్ని లిస్ట్ చేస్తామని పేర్కొంది. ఉచిత హామీలు ప్రకటించే పార్టీల గుర్తుతు, రిజిస్టేషన్‌ను రద్దు చేసేందుకు ఎన్నికల సంఘం తన అధికారాలను ఉపయోగించేలా ఆదేశించాలని పిటిషన్ సుప్రీం కోరుటనకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చే వాగ్దానా లపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృ త్వంలో త్రిసభ్య ధర్మాసనం పరిశీలించింది లోక్ సభ ఎన్నికల కంఏట మందు దీనిపై విచారణ జరపాలని పిటిషన్‌తరఫున హాజరైన సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది విజయ్ హన్సా రియా చేసిన విజ్ఞప్తిని న్యాయస్థానం పరిగణన లోకి తీసుకుంది. ఇది ముఖ్యమైన అంశం. దీనిని రేపు బోర్డు ముందు ఉంచుతాం్ల త్రిసభ్య ధర్మా సనం పేర్కొంది.

రాజకీయ పార్టీలు ఇచ్చే వాగ్దానాలపె చర్యలు తీసుకునేలా ఈసీని ఆదేశిం చాలంటూ న్యాయవాది అశ్వినీ ఉపాధ్యాయ సుప్రీం కోర్టులో పిల్ దాఖలుచేశారు. ప్రభుత్వ నిధులతో చేపట్టే పథకాలపై రాజకీయ పార్టీలు ఇచ్చే అసంబద్ధ హామీలు ఓటర్లను ప్రభావితం చేస్తాయన్నారు. ఇవి నిష్పక్షపాతం ఎన్నికల ప్రక్రియ ఆటంకం కలిగిస్తాయన్నారు. రాజకీయ లబ్ది పొందే ఉద్దేశంతో ఇచ్చే ఇటువంటి ప్రజాకర్ష ణీయ చర్యలు రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమేనని, వీటిపై నిషేధ విధించాలని అందులో పేర్కొన్నారు. వీటిపై ఎన్నికల సంఘం తగు చర్యలు తీసుకునేలా ఆదేశించాలని పిటిషన్ కోరారు.

## 'నో రోడ్, నో ఓట్'..

### రోడ్డు వేయకపోతే ఓట్లు వేయమంతే!: వివిఐపి సిట్‌లో ఓ విలేజ్ నిరసన

**లక్నో, మార్చి 20:** ఇంకొన్ని రోజుల్లో లోక్‌సభ సార్వత్రిక ఎన్నికలు జరగనున్న క్రమంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రం అమేథీ లోక్‌సభ నియోజకవర్గంలోని జామో బ్లాక్ పరిధిలోని పురే అల్పి తివారీ అనే కుగ్రామం ప్రజలు తమ గ్రామానికి రోడ్డు వేయాలని నిరసనకు దిగారు. గ్రామం వెలుపల స్థానికులు నినాదాలు చేస్తూ వచ్చే ఎన్నికలను బహిష్కరిస్తామని హెచ్చరిస్తూ రోడ్డు వేయకపోతే ఓట్లు వేయబోమని బ్యానర్‌ను ఏర్పాటు చేశారు. వివిఐపి నియోజకవర్గంగా పరిగణించే అమేథీ 2019లో కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ గెలిచే వరకు నెహ్రూ, గాంధీ కుటుంబం ప్రాతినిథ్యం వహించింది. గ్రామస్తుల నిరసన గురించి సమాచారం అందిందని తదుపరి విచారణ తర్వాత సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తామని గౌరీగంజ్ ఎస్‌డిఎం దిగ్విజయ్ సింగ్ వెల్లడించినట్లు ఒక వార్తా సంస్థ తెలిపింది. ఆ కుగ్రామానికి చెందిన ఓం ప్రకాష్ ఓఝూ అనే వ్యక్తి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ద్వారా తమ గ్రామ దుస్థితిని తెలియజేశారు. గ్రామాన్ని సమీప ప్రాంతాలకు కలుపుతున్న ఏడు చిన్న అస్తవ్యస్తమైన రోడ్లు ఉన్నప్పటికీ సరైన రోడ్లు లేకపోవడాన్ని ఎత్తిచూపారు. గ్రామానికి సరైనరోడ్డు లేకపోవటంతో గ్రామానికి చెందిన యువతీ యువకుల వివాహాలు వేరే చోట చేయాల్సివస్తోందని, వర్షం పడితే బైక్‌లు కదిలే పరిస్థితి లేదని వాపోయాడు.

## రామనవమి అల్లర్లలో మరో 11 మందిని అరెస్టుచేసిన ఎన్ఐఎ

**న్యూఢిల్లీ, మార్చి 20:** పశ్చిమబెంగాల్‌లో శ్రీరామనవమి సందర్భంగాజరిగిన అల్లర్లకు సంబంధించి దర్యాప్తుచేపట్టిన ఎన్ఐఎ 11 మందిని అరెస్టుచేసింది. ఇప్పటికే ఈకేసులో గతనెల 26వ తేదీ 16 మందిని అరెస్టుచేసింది. గత ఏడాది మార్చినెలలోజరిగిన రామనవమి వేడుకల్లో భారీ ఎత్తున హింస ప్రజ్వరిల్లింది. దీనిపై దర్యాప్తుచేపట్టిన ఎన్ఐఎ ఆరుకేసులు నమోదుచేసింది. ప్రత్యేకించి ఒక కులానికిచెందిన వారిని టార్గెట్‌చేస్తూ అల్లర్లుజరిగాయని, రామనవమి రోజున శిబ్‌పూర్‌లో జరిగిన ర్యాలీ నిర్వహిస్తుండగా ఈ అల్లర్లు చెలరేగినిట్లు హౌరా పోలీసులు ఎఫ్ఐఆర్‌లు నమోదుచేసారు. విచారణల్లో ఎన్ఐఎ నిందితులను వీడియో ఫుటేజిద్వారా గుర్తించి వివిధప్రాంతాల్లో ఉన్న వారందరినీ అరెస్టులుచేసింది.

షమీమ్ అహ్మద్, బల్వంత్‌సింగ్, మెహూద్ ఆలమ్, మేహ్‌ఫూజ్ ఆలం, షంషాద్ ఆలమ్, డేనిష్; మహ్మద్ ఆలీ., సూరజ్, సలిమ్‌జావేద్, సర్ఫరాజ్ ఆలమ్, లాలన్, ఫిరోజ్‌ఖాన్, ఎండి సమీర్ అన్సారి, షంషాద్ హుస్సేన్‌ఖ,షంసాద్ ఆలీ అలియాస్ రాజా వంటి వారున్నారని ఎన్ఐఎ ప్రకటించింది. వీరంతాకూడా శిబ్‌పూర్‌కు చెందినవారేనని, ప్రాథమికంగా ఈకేసును పశ్చిమబెంగాల్ పోలీసులు 36 మందిపై నమోదుచేసారు. పిఎంబస్తీలో చెలరేగిన ఈ అల్లర్లకు సంబంధించి హౌరాపోలీసులు కేసు నమోదుచేసారు. కోల్‌కత్తా హైకోర్టు గత ఏడాది ఏప్రిల్‌నెలలో అన్ని కేసులను ఎన్ఐఎకు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీచేసింది.



## చైనాలో ఘోర బస్సు ప్రమాదం

### 14 మంది మృతి

**బీజింగ్, మార్చి 20:** చైనాలో ఘోర బస్సు ప్రమాదం సంభవించింది. ఉత్తర చైనాలోని షాంగ్సీ ప్రావిన్స్‌లో ప్రయాణికులతో వెళ్తున్న బస్సు ఎక్స్‌ప్రెస్‌వే టన్నెల్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో పదిమందికిపైగా మృతి చెందారు. పదుల సంఖ్యలో ప్రయాణికులు గాయపడ్డారు. స్థానిక మీడియా వెల్లడించిన ప్రకారం హుబేయ్ ఎక్స్‌ప్రెస్‌వేపై ఈ ఘటన చోటు చేసుకుంది. సుమారు 51 మంది ప్రయాణికులతో వెళ్తున్న బస్సు టన్నెల్‌ను ఢీకొట్టడంతో 14 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 37 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న సహాయక బృందాలు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రత్యర్థులపై 'ప్రైవేట్ కన్ను!'

**న్యూఢిల్లీ, మార్చి 20:** లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో దేశవ్యాప్తంగా రాజకీయ వేడి రాజుకుంది. ముఖ్యంగా ఎన్నికల్లో పోటీ చేయనున్న అభ్యర్థులు, టికెట్లు కోరుతున్న ఆశావహులు వారి ప్రత్యర్థులు, సహచరుల కదలికలపై దృష్టి పెడుతున్నారు. మరోవైపు రాజకీయ పార్టీలు కూడా ఇతర పార్టీల వ్యూహాలను పసిగట్టేందు ప్రయత్నిస్తున్నాయి. ఇందుకోసం ప్రైవేట్ వ్యక్తులను నియమించుకుంటున్నాయి. దీంతో ప్రైవేట్ డిటెక్టివ్ ఏజెన్సీలకు భారీ గిరాకీ పెరుగుతున్నట్లు తెలుస్తోంది. రాజకీయ ఫిరాయింపులు, క్యాంపులు మార్చడం వంటి వ్యవహారాల నేపథ్యంలో కీలక సమాచారాన్ని ప్రత్యర్థులకు అందించే అవకాశం ఉన్న వారిపై నిఘా ఉంచే పనిని డిటెక్టివ్ ఏజెన్సీలకు రాజకీయ పార్టీలు అప్పగిసున్నాయట. అంతేకాకుండా రాబోయే రోజుల్లో ఎవరు పార్టీలు మారే అవకాశం ఉందనే విషయాన్ని గుర్తించడం వీరి పని. అనుకూలమైన ఫలితాలు రాబట్టేందుకు ఎంత ఖర్చు చేసేందుకైనా రాజకీయ పార్టీలు వెనుకాడటం లేదని నిఘా సంస్థలు చెప్పడం గమనార్హం. ప్రత్యర్థుల అవినీతి, నేర చరిత్ర, కుంభకోణాలు, అక్రమ సంబంధాలు, వీడియో సంబంధిత సమాచారం.

అనుసంచాల్సిన వ్యూహాలే ప్రధాన అంశాలుగా డిటెక్టివ్‌లను నియమించుకుంటున్నారు. ప్రత్యర్థులతో తమ సహాయకులు, సిబ్బంది కుమ్మక్కు అవుతున్నారా? అనే విషయాన్ని ముందుగానే పసిగట్టేందుకు రాజకీయ నాయకులు, అభ్యర్థులు ఆసక్తి చూపుతున్నారు. అభ్యర్థుల జాబితాలో పేర్లు లేకపోవడంతో నిరాశకు గురైన వారితో పాటు, సీటు పొందిన వారు తమ ప్రత్యర్థుల బలాలను తెలుసుకునేందుకు డిటెక్టివ్‌లను సంప్రదిస్తున్నారని ఢిల్లీ కేంద్రంగా పనిచేసే జిడిఎక్స్ డిటెక్టివ్స్ లిమిటెడ్ ఎండి మహేశ్ చంద్ర శర్మ పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయ నిఘా అనేది ఎంతోకాలంగా ఉందన్నారు. ప్రత్యర్థుల సమాచారమే కాకుండా అభ్యర్థుల బలాలు, ఎన్నికల్లో విజయం సాధిస్తే పదవులు నిర్వర్తించే సామర్థ్యాలపై నివేదికలు రూపొందించాలని కోరుతున్నట్లు చెప్పారు. అభ్యర్థులే కాకుండా పార్టీలకు నగదు, మద్యం ఎక్కడ నుంచి వస్తోంది? వాటిని ఎక్కడ నిలువ చేస్తారు? వంటివి కనిపెట్టే పనులను డిటెక్టివ్‌లకు అప్పగిస్తారన్నారు. ప్రత్యర్థుల ప్రజాదరణతో పోలిస్తే తమ అభ్యర్థి బలాబలాలు, రాజకీయాల్లో కొత్త ముఖాలను దించే అంశంపైనా తమను సంప్రదిస్తున్నారని ఢిల్లీ కేంద్రంగా పనిచేసే మరో డిటెక్టివ్ ఏజెన్సీ ఎండి పేర్కొన్నారు. సమగ్ర సర్వేల ద్వారా ఎన్నికల ఫలితాలను కూడా అంచనా వేయడం మరో ముఖ్య అంశమన్నారు. ఇలా ఎన్నికల ప్రచార సమయంలో డిటెక్టివ్‌ల పాత్ర ఇటీవల గణనీయంగా పెరిగిందని తెలిపారు.

## నన్ను క్షమించండి..నా మాటలు వెనక్కి తీసుకుంటున్నా: కేంద్రమంత్రి

**బెంగళూరు, మార్చి 20:** రామేశ్వరం కెఫే బాంబు పేలుడు కేసులో నిందితుడికి సంబంధించిన ప్రాంతం గురించి కేంద్రమంత్రి శోభా కరంద్లాజే చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. దాంతో మంత్రి క్షమాపణలు చెప్పాల్సివచ్చింది. తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకుంటున్నట్లు పోస్టు పెట్టారు. ఇంతకీ ఏం జరిగిందంటే.. నిందితుడు మల్నాడు వాసి అని, గతంలో తమిళనాడులోని కృష్ణగిరి అటవీ ప్రాంతంలో ఆయుధాలను వినియోగించడంలో ఇచ్చే శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నాడని ప్రాథమికంగా తేలింది. దాంతో మంత్రి చేసిన వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అనుసరిస్తోన్న బుజ్జగింపు రాజకీయాలే కారణమంటూ విమర్శలు చేశారు. ఈ ఆరోపణలపై స్టాలిన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆమెపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తన వ్యాఖ్యలు దుమారం రేపడంతో సామాజిక మాధ్యమాల వేదికగా ఆమె క్షమాపణలు తెలియచేశారు. 'నేను చేసిన వ్యాఖ్యలు ఏ ఒక్క వర్గాన్ని ఉద్దేశించినవి కాదని తమిళనాడు ప్రజలకు స్పష్టత ఇవ్వాలని అనుకుంటున్నాను. కృష్ణగిరిలో శిక్షణ పొందిన నిందితుడిని ఉద్దేశించే నేను మాట్లాడాను. అయితే నా మాటలు కొందరిని బాధించాయని అర్థమైంది. అందుకు క్షమాపణలు తెలియచేస్తున్నాను. నా వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నాను' అని ఆమె పోస్టు పెట్టారు. ఈ నెల ఒకటో తేదీన బెంగళూరులోని బ్రూక్‌ఫీల్డ్‌లో ఉన్న రామేశ్వరం కెఫేలో బాంబు పేలిన ఘటనలో 9 మంది గాయపడిన విషయం విదితమే.

## కల్తీమద్యం సేవించి నలుగురు మృతి


**చండీగఢ్, మార్చి 20:** పంజాబ్ రాష్ట్రంలో మరోసారి కల్తీ మద్యం వ్యవహారం కలకలం రేపింది. సంగ్రూర్ జిల్లాలో కల్తీ మద్యం సేవించి నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఈ మేరకు పోలీసులు వివరాలు వెల్లడించారు. దిర్బా పోలీసుస్టేషన్ పరిధిలోని గుజ్రాన్ గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు వెల్లడించారు. కాగా, ఏప్రిల్ 2023లో సంగ్రూర్‌లో నకిలీ మద్యం తాగి ముగ్గురు వ్యక్తులు మరణించారు అదే విధంగా 2020 ఆగస్టులో రాష్ట్రంలోని మూడు జిల్లాల్లో లూథియానాకు చెందిన ఓ దుకాణం తయారు చేసిన మద్యం తాగి కనీసం 112 మంది ప్రాణాలు కోల్పోయారు.

## ఎన్‌కౌంటర్ స్పెషలిస్టుకు జీవిత ఖైదు



**ముంబయి,మార్చి 20:** నకిలీ ఎన్ కౌంటర్‌కేసులో మహారాష్ట్రకు చెందిన మాజీ పోలీసు అధికారి ప్రదీప్ శర్మకు జీవితఖైదు పడింది. 2006లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో గ్యాంగ్‌స్టర్ చోటారాజన్ అనుచరుడు రామ్‌నారాయణ్ గుప్తాను ప్రదీప్ కాల్చి చంపిన కేసులో ఆయనకు ఈ శిక్ష ఖరారు చేశారు. ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్‌గా వంద మందకి పైగా గ్యాంగ్‌స్టర్లను మట్టుపెట్టి, ఇప్పుడు దోషిగా మిగిలారు. ఇంతకీ ఎవరీ ప్రదీప్‌శర్మ? ప్రదీప్ శర్మ 1983లో పోలీసు ఉద్యోగంలో చేరారు. ముంబయి అండర్ వరల్డ్ డాన్ చోటా రాజన్, ఇతర గ్యాంగ్‌స్టర్లకు చుక్కలు చూపించారు. ఒకే ఏడాదిలో రాజన్ అనుచరుడు వినోద్ మట్కర్, దావూద్ ఇబ్రహీంకు చెందిన డి.కంపెనీ గ్యాంగ్ స్టర్ సాదిక్ కాలియాను ఎన్‌కౌంటర్లలో కాల్చి చంపారు. 2003లో తిరిగి బాధ్యతలు స్వీకరించడం గమనార్హం. నకిలీ ఎన్‌కౌంటర్ కేసులో 2010లో ఆయన్ను అరెస్టు చేశారు. ఆ ఎన్‌కౌంటర్‌లో రామ్‌నారాయణ్ గుప్తా అలియాస్ లఖన్ భయ్యా మృతి చెందారు. ఈ కేసును విచారించి న్యాయస్థానం జైలు శిక్ష విధించింది. నాలుగు సంవత్సరాల శిక్షఅనంతరం 2013లో బయటకు వచ్చారు. 2019లో తన పోలీసు ఉద్యోగానికి రాజీనామా చేసిన ఆయన శివసేనలో చేరారు. తర్వాత పార్టీ అసెంబ్లీలో పోటీ చేసి, ఓటమని చవిచూశారు. ఇదిలా ఉండగా మూడేళ్ల క్రితం దక్షిణ ముంబయిలో ప్రముఖ పారిశ్రామికవేత్త ముకేశ్ అంబానీ ఇంటికి సమీపాన పేలుడు పదార్థాన్ని గుర్తించిన ఘటన సంచలనం సృష్టించింది. ఆ వాహన యజమానిగా చెబుతున్న హిరేన్ మన్‌సుఖ్ శవమై కనిపించాడు. ఈ కేసుల విచారణ సమయంలో ప్రదీప్ పేరు వెలుగులోకి వచ్చింది. వీటికి సంబంధించి 2021లో జాతీయ దర్యాప్తు సంస్థ అరెస్టు చేసింది. ఒటిటి సిరిస్ ముంబయి మాఫియా పోలీస్ వర్సెస్ అండర్ వరల్డ్ తో 2023లో ఆయన పేరు మరోసారి తెరపైకి వచ్చింది. శర్మ, ఆయన బృందం ముంబయిలో డి-కంపెనీని ఎలా అణచివేసిందో అందులో చూపించారు. అందులో ప్రతీప్ శర్మ పాత్రలో ఆయనే నటించడం విశేషం. తాజాగా రామ్ నారాయణ్ గుప్తా ఎన్‌కౌంటర్ కేసులో దోషిగా నిర్ధారించిన బాంబేహైకోర్టు జీవిత ఖైదు విధిస్తూ తీర్పు ఇచ్చింది. మూడువారాల్లో లొంగిపోవాలని ఆదేశించింది. అలాగే ప్రదీప్ నిర్దోషిగా ప్రకటిస్తూ 2013లో కింద కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టు తప్పు పట్టింది. ఇదే కేసుకు సంబంధించిన పోలీసు సిబ్బందితో సమారు 13 మందికి జీవిత ఖైదీ విధిస్తూ కింద కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. మరో ఆరుగురికి ఆ శిక్షను రద్దు చేసి నిర్దోషులుగా ప్రకటించింది.

## స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి వరుణ్ గాంధీ!



**లక్నో, మార్చి 20:** దేశంలో ఎన్నికల హడావిడీ ఉంది. లోక్‌సభతోపాటు పలు రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలు జరుగనుండటంతో జాతీయ పార్టీలతో పాటు ప్రాంతీయ పార్టీలన్నీ అభ్యర్థుల ఎంపిక, ప్రచారాలపై దృష్టి సారించాయి. దీంతో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. తమకు టెకెట్ దక్కుతుందని గంపెడు ఆశలు పెట్టుకున్న వారికి సీటు రాకపోవడంతో తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్వతంత్ర్యగా లేదా వేరే పార్టీ తీర్థం పుచ్చుకొనైనా పోటీ చేసేందుకు సిద్ధపడుతున్నారు. ఈ క్రమంలో బిజెపి నేత వరుణ్ గాంధీ వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఉత్తరప్రదేశ్‌లోని ఫిలిబిత్ నుంచి బిజెపి లోక్‌సభ ఎంపీగా ఉన్నారు. అయితే కొంతకాలంగా వరుణ్ కాషాయ పార్టీ విధానాలపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. దీంతో ఈ సారి లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి టికెట్ ఇచ్చేందుకు సుముఖంగా లేనట్లు ప్రచారం నడుస్తోంది. పిలిభిత్ స్థానం నుంచి బిజెపి తకు టిక్కెట్ ఇవ్వకపోతే స్వతంత్ర్య అభ్యర్థిగా లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఫిలిబిత్ స్థానానికి నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలను ఆయన ప్రతినిధులు ఢిల్లీ నుంచి యూపీకి ఇప్పటికే తీసుకొచ్చారని పేర్కొన్నాయి. ఫిలిబిత్ స్థానానికి బిజెపి ఇంకా అభ్యర్థిని ఖరారు చేయలేదు. ఉత్తరప్రదేశ్ బీజేపీ ఇప్పటికే పలువురు అభ్యర్థులను ప్రకటించింది. అంబేద్కర్ నగర్ నుంచి బీఎస్పీ మాజీ ఎంపీ రితేష్ పాండేని పోటీకి దించగా.. హేమమాలిని, రవి కిషన్, అజయ్ మిశ్రాతేని, మహేష్ శర్మ, ఎస్పీఎస్ బాఘెల్, సాక్షి మహారాజ్‌లను తమ స్థానాల నుంచి మరోసారి అవకాశం ఇచ్చింది. ప్రధాని నరేంద్ర మోడీ తన పార్లమెంటరీ నియోజకవర్గమైన వారణాసి నుంచి, కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ లక్నోనుంచి, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ అమేథీ నుంచి పోటీ చేయనున్నారు. కాగా, ఉత్తర ప్రదేశ్‌నుంచి బిజెపి ఎంపీగా ఉన్న వరుణ్ గాంధీ బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాలపై పలు సందర్భాల్లో తన అసమ్మతి గళాన్ని వినిపిస్తూ వస్తున్నారు.

21-3pg6exHMNWJQE.qxd:21-3pg6exHMNWJQE.qxd 01/01/01 7:57 AM Page 1



# సిఎం జగన్ పోరాటాలు చేయకుండానే బలహీనవర్గాలకు అండగా నిలిచారు: ఎంపి ఆర్.కృష్ణయ్య



**విజయవాడ,మార్చి20,ప్రభాతవార్త:** బీసీ,ఎస్సీ,ఎస్టీ.మైనార్టీలకు చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయనంతగా మేలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కు దక్కుతుందని వైకాంగ్రెస్‌పార్టీ రాజ్యసభ సభ్యుడు,జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అన్నారు.బుధవారం ఆయన విజయవాడలో వైకాంగ్రెస్ పార్టీ నాయకుడు,తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త దేవినేని అవినాష్‌తో సమావేశమయ్యారు.రాజకీయంశాలపై మాట్లాడారు.అనంతరం ఆర్ కృష్ణయ్య మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత సమర్ధవంతంగా పనిచేస్తోందన్నారు.బడుగు, బలహీనవర్గాలకు అండగా నిలుస్తోందన్నారు.50 ఏళ్ళ నుంచి బీసీల కోసం పోరాటాలు చేస్తున్నామన్నారు.12 వేల ఉద్యమాలను చేసామన్నారు.2 వేల జీవోలు సాధించామన్నారుఎటువంటి పోరాటాలు చేయకుండానే బీసీ ఎస్సీ,ఎస్టీ మైనార్టీలకు ఆఖరికి అగ్రవర్ణ పేదలకు సీఎం జగన్ అన్ని విధాలుగా అండగా ఉన్నారన్నారు.

సీఎం జగన్ చూసి దేశంలోని ఇతర రాష్ట్రాల సీఎంలు ఆశ్చర్యపోతున్నారన్నారు. సీఎం జగన్‌కి ఉన్నంత ధైర్యం ,సాహసం, నిజాయితీ ఎవరికి లేవన్నారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీలకు చరిత్రలో ఎప్పుడు చేయనంత మేలు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలు మమ్మల్ని ఓట్లు బ్యాంకులుగానే చూసాయన్నారు.సీఎం జగన్ మాత్రమే తన కుటుంబంలా చూసుకున్నారన్నారు.

వైఎస్ జగన్‌ను మళ్ళీ సీఎంగా చూసుకోవాలన్నారు. ప్రజల అభివృద్దే సీఎం జగన్ అభివృద్ధి, ప్రజలు దేవుడి ఫోటోతో పాటు సీఎం జగన్ ఫోటోన పెట్టుకుంటున్నారు. నేను కర్నూలులో స్వయంగా చూసానన్నారు. సీఎం జగన్ రాజకీయ నాయకుడు కాదన్నారు. సంఘ సంస్కర్త అన్నారు. ఏపీ సీఎంగా జగన్‌నే మళ్ళీ గెలవాలన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే ఆంధ్రప్రదేశ్‌కు మహర్దశ

## రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి అప్పారావు



**జగ్గయ్యపేట, మార్చి 20, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌కు మహర్ధశ రావాలంటే అది కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతుందని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెప్పించే సత్తా కూడా కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉన్నదని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉద్ఘాటించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో బుధవారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన నియోజకవర్గ పార్టీ కార్యకర్తల సమావేశంలో నాలుగు మండలాల నుండి నాయకులు, కార్యకర్తలు, సిపిఐ స్థానిక నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బొర్రా కిరణ్, విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు, రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి అప్పారావు, సీనియర్ నాయకులు రేపాల మోహనరావు, దాచేపల్లి వీరభద్రరావు, పాలేటి సతీష్, నాగేశ్వరరావు, నంజాల ధనుంజయరావు, ఎస్‌డి వాజవలి, సన్నే రామారావు, బాషా, కుమారస్వామి, సిపిఐ నాయకులు శివాజీ తదితరులు పాల్గొన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం అందించాలని, రాష్ట్రంలో గాడితప్పిన పరిపాలనను సరిదిద్దటంతోపాటు వ్యవస్థలను పునర్వ్యవస్థీకరణ చేయటం జరుగుతుందన్నారు. అధికారమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త శ్రమించాలని నేతలు పిలుపునిచ్చారు.

కాగా పలు గ్రామాల నుండి సమావేశానికి విచ్చేసిన బిజెపి, వైఎస్‌ఆర్‌సిపి కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారిని పార్టీ కండువాలతో నేతలు స్వాగతించారు.

# జంట హత్యల కలకలం!

## - ఒకరితో పరిచయం.. మరొకరితో చనువే హత్యలకు ప్రధాన కారణం

## - ఘటనా స్థలాన్ని పరిశీలించిన అడిషనల్ ఎస్పి, డిఎస్పిలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, పిఠాపురం, మార్చి 20, ప్రభాతవార్త :** గొల్లప్రోలు మండలంలోని చేబ్రోలు గ్రామ శివారు లక్ష్మీపురం పంట పొలాల్లో బుధవారం జరిగిన జంట హత్యలు కలకలం రేపాయి. ఘటనా స్థలాన్ని అడిషనల్ ఎస్పి భాస్కరరావు, డిఎస్పి హనుమంతరావు, ట్రైనింగ్ డిఎస్పీ ప్రమోద్, సిఐ శ్రీనివాస్ పరిశీలించారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చేబ్రోలుకు చెందిన పి.శ్రీను (45), పి.లోవమ్మ (35)ను అదే గ్రామానికి చెందిన ఎల్ నాగబాబు పంట పొలంలో కత్తితో విచక్షణారహితంగా నరకడంతో ఇరువురు సంఘటన స్థలంలోనే మృతి చెందారని తెలిపారు. అనంతరం గ్రామంలోకి వెళ్లి మృతురాలు లోవమ్మ తల్లి రామలక్ష్మి పైన కూడా కత్తితో దాడి చేశాడు. ఆమెను వైద్యం కోసం తొలుత పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గత కొంత కాలంగా లోవమ్మ తన భర్తతో విభేదాలు కారణంగా దూరంగా ఉంటూ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. ఆమెకు ఒక కూతురు వివాహం అయ్యింది. ఇద్దరు కొడుకులు ఉన్నారు. నాగబాబు కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఆయనకు భార్య , ఇద్దరు కుమార్తెలు, ఒక కొడుకు ఉన్నారు. మృతుడు శ్రీను వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. భార్య, ఇద్దరు కొడుకులు ఉన్నారు. లోవమ్మ, నాగబాబులు గత కొంత కాలంగా సహజీవనం సాగిస్తున్నారని, నాగబాబును దూరం పెట్టడమే కాక శ్రీనుతో చనువుగా ఉండటం గమనించి ఇద్దరి మధ్య తరచూ గొడవలు అయ్యాయి. ఈ నేపథ్యంలో బుధవారం బెండకాయలు కోసేందుకు లోవమ్మ, శ్రీను పొలంలోకి పనికి వెళ్లింది.దాంతో తీవ్ర ఆగ్రహానికి లోనైన నాగబాబు పక్కా ప్రణాళికతో మాటువేసి ఈ హత్యలకు పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, పరారీలో ఉన్న నిందితుడు కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

# రత్నం విద్యాసంస్థల అధినేత కేవి రత్నం కన్నుమూత



**నెల్లూరు, మార్చి20 ప్రభాతవార్త-విద్య** నెల్లూరు, తిరుపతి,చిత్తూరు జిల్లాలో ఎంతో ప్రసిద్ధి కలిగిన రత్నం విద్యాసంస్థల అధినేత కేవి రత్నం(79) బుధవారం కన్నుమూశారు. గత కొద్దిరోజులుగా అనారోగ్యకారణాలతో బాధపడుతున్న ఆయన బుదవారం మృతి చెందారు. 1943 మే23న చలపనాయుడుపల్లి అనే కుగ్రామంలో జన్మించిన ఆయన అంచలంచలుగా ఎదిగి నెలూరు నగరంలోని విఆర్ కళాశాలలో అద్యాపకులుగా పనిచేశారు. అనంతరం జయంతి ట్యూటోరియల్‌ను ప్రారంభించిచారు. అప్పటి నుండి రత్నం విద్యాసంస్థలను ఏర్పాటుచేసి మూడు జిల్లాల్లో విస్తరించారు. ప్రస్తుతం వందల మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తుండగా వేలమంది విద్యార్థులు ఆయా విద్యాసంస్థల్లో అభ్యశిస్తున్నారు. కాగా రత్నం మాస్టార్ మృతి పట్ల పలువురువారి విచారాన్ని వ్యక్తంచేశారు. మరి కొందరు ఆయన పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో వైకాపా నెల్లూరు పార్లమెంట్ అభ్యర్ధి విజయసాయిరెడ్డి, నెల్లూరూరల ఎమ్మెల్యే ఆదాల ప్రభాకర్‌రెడ్డి, వైకాపా జిల్లా అధ్యక్షులు, తూరు ్వరాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, విజయాడెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, తెలుగుదేశం పార ్లమెంట్ అభ్యర్ధి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు తెలుగుదేశం అభ్యర్ధి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, కార్పోరేషన్ మేయర్ స్రవంతి దంపతులు, జెడ్పీ చెర్మన్ ఆనం అరుణమ్మ దంపతులు, శ్రీసిటీ ఎండీ రవీంద్రారెడ్డి, కోటంరెడ్డి బ్రదర్స్ తదితరులు ఉన్నారు.

# అందరి సహకారంతో శివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతమయ్యాయి

## - సాంస్కృతిక కార్యక్రమాలకు విశేష స్పందన - నిర్వాహకుల తీరు అభినందనీయం:ఇఒ నాగేశ్వరరావు

**శ్రీకాళహస్తి,మార్చి 20 ప్రభాతవార్త** శ్రీకాళహస్తిలోని అన్ని శాఖల అధికారుల సహకారంతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతమయ్యాయని ఆలయ కార్య నిర్వహణాధికారి ఎస్.వి. నాగేశ్వరరావు అన్నారు.ఇక సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలో పలు మార్పులు చేసామన్నారు. ముఖ్యంగా దూర్జటి కళాప్రాం గణంను ప్రజలు అందుబాటులో ఉండేటట్లు రాజ గోపురం పక్కన ఏర్పాటు చేయటంతో విశేష స్పందన వచ్చిందన్నారు. ఉత్సవాల నిర్వహణకు తాము కొత్త అయినప్పటికి సిబ్బంది తమ ఇంటి కార్యక్రమంలా చేపట్టారన్నారు. ఓ వైపు ఉత్సవాల నిర్వహణతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను యుద్ధ ప్రాతిపదికపై చేపట్టడంలో తమ ఇంజనీరింగ్ శాఖ పరుగులు తీసిందన్నారు. ఇక పారిశుద్ధ్యం పర్యవేక్షణలో మున్సిపల్ శాఖ తీరు,శాంతి భద్రతల నిర్వహణలో పోలీసుశాఖ చొరవ ఎంతో అభినందనీయం అని ఇఓ వివరించారు. శ్రీకాళహస్తిలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో సాంస్కృతిక కార్యక్రమాలకు ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంటుంది. ఈ ఏడాది సాంస్కృతిక కార్యక్రమాల వేదికను రాజగోపురం వద్దకు మార్చటంతో ఎంతో ప్రాధాన్యత చోటు చేసుకుంది. ట్రాఫిక్ సమస్య లేకుండా భక్తులు అన్ని కార్యక్రమాలు తిలకించే అవకాశం కల్గింది. అయితే సెలబ్రెటీలు లేని శివరాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు గత 20 సంవత్సరాల్లో ఇదే మొదటి సారి అని చెప్పవచ్చు.ఇక ఈ కార్యక్రమాలను రిటైర్డ్ ఉపాధ్యాయుడు పోలసామి స్వర్ణమూర్తి సారథ్యంలో నిర్వహించారు. కార్యక్రమాల ఎంపిక నుంచి పాలకుల ఆదేశాలతో రూపకల్పన చేసారు.ఈ వేదికను సమర్థవంతంగా నిర్వహించటం ఎంతో కష్టమైన పని. కళాకారులను దేవస్థానం సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ సకాలంలో కార్యక్రమాలు నిర్వహించటం ఎంతో క్లిష్టమైనదన్నారు.అయితే రేయింబవళ్ళు వీటిపై దృష్టి సారించిన స్వర్ణమూర్తి ఎంతో సంయమనంతో ఎవ్వరికి ఇబ్బంది లేకుండా నిర్వహించారు. అంతేకాక గతంలో 13రోజుల్లో కేవలం ఒకే ఒక రోజు 24గంటలు కార్యక్రమాలు నిర్వహించే వారు. కానీ ఈ ఏడాది స్వర్ణమూర్తి చొరవతో ఐదు రోజుల పాటు నిరాటకంగా కార్యక్రమాలను రూపకల్పన చేసుకొని అమలు చేసారు. సుమారు 600 మంది దరఖాస్తు చేసుకోగా సుమారు 250మంది కళాకారులకుఅ వకాశం కల్పించారు. 24గంటలు నిర్వహించిన ఐదు రోజులు స్వర్ణమూర్తి అక్కడే ఉంటూ నిర్వాహకుడుగా వ్యాఖ్యాతగా నిర్వహించటం ఆయనలోని జవాబుదారి తనానికి నిదర్శనం అని చెప్పవచ్చు.ఎంతో సంయమనం పాటిస్తూ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించారు.దేవస్థానం సిబ్బంది కూడా నిర్వహించలేని కార్యక్రమాలను స్వర్ణమూర్తి నిర్వహించారని చెప్పవచ్చు.



ధూర్జటి కళావేదికపై సాంస్కృతిక కార్యక్రమాల దృశ్యం(ఫైల్‌ఫోటో)

# విఆర్ఓ అశోక్‌పై దాడి అమానుషం

**విజయవాడ, మార్చి 20, ప్రభాత'వార్త' :** సత్య సాయిజిల్లా ధర్మవరం లక్ష్మీ చెన్నకేశవపురంలో ఒక ప్రభుత్వ స్థలం కబ్జా విషయంపై ప్రశ్నించిన 26వ వార్డు సచివాలమ విఆర్ఓ అశోక్‌పై సాకే నరసింహులు అనే వ్యక్తి దాడి చేయడం అమానుషయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారులు సంఘం రాష్ట్రాధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు తీవ్రంగా ఖండిస్తున్నట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో గత కొంతకాలంగా రాజకీయ నాయకులు రాష్ట్రవ్యాప్తంగా భూకబ్జాలకు పాల్పడుతున్నారన్నారని ఆరో పించారు. ఎన్నో మార్లు తాము ఖండించి నప్పటికి తిరిగి పునరావృతమవుతున్నాయని, ఇలా దాడులకు పాల్పడే వారిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయాలని చాలామార్లు కోరామని తెలిపారు. ఏదైనా కింది స్థాయి అధికారికి ఇబ్బంది వస్తే మండలస్థాయి, డివిజన్ స్థాయి, జిల్లాస్థాయి అధికారులు, తోడుగా ఉద్యోగులకు అండగా వుండకుండా కేవలం రాజకీయ నాయకులకు భయపడి కిందిస్థాయి ఉద్యోగులను ఇబ్బంది పెట్టడం తగదన్నారు. ఈ తరహా దాడులు చేసేవారిపై ఎన్నికల కమీషనర్ దృష్టిపెట్టి ఆయా అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రేడ్2 విఆర్ఓల ప్రొబెషన్‌కు సంబంధించి ఈనెల 14న సర్వేఎగ్జాంస్, సిపిటి పాస్ కాని వారికి దాదాపు 850 మందికి ఒక సంవత్సరం సర్వే ఎగ్జాంస్, ఇతర ఎగ్జామ్స్ పాస్ కావడానికి అవకాశం కల్పిస్తూ, ప్రభుత్వం ఒక మెమొ ఇచ్చారని, ఈ లోపలవారందరికి ప్రొబేషన్ డిక్లేర్‌చేయాలని ఆదేశాలిచ్చారన్నారు. అయినా జిల్లా అధికారులు మాత్రం తమకు భూ పరిపాలనా శాఖ ఉన్నతాధికారుల నుండి ఉత్తర్వులు రాలేదని, అప్పటివరకు తామేమీ చేయలేమని తేల్చిచెప్పారన్నారు. దీనిపై తాము భూపరిపాలనాశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళామన్నారు.

# భక్తులకు సౌకర్యాల కల్పనపై ఇఒ సమీక్ష



**ఇంద్రకీలాద్రి, మార్చి 20, ప్రభాత'వార్త' :** దుర్గమ్మను దర్శించుకోటానికి ఇంద్రకీలాద్రి కి వస్తున్న భక్తులకు రాబోయే వేసవి కాలంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఇఓ కెఎస్ రామారావు అధికారులను ఆదేశించారు. బుధవారం ఈ మేరకు ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించి శ్రీ కనకదుర్గ మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో భక్తులకు చేరువ చేయడం కోసం పూజలు లైవ్, కనకదుర్గ మాసపత్రికను భక్తులకు చేరువ చేయడం, ఆదాయం మెరుగు పరుచుట, వసతి గదులు, శానిటేషన్, అభివృద్ధి పనులు, రవాణా మెరుగుపరుచుట, ప్రోటోకాల్, విరాళములు తదితర అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించారు. భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. కార్యక్రమంలో ఆలయ ఇంజనీర్లు కెవిఎస్‌కోటేశ్వరరావు, లింగం రమాదేవి, ఇంజనీరింగ్‌సిబ్బంది, ఏఇఓలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఎన్డీఏ కూటమిదే విజయం

## 600 మంది ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలను పొట్టనబెట్టుకున్న వైఎస్సార్సీ

## - మీడియాతో టిడిపి అధికార ప్రతినిధి నాగుల్ మీరా ఆగ్రహం



**అమరావతి, మార్చి 20, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్నికల సంఘం వైకాసికి ఫ్యాన్ గుర్తును రద్దుచేసి గొడ్డలి గుర్తు కేటాయించాలని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగూల్ మీరా ఎద్దేవా చేశారు. బుధవారం ఆయన పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.. సొంత బాబాయిని గొడ్డలితో చంపిన వాళ్ల నాయకులను వైసిపి కార్యకర్తలు ఆదర్శంగా తీసుకున్నారని అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో మొన్న కర్నూలుజిల్లా చాగలమర్రిలో ఇమామ్ హుస్సేన్‌పై వైసిపి కార్యకర్తలు గొడ్డలితో దాడిచేసి హతమార్చారన్నారు.. తాజాగా గిద్దలూరులో గిరిజన యువకుడు మునెయ్యను గొడ్డలితో నరికి చంపారన్నారు. ఎన్నికల సంఘం వైసిపికి ఫ్యాన్ గుర్తును రద్దుచేసి గొడ్డలి గుర్తును కేటాయించాలని అన్నారు. జగన్‌కు ఓట్లేసి గెలిపించిన పాపానికి, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు దాడులు, హత్యలు రిటర్న్ గిఫ్ట్‌గా ఇస్తున్నారని ధ్వజమెత్తారు.. అయిదేళ్ల వైసిపా పాలనలో 600 మంది ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలు హత్యకు గురయ్యారని తెలిపారు. ఈ కేసుల్లో పోలీసులు ఎంతమందిపై చర్యలు తీసుకున్నారు? అని నిలదీశారు. పోలీసులు వైసిపి కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారని అన్నారు. వైసిపికి తొత్తులుగా పనిచేస్తూ చట్ట ఉల్లంఘనకు పాల్పడిన అధికారుల పేర్లు మా నాయకుడు లోకేష్ రెడ్‌బుక్‌లో రాసుకున్నారని తెలిపారు. మరో 50 రోజుల్లో ప్రజల ఆశీర్వాదంతో టిడిపి,జనసేన, బిజెపి కూటమి అధికారంలోకి వస్తుందన్నారు. తప్పుచేసిన ఏ అధికారిని వదలం అని అనాననరు. చంద్రబాబు సిఎం అయితేనే తప్ప, రాష్ట్రాభివృద్ధి సాధ్యం కాదన్నారు. టిడిపి పానలో ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో నెంబర్ 1 స్థానంలో ఉన్న ఎపి .నేడు వైసిపి పాలనలో హత్యలు, దౌర్జన్యాలు, దోపడీల్లో నెంబర్ 1 స్థానంలో ఉందన్నారు. దాచేపల్లిలో పట్టపగలు ముస్లిం యువకుడిపై వైసిపి గూండాలు దాడిచేశారన్నారు. అల్లా.. అల్లా.. అని అరుస్తూనే.. కనీసం జాలిలేకుండా కిరాతకంగా ప్రవవర్తించారని తెలిపారు. వైసిపి పాలనలో ఏ ఒక్క వర్గం సంతోషంగా లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలు ఎపుడు పోలింగ్ డేట్ వస్తుందా? చంద్రబాబుని సిఎంగా చేద్దామా? అని ఎదురుచూస్తున్నారని అన్నారు. కొంతమంది ఎస్పీలు,ఉన్నతాధికారులు వైసిపికి తొత్తులుగా పనిచేస్తున్నారని ధ్వజమెత్తారు ఎన్నికలు ఎపుడు వచ్చినా,... ఎన్డీయే కూటమిదే విజయం అని నాగూల్ మీరా ధీమా వ్యక్తం చేశారు.

# మైనర్ బాలికపై బాలుడి అత్యాచారం

## - గర్భం దాల్చిన పదో తరగతి విద్యార్థిని

**కొత్తగూడెం, మార్చి 20 - ప్రభాతవార్త:** జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న సుజాతనగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న మైనర్ బాలికపై అదే పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థి అత్యాచారానికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే సదరు మైనర్ బాలిక గర్భం దాల్చింది. ఈ నెల 18వ తేదీ నుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. అయితే పరీక్ష రాసేందుకు వెళ్లిన సదరు బాలిక పరీక్షా కేంద్రంలో కళ్లు తిరిగి పడిపోవడంతో వెంటనే ఆస్పత్రిని తీసుకెళ్లారు. అక్కడి వైద్యులు ఆమెను పరీక్షించగా బాలిక గర్భవతి అని తేలింది. ఈ విషయం విన్న తల్లిదండ్రులు, ఇటు ఉపాధ్యాయులు అవాక్కయ్యారు. అయితే సదరు బాలికను ప్రశ్నించగా తనతో పాటు చదువుకునే మైనర్ బాలుడే ఇందుకు కారణమని చెప్పింది. అయితే సుజాతనగర్ పోలీసులు సదరు బాలుడిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ ఘటనపై ఐసీడీఎస్ అధికారులు విచారణ చేస్తున్నారు. ఈ విషయమై సుజాతనగర్ ఎస్సై జుబేదాను వివరణ కోరగా... అయితే ఈ విషయమై బాలిక తల్లిదండ్రులు సదరు విద్యార్థిపై ఫిర్యాదు చేశారు. అయితే పూర్తి విచారణ జరుగుతోంది. ఎఫ్ఐఆర్ నమోదు చేస్తాం.

# పెద్దాపురం లలితా రైస్‌మిల్‌లో ఇద్దరు కార్మికులు మృతి

## - ప్రమాదంలో చనిపోయిన కార్మికులు ఒక్కొక్కరికి రూ.25లక్షలు నష్టపరిహారం చెల్లించాలి: సిఐటియు డిమాండ్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 20, ప్రభాతవార్త :** పెద్దాపురం శ్రీ లలితా ఎంటర్ప్రైజెస్ ఇండస్ట్రీ నందు జరిగిన ప్రమాదంలో చనిపోయిన మహిళా కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25లక్షలు పరిహారం చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దువ్వ శేష బాబ్జి, చెక్కల రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. పెద్దాపురం మండలం, ఏపీఐఐసీ పరిధిలో గల లలితా రైస్‌మిల్ నందు బుధవారం పరిశ్రమ లోపల లోడ్ చేసి ఉన్న లారీని రివర్స్ చేస్తూ ఉండగా ఇద్దరు మహిళా కార్మికులపైకి లారీ దూసుకెళ్లడంతో అక్కడికక్కడే కామిశెట్టి కామేశ్వరి ( పెదాపురం ) మోటుపల్లి నాగరత్నం ( కట్టమూరు) అనే ఇద్దరు కార్మికులు అక్కడికక్కడే చనిపోయారు. ప్రమాదానికి యాజమాన్య నిర్లక్ష్యమే కారణమనిభద్రతా చర్యలపై ఎటువంటి తనిఖీలు నిర్వహించక పోవడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 25లక్షలు నష్ట పరిహారం చెల్లించాలని, భద్రత చర్యల పట్ల నిర్లక్ష్యం వహించిన యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

# మానవ జీవన గమనంలో కీలకపాత్ర పోషిస్తున్న బౌద్ధమతం

## ఉపకులపతి ఆచార్య పి.రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 20,ప్రభాతవార్త :** ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వివిధ మతాల్లో బౌద్ధమతం శాంతియుత మతంగా నిలుస్తుందటంలో సందేహం లేదని అమెరికాలోని కొలరాడో విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఫెడరిక్ లారెన్స్ కూలిడ్జ్ అన్నారు.ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని బుద్ధిజం విభాగం ఆధ్వర్యంలో బుద్దిస్ట్ ఫిలాసఫీ ఆఫ్ మైండ్ అండ్ కాగ్నిటివ్ సైన్స్ విత్ హ్యూమన్ మోరల్ ఎక్స్‌పీరియన్స్ అనే అంశంపై మూడు రోజుల గ్లోబల్ సెమినార్ బుధవారం ప్రారంభమైంది.కార్యక్రమానికి రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ అధ్యక్షత వహించారు. కీలకోపన్యాసకులుగా పాల్గొన్న ఆచార్య ఫెడరిక్ లారెన్స్ కూలిడ్జ్ మాటా ్లడుతూ బౌద్ధమతంలో హిందూ,జైన వంటి ఇతర మతాల భాగస్వామ్యం చేయబడినట్లు పేర్కొన్నారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఉపకులపతి ఆచార్య పి.రాజశేఖర్ మాట్లాడుతూ మానవ జీవన గమనంలో బౌద్ధమతం కీలకపాత్ర పోషిస్తుందన్నారు.క్రైస్తవం,హిందూ,పార్ ్సి,జైన్ వంటి మతాలతో పోలిస్తే బౌద్ధానిన సులభంగా అర్ధం చేసుకోగలమని వివరించారు.బౌద్ధమతంలో శాంతి,దయ,సహాయం వంటివి కనిపిస్తాయని పేర్కొన్నారు.ప్రపంచ నలుమూలలనుంచి వచ్చిన 16మంది విదేశీయులతో విశ్వవిద్యాలయ చరిత్రలో బుద్ధిజం సదస్సు నిలిచిపోతుందని సంతోషం వ్యక్తం చేశారు.సదస్సు డైరెక్టర్ ఆచార్య ఎల్.ఉదయ్‌కుమార్ సదస్సు ఉద్దేశ్యాలను,లక్ష్యాలను వివరించారు.సదస్సులో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సీహెచ్‌స్వరూపరాణి ,తైవాన్,వియత్నాం,అమెరికా,లావోస్ ,జపాన్,మయన్మార్, నేపాల్,శ్రీలంక వంటి దేశాల నుంచి 16మంది విదేశీ అధ్యాపకులు,ఐఐటిల నుంచి 17మంది అధ్యాపకులు, కేంద్రీయ విశ్వవిద్యాలయాల నుంచి 20మంది,రాష్ట్ర స్థాయి యూనివర్సిటీల నుంచి 32మంది సదస్సుకు పరిశోధనా పత్రాలు పంపించారని పేర్కొన్నారు.ఈ సదస్సులో బుద్ధిజం విభాగం అధ్యాపకులు డాక్టర్ దిలీప్‌కుమార్, డాక్టర్ శేషగిరిరావు,వర్సిటీ అధికారులు, విభాగాధిపతులు, అధ్యాపకులు, పరిశోధకులు, మాంకులు పాల్గొన్నారు.




# జయప్రకాష్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం: చంద్రబాబు

**అమరావతి, మార్చి 20, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రగతిశీల, ప్రజాస్వామ్య ఆంధ్రప్రదేశ్ కోసం టిడిపి, జనసేన, బిజెపి కూటమికి మద్దతు ఇవ్వాలనే జయప్రకాష్ నారాయణ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ట్వీట్ చేశారు.. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించటానికి ప్రజానీకం, పలు సంస్థలు అందరూ కలిసిరావాలని చంద్రబాబు కోరారు.

# తప్పులమీద తప్పులు చేస్తున్న పోలీసులు

## - టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమా ధ్వజం

**అమరావతి, మార్చి20, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని కొంత మంది ఐపిఎస్ అధికారులు తాడేపల్లి ప్యాలెస్ ఆదేశాలుపాటిస్తూ వైసిసి వలంటీర్లుగా వ్యవహరిస్తున్నారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. గతంలో అనేక సంఘటనల్లోనూ వీరు పక్కాగా దొరికిపోయినా.. తాడేపల్లి ప్యాలెస్ ఆశీస్సులు ఉండటంతో వీరిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని అనాననరు. రాష్ట్రంలో పోలీసు అధికారుల ఏకపక్ష ధోరణి అంటూ బుధవారం ఇక్కడి పార్టీకేంద్ర కార్యాలయంలోఆయన మీడియాతోమాట్లాడారు. కొద్దిమంది పోలీసు అధికారులకు జగన్‌రెడ్డి ఆశీస్సులు ఉండటంతో బరితెగించి ప్రవర్తిస్తున్నారని తెలిపారు. చిలకలూరిపేటలో ప్రధాని మోడీ పాల్గొన్న కూటమి సభను భగ్నం చేయటానికి ఐపిఎస్ అధికారులే కుట్ర పట్టారని ధ్వజమెత్తారు. దీనిపై ఇప్పటికే రాష్ట్ర ఎనినకల సంఘాలకు ఫిర్యాదు చేశామని తెలిపారు.ఎన్నికల సంఘం స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల్లో మద్యం, మసీదులకు నేరుగా ఓటర్లకు పంపిణీ చేసే బాధ్యత ప్రవీణ్‌కుమార్ తీసుకున్నారని తెలిపారు. పోలీసులు ఇప్పటికే తప్పులపై తప్పులు చేశారన్నారు.

## హైదరాబాద్‌లో విదేశీ టెలిఫోన్ కాల్స్ గోల్‌మాల్

# గుట్టురట్టు చేసిన టాస్క్‌ఫోర్స్, టెలికాం శాఖ

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో విదేశీ టెలిఫోన్ కాల్స్ గోల్‌మాల్ వ్యవహారం మరోసారి బయట పడింది. గల్ఫ్ దేశాలలో వుండే వ్యక్తులు హైద రాబాద్ లోని తమ వారితో గంటల తరబడి మాట్లాడేందుకు ఈ గోల్‌మాల్ రాకెట్ ఉపయోగపడుతుంది. ఇంతకు ముందు పలుమార్లు ఈ తరహా అక్రమాలు బట్టబయ లవగా తాజా గా సంతోష్‌నగర్, బాలాపూర్ కేంద్రంగా ఇద్దరు వ్యక్తులు దీనిని కొనసాగిస్తుండగా టాస్క్‌ఫోర్స్, టెలికాం శాఖ సంయుక్తంగా దాడిచేసి పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఈ అక్రమాలు సాగేందుకు అవసరమయ్యే సామాగ్రిని పెద్ద ఎత్తున జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రశ్మీ పెరుమాళ్ బుధవారం మీడి యాకు వెల్లడించారు. పాతబస్తీలోని యాకూత్‌పురాకు చెందిన హిదాయత్ అలీ (40), బోరబండకు చెందిన ముజహీద్ అహ్మద్ (40)లు కంప్యూటర్ల విని యోగంలో మంచి పరిజ్ఞానం కలిగివున్నారు. ముఖ్యంగా టెలికాం రంగంలో వాడే సాధనాల వాడకం గురించి వీరికి మంచి అనుభవం వుంది. వీటినే పెట్టుబడిగా పెట్టిన ఇద్దరు నేరగాళ్లు కొన్నిరకాల ఉపకరణాలను వాడి విదేశాల నుంచి ముఖ్యంగా గల్ఫ్‌లోని ఖతర్, సౌదీ అరేబియా, దుబాయ్ తదితర ప్రాంతాలలో నివసించే వారు హైదరాబాద్‌లో వుండే తమ కుటుంబీకులతో గంటల తరబడి మాట్లాడేందుకు వీరిద్దరు అవకాశం కల్పిస్తారు. ఇందుకుగానూ ఆయా దేశాల నుంచి ఇక్కడకు వచ్చే అంతర్జాతీయ ఫోన్ కాల్స్‌ను తమ వద్ద వుండే ఉపకరణాల ద్వారా లోకల్ కాల్స్‌గా మార్చి ఎవరికి తెలియకుండా చూడసాగారు. దీనివల్ల టెలికాం శాఖకు కోట్లాది రూపాయల నష్టం వాటిల్లుతుండగా ఒకరకంగా ఇది జాతీయ భద్రతకు ముప్పుగా మారుతోంది. ఈ తరహా రాకెట్‌ను గుర్తించడం టెలికాం శాఖకు కూడా కొంత కష్టంగా మారడంతో నేరగాళ్ల దందా ధూంధాంగా కొనసాగుతోంది. కాగా ఇటీవల హైదరాబాద్‌కు వచ్చే అంతర్జాతీయ కాల్స్‌పై టెలికాం శాఖ నిఘా వుంచగా తేడా కనిపించింది. దీంతో టాస్క్ ఫోర్స్ రంగంలో దిగి మంగళవారం రాత్రి దీనిని రట్టుచేశారు.



తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్ సీ.పీ.రాధాకృష్ణన్ దంపతులు చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో బుధవారం పూజలు నిర్వహించిన దృశ్యం

## భాగ్యలక్ష్మీ ఆలయంలో పూజలు నిర్వహించిన నూతన గవర్నర్

**హైదరాబాద్ (చార్మినార్), మార్చి 20 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్ సీ.పీ.రాధాకృష్ణన్ కుటుంబ సమేతంగా బుధవారం చార్మినార్ శ్రీ భ్యాగలక్ష్మీ మందిరాన్ని సందర్శించారు.గవర్నర్ సీ.పీ. రాధాకృష్ణన్‌కు మందిరం ట్రస్టీ శశికళ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.రాష్ట్ర గవర్నర్ రాధా కృష్ణన్ శ్రీ భాగ్యలక్ష్మీ అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మ వారి ఆశీస్సులు పొందారు.రాష్ట్ర గవర్నర్ సీ.పీ.రాధాకృష్ణన్ చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరానికి విచ్చేసిన సందర్భంగా చార్మినార్ పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

# పాలీసెట్ పరీక్ష వాయిదా

### మే 17కి బదులుగా 24న నిర్వహణ
### ఏప్రిల్ 22వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ
### అపరాధ రుసుంతో ఏప్రిల్ 24 వరకు అవకాశం
### పాలీసెట్ కన్వీనర్ శ్రీనాథ్

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పాలిటెక్నిక్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్(పాలీసెట్)-2024 పరీక్ష తేదిని మార్చుతూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. తొలుత ప్రకటించినట్టుగా మే 17కి బదులుగా మే 24న నిర్వహించాలని నిర్ణయించారు. రాష్ట్రంలో మే 13న లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ఉన్న నేపథ్యంలో పరీక్ష తేదిలో మార్పు చేసినట్టు పాలీసెట్-2024 కన్వీనర్ డాక్టర్ శ్రీనాథ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాలీసెట్-2024 నోటిఫికేషన్‌ను ఫిబ్రవరి 14న కన్వీనర్ డాక్టర్ శ్రీనాథ్ జారీ చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో ఇంజనీరింగ్ డిప్లమా కోర్సులతోపాటు నాన్ ఇంజనీరింగ్, టెక్నాలజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం పాలీసెట్ పరీక్షను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అగ్రికల్చర్ యూనివర్సిటీలోని అగ్రికల్చర్ ఇంజనీరింగ్ కోర్సుల్లో, హార్టికల్చర్ యూనివర్సిటీలోని హార్టికల్చర్ డిప్లమా కోర్సుల్లో అలాగే పశువైద్య యూనివర్సిటీలోని యానిమల్ హజ్బెండరీ అండ్ ఫిషరీస్ కోర్సుల్లో ప్రవేశాల కోసం పాలీసెట్-2024ని నిర్వహించనున్నారు. పాలీసెట్ దరఖాస్తులను ఫిబ్రవరి 15 నుంచే ఆన్‌లైన్‌లో స్వీకరించడం ప్రారంభించారు. అపరాధ రుసుం లేకుండా ఏప్రిల్ 22 వరకు స్వీకరించనున్నట్టు ప్రకటించారు. అపరాధ రుసుం రూ. 100తో ఏప్రిల్ 24న స్వీకరిసామన్నారు. రూ. 300 తత్కాల్ రుసుంతో ఏప్రిల్ 26 వరకు స్వీకరించనున్నారు. పరీక్షను మే 24న నిర్వహించనున్నారు.

## నారాయణకు అస్వస్థత

### రెండు వారాలు విశ్రాంతి తీసుకోవాలన్న వైద్యులు

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ అనారోగ్యానికి గురయ్యారు. రెండు వారాలపాటు విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించారు. ఈ నెల 16వ తేదిన కామారెడ్డిలో జరిగిన వివాహానికి హాజరైన సందర్భంలో వివాహ వేదిక ఎక్కుతూ నారాయణ జారీ పడ్డారు. అనంతరం విశాఖపట్నం మరియు చెన్నైలో జరిగిన పార్టీ సమావేశాల్లో పాల్గొన్నారు. ఆ సందర్భంలో నొప్పి ఎక్కువ కావడంతో డాక్టర్లను సంప్రదించారు. దాంతో రిబ్ ఎముక విరిగినట్టు నిర్ధారించిన డాక్టర్లు రెండు వారాలపాటు విశ్రాంతి అవసరమని తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ లోని తన నివాసంలో నారాయణ విశ్రాంతి తీసుకుంటున్నట్టు పార్టీ వర్గాలు ప్రకటించాయి.

## సిఎంఆర్ షాపింగ్ మాల్‌ను ప్రారంభించిన మంత్రి

### ప్రారంభోత్సవంలో సినీనటుల సందడి



బీహెచ్ఈఎల్ వద్ద సీఎంఆర్ షాపింగ్ మాల్‌ను ప్రారంభిస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహా

**రామచంద్రాపురం, మార్చి 20, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలం బీహెచ్ఈఎల్ చౌరస్తాలో కొత్తగా ఏర్పాటు చేసిన 31వ సీఎంఆర్ షాపింగ్ మాల్‌ను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చైర్మన్ మాఊరి వెంకటరమణ, సినీ నటులు తనికెళ్ల భరణి, రామ్ పోతినేనిలతో కలిసి ప్రారంభించారు. షాపింగ్ మాల్ మొత్తం మంత్రి కలియతిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాణ్యమైన చీరలకు, దస్తువులకు చిరునామా సీఎంఆర్ షాపింగ్ మాల్ అన్నారు. షాపింగ్ మాల్ చైర్మన్ మాఊరి వెంకటరమణ మాట్లాడుతూ మా బ్రాంచిలు పట్టణ ప్రాంతాల్లో 30 ఉన్నాయని, రామచంద్రాపుంరలో 31వ శాఖ అన్నారు. పట్టణ ప్రజలతో పాటు గ్రామాల్లో ఉండే ప్రజలకు సైతం ఫ్యాషన్ రంగాన్ని అందించేందుకు బీహెచ్ఈఎల్ వద్ద మాల్‌ను ప్రారంభించినట్లు గుర్తు చేశారు. షాపింగ్ మాల్‌లో ఫ్యాషన్ డ్రెస్సింగ్‌లు ప్రజలు కోరుకునే అభిరుచికి అనుగుణంగా ఉంటాయన్నారు. కాస్మోటిక్, జ్యువలరీ, వివిధ రకాల చీరలు, కిడ్స్‌వేర్, మేన్స్‌వేర్, ఆయా బ్రాండ్లతో అందుబాటులో ఉంటాయన్నారు. షాపింగ్ మాల్‌ను ఏర్పాటు చేసినందుకు సినీ నటులు తనికెళ్ల భరణి, రామ్‌పోతినేనిలు చైర్మన్ వెంకటరమణ, కుటుంబ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి సినీ నటులు వస్తున్నట్లు తెలుసుకున్న ప్రజలు పెద్ద సంఖ్యలో ప్రారంభోత్సవంలో పాల్గొని సినీ నటులను చూసి సంబరపడ్డారు. కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్‌గౌడ్, టి పిసిసి నరపదాన కార్యదర్శి జె జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి మాజీ సిఎండి శ్రీధర్‌కు షాక్ ఇచ్చిన కేంద్రం

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** సింగరేణి మాజీ సిఎండి ఎన్ శ్రీధర్‌కు కేంద్రం షాక్ ఇచ్చింది. జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థ (ఎన్ఎండిసి) చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్‌గా ఎన్ శ్రీధర్ నియామక ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం తిరస్కరించింది. గత ఏడాది మార్చి 18వ తేదీన పబ్లిక్ ఎంటర్ ప్రైసెస్ సెలక్షన్ బోర్డు (పిఈఎస్‌బీ) ఖనిజాభివృద్ధి సంస్థ సిఎండి పోస్టుల కోసం ఏడు మందిని ఇంటర్వ్యూ చేసింది. అప్పట్లో వీరిలో సింగరేణి సిఎండిగా ఉన్న శ్రీధర్‌ను సెలక్షన్ బోర్డు ఎన్ఎండిసి సిఎండి పోస్టుకు ఎంపిక చేసింది. అయితే శ్రీధర్‌పై వివిధ అవినీతికి సంబంధించిన ఫిర్యాదులు చేరడంతో కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ ఎన్ఎండిసి సిఎండిగా శ్రీధర్ నియామక ప్రక్రియను అడ్డుకున్నట్లు తెలియ వచ్చింది. ఈ నేపథ్యంలో పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ సెలక్షన్ బోర్డు చేసిన ప్రతిపాదనను అపాయింట్మెంట్ కమిటీ ఆఫ్ క్యాబినెట్ తిరస్కరించింది. ఎన్ఎండిసి కొత్త సిఎండి పోస్టుకు ఎంపిక నిమిత్తం మరల ప్రక్రియను ప్రారంభించాలని బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఆదేశించినట్లు సమాచారం.

# పంట నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి

### ఎకరాకు 25 వేల ఆర్థిక సాయం అందించాలి
### బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్
### రాజన్న సిరిసిల్ల జిల్లాలో పంట నష్టపోయిన పొలాల పరిశీలన



రాజన్న సిరిసిల్ల జిల్లాలో మహిళ రైతును ఓదార్చుతున్న బండి సంజయ్‌కుమార్

**సిరిసిల్ల బ్యూరో, మార్చి 20, ప్రభాతవార్త:** అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను పూర్తిగా ఆదుకోవాలని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేల చొప్పున తక్షణ సాయం అందించాలని డిమాండ్ చేశారు. అకాల వర్షంతో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ముస్తాబాద్, గంభీరావుపేట, తంగళపల్లి మండలాలలో పంట నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. పంట నష్టంతో రోదించిన రైతులను ఆయన ఓదార్చి ధైర్యం చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పంటల భీమా పథకం, రెండు లక్షల రుణమాఫీ చేయాలని, రైతు భరోసా కింద రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఏ రైతుకూడ లాభం కోసం వ్యవసాయం చేసే పరిస్థితి లేదన్నారు. చేసిన అప్పులు తీర్చడం కోసం వ్యవసాయం చేస్తున్నా రని తెలిపారు. అధికారంలోకి రాకముందు ఒక మాట వచ్చిన తరువాత మరోమాట మాట్లాడ డం రాజకీయ పార్టీలకు అలవాటైపోయిందని విమర్శించారు. గతంలో సిఎంగా ఉన్నపుడు కెసిఆర్ చొప్పదండి నియోజకవర్గంలో పర్యటించి ఎకరాకు 10 వేల సాయం వెంటనే విడుదల చేస్తు న్నట్లు ప్రకటించినప్పటికి పైసాసాయం చేయలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నష్టపోయిన రైతులను ఎందుకు ఆదుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ, బిజెపి జిల్లా అద్యక్షులు ప్రతాప రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి, మట్టా వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

## రసాయనాలతో మామిడికాయలను మగ్గిస్తున్న వైనం

### టాస్క్‌ఫోర్స్, బల్దియా అధికారుల దాడుల్లో భారీగా విషపూరిత రసాయనాలు జప్తు

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** మామిడి పళ్ల సీజన్ రావడంతో జంట నగరాలలో వీటికి డిమాండ్ పెరిగింది. ఇదే సమయంలో రంజాన్ మాసం కూడా తోడ వడంతో మరింత డిమాండ్ పెరిగింది. అయితే ఇదే సమయంలో కొందరు వ్యాపారులు మామిడి కాయలను విషపూరిత రసాయనాలతో పళ్ల అయ్యేలా చేస్తున్న వైనాన్ని టాస్క్‌ఫోర్స్, బల్దియా అధికారులు రట్టుచేశారు. నగరంలోని ఐదు ప్రాంతాలలో చిన్నపాటి గోదాముల్లో మామిడి కాయలను నిలువ వుంచి వాటి మధ్యన విషపూరిత రసాయనాలను వుంచి కాయలను పళ్లగా మార్చుతున్నారు. ఇలా చేయ డం వల్ల మామిడి కాయలు తమ సహజత్వాన్ని కోల్పోయి విషపూరితంగా మారుతున్నాయి. దీనివల్ల వీటిని తినేవారు కూడా అనారోగ్యం పాల వుతున్నారు. దీనిపై పక్కా సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు, బల్దియా ఫుడ్ సేఫ్టీ అధికారులు హబీబ్‌నగర్, సుల్తాన్ బజార్, అఫ్జల్‌గంజ్, చాదర్‌ఘాట్, భవానినగర్ ప్రాంతంలో గల గోదాములపై దాడులు చేసి 13 లక్షల రూపాయల విలువచేసే మామిడి పళ్లతో పాటు పెద్ద ఎత్తున విషపూరిత రసాయనాలను జప్తు చేశారు. ఈ సందర్భంగా రామేశ్వర్ (60), ఇర్ఫాన్ ఖాన్ (35), మహమ్మద్ హుస్సేన్ (47), సయ్యద్ జహీర్ (36), స య్యద్ మస్తాన్ (34), సయ్యద్ అస్లాం (32), సయ్యద్ సాదుల్లా (32) అనే వ్యక్తులను అరెస్టు చేశారు. పట్టుబడ్డ విషపూరిత రసాయనాలతో మామిడి పళ్లను, రసాయనాలను ఆయా ప్రాంతాల పోలీసులకు అప్పగించారు. ఈ తరహా చర్యలు ప్రజారోగ్యానికి హానికరమని టాస్క్‌ఫోర్స్ డిసిపి రశ్మీ పెరుమాళ్ తెలిపారు. వీటిని ఉపేక్షించేది లేదని ఆమె స్పష్టం చేశారు. ప్రజలు కూడా ఈ విషయంలో జాగ్రత్తగా వుండాలని ఆమె కోరారు.

## 17 పార్లమెంటు స్థానాలకు ఓబిసి మోర్చా ఇంచార్జ్‌ల నియామకం

**హైదరాబాద్, మార్చి 20 ప్రభాతవార్త:** లోకసభ ఎన్నికలకు సంబంధించి 17 స్థానాలకు ఓబిసి మోర్చా ఇంచార్జ్‌లను బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి.ఆనందర్‌గౌడ్ నియమించారు. ఈ మేరకు రాష్ట్ర సెక్రటరీ ఉమాశంకర్ ఉత్తర్వులు జారీ చేశారు. 17 పార్లమెంటు స్థానాలకు ఓబిసి మోర్చా ఇంచార్జ్‌లతో పాటు జోనల్ ఇంచార్జ్‌లను నియమించారు. ఆదిలాబాద్, పెద్దపల్లి, వరంగల్, ఖమ్మం, భువనగిరికి సంజయ్, మల్కాజిగిరి, మెదక్, జహీరాబాద్, నిజామబాద్, కరీంనగర్,చేవెళ్లలకు దివాకర్, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, నల్గొండ, మహబూబ్‌నగర్, నల్గొండ, మహబుబాబాద్ ఈశ్వరప్ప, సికింద్రాబాద్, హైదరాబాద్ సదానందన్ ముదిరాజ్‌లను నియమించారు.

# భువనగిరి లోక్‌సభ స్థానానికి పోటీ చేస్తున్నాం

### కాంగ్రెస్ మాకు బలమున్న మూడు స్థానాల్లో ఎక్కడైనా పోటీ చేయాలని సూచిస్తే తాము సిద్ధం
### కలసి పని చేద్దామని బిఆర్ఎస్ ప్రతిపాదిస్తే పార్టీలో చర్చించి నిర్ణయిస్తాం
### సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేయాలని నిర్ణయించినట్టు సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య తెలిపారు. భువనగిరి నుంచి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు జహంగీర్‌ను ఎంపిక చేసినట్టు చెప్పారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశం మంగళవారం జరుగగా. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చెరుపల్లి సీతారాములు, జూలకంటి రంగారెడ్డి, టి జ్యోతి భువనగిరి లోక్‌సభ అభ్యర్థి ఎండీ జహంగీర్‌తో కలిసి బుధవారం రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి వంద రోజుల పాలన, పార్లమెంట్ ఎన్నికలోలన పార్టీ వైఖరిపై చర్చించినట్టు తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీల్లో కొన్నింటిని అమలు చేసిందని మిగిలిన వాటిని కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి పెండింగ్‌లో ఉన్న కనీస వేతనాల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాల జీవోను సవరించాలన్నారు. విద్యార్థుల స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మూసీ సుందరీకరణ చేయడానికి ఎవరికీ అభ్యంతరం లేదని.. పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసి ప్రభుత్వానికి ఆదాయం వస్తే సంతోషమేనని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కులాల ప్రాతిపదికన కార్పొరేషన్ల ఏర్పాటు చేయడం సరైంది కాదన్నారు. కాంగ్రెస్ నుంచి తమకు ఎటువంటి పొత్తుల ప్రతిపాదనలు రాలేదని వీరయ్య తెలిపారు. బీజేపీని వ్యతిరేకించే పార్టీలతో జాతీయస్థాయిలో ఇండియా కూటి ఏర్పడిందన్నారు. రాష్ట్రంలోనూ బీజేపీని ఓడించే నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం కలిసి పనిచేస్తే బీజేపీ ఓడిపోతుందని వీరయ్య తెలిపారు. తమకు ఖమ్మం, భువనగిరి, మహబూబాబాద్, నల్లగొండలో బలముందని చెప్పారు. భువనగిరి కాకుండా మిగిలిన మూడుచోట్ల కాంగ్రెస్‌పార్టీ పోటీ చేయాలని ప్రతిపాదిస్తే పోటీ చేయడానికి తాము సిద్ధంగా ఉన్నట్టు వీరయ్య తెలిపారు. ఒకవేళ కలిసి పనిచేద్దామని బీఆర్ఎస్ నుంచి ప్రతిపాదన వస్తే ఏమీ చేయాలనే అంశంపై పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. భువనగిరి లోక్‌సభకి పోటీచేసే అభ్యర్థి ఎండీ జహంగీర్ మాట్లాడుతూ భువనిగిరి నుంచి పోటీ చేయడానికి అవకాశం కల్పించిన పార్టీకి ధన్యవాదాలు తెలిపారు.

భువనగిరి చారిత్రక నియోజకవర్గమని, సాయుధరైతాంగా పోరాటం జరిగిందని.. ఎంతో మంది అమరులయ్యారని గుర్తు చేశారు. భువనగిరి లోక్‌సభ నియోజకవర్గ ప్రజలు సుత్తికొడవలి నక్షత్రం గుర్తుకి ఓటేసి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్ టోకెన్స్‌ను రిలీజ్ చేయాలి

### ప్రభుత్వ సలహాదారు వేం నరేందరెడ్డికి టీపీడీఎంఏ విజ్ఞప్తి

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజురీ యింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రైవేటు డిగ్రీ,పీజీ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బొజ్జ సూర్యనారాయణ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాద రామకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ పరమేశ్వర్, కోశాధికారి శంకర్, వైస్ ప్రెసిడెంట్ జైపాల్ రెడ్డి బుధవారం ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. సానుకులూలంగా స్పందించిన వేం నరేందర్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి పెండింగ్ టోకెన్స్ క్లియర్ చేయిస్తానని హామీ ఇచ్చారని అసోసియేషన్ నేతలు తెలిపారు.

## ప్రభుత్వ వెబ్ సైట్‌లో తెలంగాణ చరిత్ర పేజీ మాయం

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** ప్రభుత్వ అధికారిక వెబ్ సైట్‌లో తెలంగాణ చరిత్రకు సంబంధించిన పేజీ మాయమైంది. వెబ్ సైట్‌లో బుధవారం నుండి ఇది ఓపెన్ కావడం లేదు. ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ చరిత్రని తొలగించినట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో పాటుగా ముఖ్యమంత్రి కార్యాలయానికి సంబం ధించిన వీడియోలను కూడా తొలగించడం చర్చ నీయాంశమైంది.

## బాలికపై అత్యాచారం..రేపిస్టుకు 20యేళ్ల కఠిన కారాగార శిక్ష

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** ఏడేళ్ల బాలికపై అత్యాచారానికి పాల్పడ్డ 20 ఏళ్ల రేపిస్టుకు నాంపల్లి 12వ స్పెషల్ సెషన్స్ జడ్జి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు ఐదు వేల జరిమానా, బాధితురాలికి మరో నాలుగు లక్షల రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలని తీర్పు చెప్పారు. మహిళా భద్రతా విభాగం డిసిపి కవిత దీనికి సంబంధించిన వివరాలను బుధవారం మీడియాకు వెల్లడించారు. సైఫాబాద్ పరిధిలో 2021 నవంబర్ 21వ తేదీన ఈ ఘటన జరిగింది. వితంతువు అయిన ఓ మహిళకు ఇద్దరు పిల్లలు వుండగా అందులో ఏడేళ్ల బాలిక పెద్దది. 2021 నవంబర్ 21వ తేదీన ఆ మహిళ కుటుంబ పోషణకు వేరే వారి ఇంట్లో పనికివెళ్లగా ఇంట్లో ఒంటరిగా వున్న ఏడే ళ్ల బాలికపై గాలి తరుణ్ (20) అనే యువకుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయాన్ని మరో వ్యక్తి గమనించి, రేపిస్టును నాలుగుతన్ని పోలీసులకు అప్పగించాడు. అనంతరం బాలిక తల్లి ఫిర్యాదు మేరకు సైఫాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేబట్టి నిందితుడిపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి, రిమాండుకు తరలించారు. అప్పటి నుంచి నిందితుడు జైల్లో వు న్నాడు. కాగా ఈ కేసును విచారించిన నాంపల్లి 12వ స్పెషల్ సెషన్స్ జడ్జి అనిత నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షను విధిస్తూ బుధవారం తీర్పు చెప్పారు. దీంతో పాటు ఐదు వేల రూపాయల జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో ఆరు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాల్సి వుంటుంది. ఇదే సమయంలో బాధిత బాలిక కుటుంబానికి నాలుగు లక్షల రూపాయల నష్ట పరిహారం చెల్లించాల్సి వుంటుంది.

ఈ కేసును నాటి సైఫాబాద్ ఎసిపి వేణు గోపాల్ రెడ్డి విచారించగా పిపిగా రాంరెడ్డి వ్యవహరించారు. కాగా రేపిస్టుకు 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించడంలో విశేషంగా కృషి చేసిన సైఫాబాద్ పోలీసులను కొత్వాల్ శ్రీనివాస్ రెడ్డి అభినందించారు.

## రైతు బంధు నిధుల స్వాహాలో వ్యవసాయ అధికారిపై వేటు

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** రైతు బంధు నిధుల స్వాహా వ్యవహారంలో వ్యవసాయశాఖ అధికారిపై వేటువేస్తూ ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నారు.మహబూబ్‌నగర్ జిల్లాలోని బలిగేర రైతు బంధు నిధులను పక్కదారి పట్టించినట్లు ఆరోపణలు రావడంతో దానిపై విచారణ చేశారు. గట్టు వ్యవసాయశాఖఅధికారి ఈ నిధులను స్వాహా చేసినట్లుగుర్తించారు. దీంతో ఆయన్ను సస్పెండ్ చేశారు. ప్రస్తుతం ఆయన మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజరుగా పనిచేస్తున్నారు. కాగా వనపర్తి జిల్లాలో వ్యవసాయ సహాయ అధికారిగా పనిచేస్తున్న మరో అధికారి విద్యార్హత ధృవపత్రాలు నకిలీవని తేల్చినట్లు సమాచారం. ఈయనపై ఇప్పటికే పోలీసులు కేసు నమోదు చేశారు.

# తెలంగాణలో పర్యటించిన యూరోపియన్ మీడియా

### ప్రపంచానికి చోదక శక్తిగా తెలంగాణ ఎదుగుతున్నట్లు ప్రశంసలు



**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త :** ఐటీ, ఫార్మా, పర్యాటక, అంతరిక్ష పరిశోధనల్లో ప్రపంచానికి దిక్సూచిగా భారతదేశం నిలుస్తున్నదని సెంట్రల్ యూరోపియన్ యూనియన్ దేశాలకు చెందిన ప్రతినిధులు ప్రశంసించారు. ఈనెల 17 నుంచి నాలుగు రోజుల పాటు 12 సెంట్రల్ యూరోపియన్ దేశాలకు చెందిన 22 మంది మీడియా ప్రతినిధులు హైదరాబాద్‌లోని పలు ప్రముఖ సంస్థలను సందర్శించారు. వివిధ దేశాల సాంస్కృతిక వైవిధ్యాన్ని అధ్యయనం చేసి పరస్పర అవగాహనతో ప్రజల మధ్య సామరస్య వాతావరణాన్ని పెంపొందించడానికి విద్య, వర్తక, వాణిజ్య రంగాలలో సహకారానికి మీడియా కీలక పాత్ర పోషిస్తున్నదనీ, అందులో భాగంగా ఆగ్నేయాసియా, దక్షిణాసియా, యూరోప్, ఆఫ్రికా, అమెరికా దేశాల మీడియా దేశాల ప్రతినిధులు భారత్‌లో పర్యటించడానికి విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఆయా రాష్ట్రాల ప్రభుత్వాల సహకారంతో షెడ్యూల్‌ను రూపొందిస్తున్నది. ఇందులో భాగంగా ఆయా దేశాల ప్రతినిధులు న్యూఢిల్లీలో పలు సంస్థలు, విదేశీ వ్యవహారాల శాఖను సందర్శించింది. అనంతరం అన్ని రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్రంలో పర్యటించింది. రాష్ట్ర ఔన్నత్యాన్ని ప్రతిబింబించే ఆయా సంస్థలతో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ఎం.హన్మంత రావుతో చర్చించి రూపొందించిన షెడ్యూల్‌ను రాష్ట్ర మీడియా అకాడమీ సెక్రటరీ నాగులపల్లి వెంకటేశ్వరరావు, సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు యాసా వెంకటేశ్వర్లు మీడియా బృందం పర్యటనను సమన్వయం చేశారు. వీరి వెంటన న్యూఢిల్లీ నుంచి విదేశీ వ్యవహారాలల మంత్రిత్వ శాఖ అధికారి చంద్రేశ్ సింగ్, సెంట్రల్ యూరోప్‌లోని అల్బేనియా, క్రొయేషియా, సైప్రస్, చెక్ రిపబ్లిక్, ఈస్తోనియా, ఫిన్లాండ్, లాట్వియా, లిథుయేనియా, పోలాండ్, రొమేనియా, సెర్బియా, స్లోవేకియా దేశాలలోని పలు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన 22 మంది ప్రతినిధులు ఈ బృందంలో ఉన్నారు. కాగా, ఈ బృందం తెలంగాణ పర్యటనలో భాగంగా గోల్కొండ కోట, శిల్పారామం, భారత్ బయోటెక్, టి హబ్, టి వర్క్స్, స్కైరూట్ ఏరోస్పేస్ కంపెనీ, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, రామోజీ ఫిల్మ్ సిటీలను సందర్శించింది. ప్రపంచానికి చోదక శక్తిగా తెలంగాణలోని సంస్థలు ఎదుగుతున్నట్లు మీడియా ప్రతినిధి బృందం ఈ సందర్భంగా అభిప్రాయపడింది.

# ఆంగ్లభాష ప్రాబల్యంతో దేశంలోని మాతృభాషలకు ముప్పు

### హైదరాబాద్ మెట్రోరైల్ ఎండి ఎన్వీఎస్ రెడ్డి





కీర్తి పురస్కారగ్రహీతలతో ఎన్వీఎస్ రెడ్డి, తంగెడ కిషన్‌రావు, భట్టురమేష్, రింగురామమూర్తి తదితరులు

**హైదరాబాద్ (నాంపల్లి), మార్చి 20 ప్రభాతవార్త :** ప్రపంచీకరణతో ఆంగ్లభాషను మాత్రమే ఉన్నతభాషగా పరిగణించడం వల్ల భారతీయ మాతృభాషలు 40శాతం అంతరించే ప్రమాద పుంటుచల్లో ఉన్నాయని హైదరాబాద్ మెట్రోరైల్ లిమిటెడ్ ఎండి ఎన్వీఎస్ రెడ్డి అభిప్రాయపడ్డారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2022 సంవత్సరానికిగాను బుధవారం 23మందికి అందిస్తున్న కీర్తి పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై దేశంలోని మాతృభాషలను చిన్న చూపు చూడడం వల్ల ఆయా జాతుల భాషా, సాహిత్యం, సంస్కృతి కునారిల్లు తున్నాయని ఆవేదన వ్యక్తపరిచారు. ప్రస్తుత పరిస్థితుల్లో తెలుగు మాతృభాషను పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. విశ్వవిద్యాల యం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు అధ్యక్షోపన్యాసంలో తెలుగుభాషా, సంస్కృతి, లలితకళల సమాహారంగా సర్వదా వాటి మహో న్నతికోసం అహర్నిశలు పనిచేస్తున్న తెలుగు విశ్వ విద్యాలయం ప్రతీయేడాది సాహిత్య ప్రక్రియలలో ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన నిష్ణాతులను సత్కరించుకోవడం జరుగుతుందన్నారు. ముం దుగా సభకు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య భట్టురమేష్ స్వాగతం పలుకగా, విస్తరణ విభాగం ఇన్‌చార్జ్ రింగురామమూర్తి సమన్వయకర్తగా వ్యవహరించారు. తెలుగురాష్ట్రాలకు చెందిన ప్రముఖులు 46మందిని కీర్తి పురస్కారాల గ్రహీ తలుగా ఎంపిక చేయగా బుధవారం 23మంది సాహితీ ప్రముఖులు పి.శ్రీహరిదాసు-ఆధ్యాత్మిక సాహిత్యం; ఆచార్య చల్లా శ్రీరామచంద్రమూర్తి-ప్రాచీన సాహిత్యం; దాట్ల దేవదానంరాజు-సృజనాత్మక సాహిత్యం; జాలాది రత్నసుధీర్-కాల్పనిక సాహిత్యం; డా. జి.వి.రత్నాకర్-అనువాద సాహిత్యం; డా. గుర్రం సీతారాములు-అనువాదం; షేక్ మహబూబ్‌జాన్- బాలసాహిత్యం; డా. పెరుగు రామకృష్ణ-వచన కవిత; తగుళ్ళ గోపాల్-వచన కవిత... యువకవి; ఎన్వీ రఘువీర్ ప్రతాప్-తెలుగు గజల్; మేడిచర్ల ప్రభాకర్‌రావు-పద్యరచన; డా. కె.బాలస్వామి-పద్యరచన; చొప్పదండి సుధాకర్-కథ; దురికి మోహనరావు-హాస్యరచన; కల్వకోట వెంకట సంతోష్‌బాబు-జీవితచరిత్ర; దాస్యం సేనాధిపతి-వివిధ ప్రక్రియలు; ఆకెళ్ళ శివప్రసాద్-ఉత్తమ నాటకరచయిత; డా. పాటిబండ్ల రామమోహనరావు- జనరంజక విజ్ఞానం; డా. సి.శ్రీనివాస రాజు-పరిశోధన; డా. బుర్రా మధుసూదన్‌రెడ్డి (పత్రికారచన); ఆచార్య ఎం.గోనానాయక్-భాష; ఆచార్య బూదాటి వెంకటేశ్వర్లు- సాహిత్య విమర్శ; డా. జి.రఘురామశర్మ-అవధానంలకు పలువురు పేర్లమీద నెలకొల్పిన స్మారక కీర్తిపురస్కారాలను, పురస్కారంతోపాటు ఒక్కొక్కరికి 5,116 రూపాయల నగదు, శాలువతో ఘనంగా సత్కరించి ఎంతగానో అభినందించారు.

21-3pg10.qxd:21-3pg10.qxd 01/01/01 6:42 AM Page 1






## ఐపిఎల్ 17 సీజనులో

# స్మార్ట్ రీప్లేస్ సిస్టమ్

### హాక్ ఐ గ్రాఫిక్స్‌తో స్పష్టమైన పిక్చర్లు

### నిర్ణయాల్లో కచ్చితత్వం, వేగాన్ని పెంచేలా సరికొత్త టెక్నాలజి

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) అంటే యావత్ ప్రపంచ క్రికెట్ అభిమానులకు పండుగ లాంటిది. ఇదే సమయంలో ఈ మ్యాచ్‌లు నరాలు తెగే ఉత్కంఠను సైతం అందిస్తాయి. ఈ నెల 22 నుండి ప్రారంభం కాబోతున్న ఐపీఎల్-2024కు సంబంధించి 17 సీజన్ కోసం అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తూ టెన్షన్ తట్టుకోలేకపోతున్నారు. అటువంటి క్రికెట్‌లో ఒక్క పరుగు, ఒక్క వికెట్, ఒక్క క్యాచ్ కూడా మొత్తం మ్యాచ్ స్వరూపాన్నే మార్చేస్తాయి. ఇలాంటి క్రికెట్ లీగ్‌లో అంపైర్ నిర్ణయం అత్యంత కీలకమవుతుంది. అంపైర్ తీసుకునే ఒక తప్పుడు నిర్ణయం మ్యాచ్‌నే కాదు టైటిల్‌ను కూడా దూరం చేయవచ్చు. ?లాంటి పొరపాట్లకు తావు లేకుండా ఉండేందుకు ఐపీఎల్ 17వ సీజనులో భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిబిసి) అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెడుతోంది. అంపైర్‌లు వేగంగా, కచ్చితమైన నిర్ణయాలు తీసుకునేందుకు స్మార్ట్ రీప్లే సిస్టమ్ (ఎస్ఆర్ఎస్)ను అందుబాటులోకి తీసుకువస్తోంది. ఎనిమిది హాక్ హై స్పీడ్ కెమెరాలు గ్రౌండ్ చుట్టూ ఉంటాయి. ఈ కెమెరాలను పెయిర్స్‌గా ఉంచుతారు. గ్రౌండ్ రెండు వైపులా, స్ట్రెయిట్ బౌండరీల వద్ద రెండు, స్క్వేర్ లెగ్ పొజిషన్ రెండు వైపులా ఉంటాయి. హాక్ ఐ అనేది ప్రధానంగా క్రికెట్, టెన్నిస్ వంటి స్పోర్ట్స్‌లో అబ్జెక్ట్స్‌ను ట్రాక్ చేయడానికి ఉపయోగించే కంప్యూటర్ సిస్టమ్. వాస్తవానికి క్రికెట్ కోసం ఈ సిస్టమ్‌ను డెవలపన చేశారు. హాక్ ఐ, బాల్ మూవ్‌మెంట్స్‌ను క్యాప్చర్ చేయడానికి గ్రౌండ్ చుట్టూ ఉంచిన హై స్పీడ్ కెమెరాలను ఉపయోగిస్తుంది. క్రికెట్‌లో హాక్ ఐ ప్రధానంగా రెండు అవసరాలకు ఉపయోగిస్తారు. మొదటిది డెసిషన్ రివ్యూ సిస్టమ్ (డిఆర్ఎస్) ఉంటుంది. డిఆర్ఎస్‌లో హాక్ ఐ చాలా కీలకంగా వ్యహరిస్తుంది. ఎల్‌బీడబ్ల్యూ రివ్యూ సమయంలో బాల్ వికెట్స్ తాకిందా, ప్యాడ్‌లు మిస్ అయిందా వంటివి అంచనా వేయడంలో సహాయపడుతుంది. అలానే బ్రాడ్‌కాస్ట్ అనాలసిస్ కోసం ఉపయోగిస్తారు. వ్యూనర్స్‌కి బాల్ స్వింగ్, స్పిన్ మూవ్‌మెంటన్స్‌ను చూపిస్తుంది. బ్రాడ్‌కాస్టర్‌లు తరచుగా డెలివరీలను అనలైజ్ చేయడానికి హాక్ ఐ గ్రాఫిక్స్ ఉపయోగిస్తారు. కాగా కొత్త సిస్టమ్‌లో టీవీ అంపైర్ ఇద్దరు హాక్ ఐ ఆపరేటర్లు ఒకే గతిలో కలిసి పని చేస్తారు. ఇద్దరు ఆపరేటర్లు, గ్రౌండ్‌లోని ఎనిమిది హాక్ ఐ హై స్పీడ్ కెమెరాల ద్వారా క్యాప్చర్ చేసిన ఇమేజ్‌లను టీవీ అంపైకి అందచేస్తారు. గతంలో హాక్ ఐ ఆపరేటర్లు, థర్డ్ అంపైర్ మధ్య మధ్యవర్తిగా వ్యవహరించిన టీవీ బ్రాడ్‌కాస్ట్ డైరెక్టర్ రోల్ కొత్త సిస్థమ్‌లో అవసరం లేదు. అలాగే అంపైర్‌కి మరిన్ని ఆప్షన్లు ఉంటాయి. టీవీ అంపైర్ ఇప్పుడు మునుపటి కంటే స్లిట్ స్క్రీన్ ఇమేజ్‌లు సహా మరిన్నో విజువల్స్‌కు యాక్సెస్ పొందుతాడు. బౌండరీ రోప్‌పై ఉన్న ఫీల్డర్ మిడ్ ఎయిర్‌లో ఓవర్ హెడ్ క్యాచ్ అందుకోవడం వంటి విజువల్స్ గతంలో పొందడం కష్టంగా ఉండేది. అయితే క్యాచ్ సమయంలో ఫీల్డర్ పాదాలు, చేతుల స్ప్లిట్ స్క్రీన్ వ్యూస్, సింక్రనైజ్డ్ వీడియో ఫుటేజ్‌తో, బౌండరీ క్యాచ్‌లకు సంబంధించిన నిర్ణయాలు మరింత కచ్చితమైనవిగా, వేగంగా మారనున్నాయి. అదేవిధంగా ఓవర్ త్రో ద్వారా ఫోర్ వచ్చినప్పుడు త్రో సమయంలో బ్యాటర్‌లు క్రాస్ అవుతున్నారో లేదో స్ప్లిట్ స్క్రీన్ డిస్‌ప్లే చేస్తుంది. ఆ నిర్దిష్ట సమయంలో మూమెంట్‌లో క్యాప్చర్ చేసిన సింక్రనైజ్డ్ వీడియో, ఇమేజ్‌లతో హాక్ ఐ ఆపరేటర్లు టీవీ అంపైర్‌కు స్పష్టమైన చిత్రాలను అందించగలరు. గత ఇండియన్ ప్రీమియర్ లీగ్‌ల్లో ఇటువంటి అవకాశం ఉండేది కాదు. ?ఇండియన్ ప్రీమియర్ లీగ్-2023 వరకు, హాక్ ఐ కెమెరాలు బాల్ ట్రాకింగ్, అల్ట్రా ఎడ్జ్ కోసం మాత్రమే ఉపయోగించారు. ఇటీవల ఎంపిక చేసిన అంపైర్లకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు రెండు రోజుల వర్క్‌షాప్‌ను నిర్వహించింది. వారిలో దాదాపు 15 మంది భారత్, విదేశీ అంపైర్లు ఐపీఎల్-2024లో స్మార్ట్ రీప్లే సిస్టమ్‌తో పని చేస్తారు. ది హండ్రెడ్ కాంపిటేషన్‌లో ఇంగ్లండ్, వేల్స్ క్రికెట్ బోర్డ్ ఇదే విధమన రిఫరల్ సిస్టమ్‌ని టెస్ట్ చేసింది.

## కొత్త యాంథమ్‌ను విడుదల చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్


### ఐపిఎల్‌లో వివిధ జట్లతో నాలుగు సార్లు ఢీ

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఆరంభానికి మరి కొద్ది గంటల ముందు మాజీ చాంపియన్స్ సన్ రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) కొత్త ఆంథెమ్‌ను విడుదల చేసింది. 'సన్ రైజర్ మేము బ్రో..పక్కా ఇంకో రేంజ్ బ్రో..' అంటూ సాగే ఈ పాట మాస్ బీట్‌తో ఆరెంజ్ ఆర్మీ అభిమానులను అలరిస్తోంది. సన్ రైజర్స్ హైదరాబాద్ బుధవారం దీన్ని విడుదల చేసింది. క్యాచీ లిరిక్స్‌తో పాటు, మాస్ బీట్స్ అభిమానులను ఉర్రూతలూగిస్తున్నాయి. ఈ వీడియోలో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు సారధి పాట్




కమిన్స్, ఎయిడెన్ మార్క్‌రమ్, భువనేశ్వర్ కుమార్, ట్రావిస్ హెచ్, వాషింగ్టన్ సుందర్, అభిషేక్ వర్మ, ఉమ్రాన్ మాలిక్, రాహుల్ త్రిపాఠిలతో పాటు, ఇతర క్రికెటర్లు కనిపించారు. పాటల తెలుగు నేటివిటీకి తగ్గట్టుగా హైదరాబాద్‌లోని చారిత్రాత్మక ప్రదేశాలైన చార్మినార్, మొజంజాహీ మార్కెట్, దుర్గం చెరువులను చూపించారు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. కాగా ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17లో భాగంగా ఈ నెల 23న సన్ రైజర్స్ హైదరాబాద్ టైటిల్ వేట మొదలుపెట్టనుంది. ఫస్ట్ షెడ్యూల్ ఈ నెల 22 నుండి ఏప్రియల్ 7వ తేదీ వరకూ జరగనుండగా, సన్ రైజర్స్ హైదరాబాద్ నాలుగు సార్లు వివిధ జట్లతో పోటీ పడనుంది. సన్ రైజర్స్ హైదరాబాద్ తొలి మ్యాచ్ ఈ నెల 23న కోల్‌కతా నైట్ రైడర్స్‌తో ఈడెన్ గార్డెన్ వేదికగా ఆడనుంది. ఆ తర్వాత ఈ నెల 27వ తేదీన సొంత గ్రౌండ్ ఉప్పల్‌లో ముంబై ఇండియన్స్‌తో రెండో మ్యాచ్ ఆడాల్సి ఉండగా, గుజరాత్ టైటాన్స్‌తో ఈ నెల 31వ తేదీన అహ్మదాబాద్‌లో మ్యాచ్ ఆడుతుంది. ఇక ఏప్రిల్ 5వ తేదీన సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలోనే చెన్నై సూపర్ కింగ్స్‌తో తలపడనుంది.

## ఆట



# గ్రాండ్‌గా ఐపిఎల్ ఓపెనింగ్

### ఏర్పాట్లలో తలమునకలై ఉన్న ఐపిఎల్‌బి

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024కు (ఐపీఎల్) సంబంధించిన 17వ సీజను మరి కొన్ని గంటల వ్యవధిలో ప్రారంభం కానుండి. ఈ ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించేందుకు ఇండియన్ ప్రీమియర్ లీగ్ బోర్డు (ఐపీఎల్‌బి) సన్నాహాలు చేస్తోంది. ప్రతీ ఏడాది కంటే ఈ సీజన్‌ను మరింత ఘనంగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయడంలో తలమునకలై ఉంది. అందు కోసం సీజన్ ప్రారంభం రోజు ఈ నెల 22వ తేదీన చెన్నై చిదంబరం స్టేడియంలో గ్రాండ్ ఓపెనింగ్ సిర్మనీ నిర్వహించనుంది. మ్యాచ్ ప్రారంభానికి ముందు అంటే మార్చి 22వ తేదీ సాయంత్రం 6.30 గంటలకు ఈ వెంట్ ప్రారంభం కానుంది. ఈ ఈవెంట్‌లో భారీ లైటింగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. అలాగే ఈ ఐపీఎల్ ప్రారంభ కార్యక్రమంలో ప్రముఖ సింగర్, ఆస్కార్ అవార్డు విజేత ఏఆర్ రెహమాన్, సింగర్ సోనూ నిగమ్ పాల్గొననున్నారు. ఇక వీరితో పాటు, బాలీవుడ్ స్టార్స్ అక్షయ్ కుమార్, టైగర్ జాకీ ష్రాఫ్ కూడా ఓపెనింగ్ ఈవెంట్‌లో పాల్గొని సందడి చేయనున్నారు. ప్రోగ్రామ్‌లో సింగర్ సోనూ నిగమ్ ముందుగా ఆట పాటలతో ప్రేక్షలను అలరించనున్నారు. తదుపరి సింగర్ రెహమాన్ గ్రూప్ స్టేజ్ పెర్ఫార్మెన్స్ ఉంటుంది. ఇక చివరి 30 నిముషాల్లో బాలీవుడ్ హీరోలు అక్షయ్, టైగర్ కలసి సూపర్ హిట్ పాటలకు డ్యాన్స్ వేయనున్నారు. చివర్లో రెహమాన్, సోనూ వీరితో కలిసి స్టేజీపై స్టెప్పులేయనున్నారు. కాగా అసలే హై వోల్టేజ్‌గా భావిస్తున్న చెన్నై సూపర్ కింగ్స్ (సిఎస్‌కె)కు రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు (ఆర్సీబీ) మధ్య మ్యాచ్, మామూలుగానే చెన్నై సూపర్ కింగ్స్‌కు రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు (ఆర్సీబీ) మ్యాచ్‌కు ఫ్యాన్స్ ఫీవర్ ఎక్కువ. అందులో సోనూ నిగమ్, రెహమాన్, అక్షయ్ కుమార్, టైగర్ ఫెర్ఫార్మెన్స్ అంటే సీజన్‌కు ఈవెంట్‌కు ప్రత్యేకం కానుట్టే అవుతుంది. ఈవెంట్ అనంతరం సిఎస్‌కెకు, ఆర్సీబీకి మధ్య మ్యాచ్‌తో ఐపీఎల్ 17వ సీజన్ ప్రారంభం కానుంది. అయితే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఇండియన్ ప్రీమియర్ లీగ్ బోర్డు తొలుత 21 మ్యాచ్‌ల షెడ్యూల్‌ను మాత్రమే విడుదల చేసింది. రెండో విడత షెడ్యూల్ త్వరలోనే విడుదల చేయనుంది.

### ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనపై

## శ్రీలంక క్రికెటర్ హసరంగపై వేటు

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** టెస్టు క్రికెట్ మ్యాచ్‌లకు రిటైర్మెంట్ ప్రకటించి మళ్లీ దాన్ని వెనక్కి తీసుకున్న శ్రీలంక లెగ్ స్పిన్నర్, స్టార్ ఆల్ రౌండర్ వానిందు హసరంగపై వేటు పడింది. బంగ్లాదేశ్‌తో రాబోయే రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో పాల్గొనకుండా అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) సస్పెండ్ చేసింది. ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు గాను ఐసీసీ సీరియర్‌గా తీసుకుంది. రెండు రోజుల క్రితం బంగ్లాదేశ్‌తో జరిగిన మూడో వన్డేలో అంపైర్ నిర్ణయంపై హసరంగ అసహనం వ్యక్తం చేశారు. అలాగే అంపైర్ చేతిలో ఉన్న తన క్యాప్‌ను బలంగా లాక్కొని వెళ్లిపోయాడు. దీనిపై జరిపిన విచారణలో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ నియమ, నిబంధనలను ఉల్లంఘించినట్లు ఐసీసీ నిర్ధారణ చేసిన తదుపరి అతన్ని రెండు మ్యాచ్‌ల్లో ఆడకుండా నిషేధిస్తున్నట్లు ప్రకటించింది. ఫలితంగా సుదీర్ఘ



ఫార్మాట్‌లో ఆతిథ్య బ్యాటర్‌లను ఇబ్బంది పెట్టడానికి అనుభవజ్ఞుడైన హసరంగ పై వేటు పడటం శ్రీలంక జట్టుకు ఇబ్బందిగా మారింది. కాగా ఇటీవల టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన వనిందు హసరంగ తమ జట్టు సూచన మేరకు ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నాడు. అనంతరం బంగ్లాదేశ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో పాల్గొన్నాడు. అయితే ఈ మ్యాచ్‌లో అంపైర్ వివాదం చోటు చేసుకోవడంతో వేటుకు గురికావాల్సి వచ్చింది.

## వాణిజ్యం

# బులియన్ మార్కెట్ ర్యాలీ

**న్యూఢిల్లీ, మార్చి 20:** దాదాపు రెండువారాల్లో 10 గ్రాముల పసిడి ధరలు రూ.2వేల వరకు పెరిగాయి. ప్రస్తుతం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రేటు 70వేల మార్క్ దిశగా పరిగెడుతోంది. బుధవారం బులియన్ మార్కెట్ తాజా ధరల ప్రకారం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.65,795 వద్ద ఆల్ టైమ్ గరిష్టం వద్ద ట్రేడింగ్ ప్రారంభమైంది. బంగారం కొత్త శిఖరాలను తాకడం ఇది నాలుగోసారి కావడం విశేషం. బుధవారం ఢిల్లీ, ముంబై, లక్నో, జైపూర్, కోల్‌కతా సహా అన్ని నగరాల్లో బంగారం సరికొత్త ఆల్-టైమ్ గరిష్టమైన రూ.66వేల మార్కుకు సమీపించింది. ఇదే క్రమంలో వెండి ధరలు కూడా కొండెక్కి కూర్చున్నాయి. కేజీ ధర దాదాపుగా రూ.80 వేల మార్కును అధిగమించడం కొనుగోలుదారులకు నిరాశకు గురిచేస్తోంది. బంగారం ధర పెరుగుదల వెనుక మూడు ప్రధాన కారణాలు ఉన్నాయని కేడియా కమోడిటీస్ పేర్కొన్నారు. ఆయన అంచనాల ప్రకారం, ప్రపంచాన్ని కలవరపెడుతున్న ఆర్థిక మాంద్యం గోల్డ్ రేట్ల పెరుగుదలకు అతిపెద్ద కారణంగా ఉంది. దీనికి తోడు పెళ్లిళ్ల సీజన్, షాపింగ్ సమయంలోనూ ప్రపంచ వ్యాప్తంగా సెంట్రల్ బ్యాంకులు తమ పసిడి నిల్వలను పెంచుకోవడం డిమాండ్ పెరుగుదలకు తద్వారా రేట్ల పెంపుకు కారణంగా నిలిచినట్లు కేడియా అభిప్రాయ పడ్డారు. ఇండియా బులియన్ అండ్ జ్యుయెల్లర్స్ అసోసియేషన్ ప్రకారం, బుధవారం కొత్త ఆల్‌టైమ్ గరిష్టస్థాయికి చేరుకుంది. ఈ నెలలో బంగారం కొత్త శిఖరాన్ని తాకడం ఇది నాలుగో సారి. దీనికి ముందు మార్చి 11న కొత్త ఆల్‌టైమ్ గరిష్టస్థాయిని నమోదు చేసింది. అయితే అందరిచూపులు ప్రస్తుతం ఫెడ్‌వడ్డీరేట్ల ప్రకటనవైపు ఉన్నందున రేట్లు తగ్గే అవకాశాలు కూడా ఉన్నట్లు నిపుణులు అభిప్రాయం.



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 20:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల నుంచి బుధవారం కోలుకున్నాయి. రోజంతా ఒడుదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ స్వల్ప లాభాల్లోనే ముగిసాయి. సెన్సెక్స్ ఇంట్రాడేలో ఏకంగా 700 పాయింట్ల మేర పెరిగింది. మరోవైపు వడ్డీ రేట్లపై అమెరికా ఫెడ్ నిర్ణయం వెలువడనున్న క్రమంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ఫెడ్ నిర్ణయాలు గురువారం మార్కెట్ల తీరును నిర్దేశించనున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఉదయం 72,036.86 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైన సెన్సెక్స్ తీవ్ర ఒడుదుడుకులు ఎదుర్కొంది. ఇంట్రాడేలో 71,674.42-72,402.67 పాయింట్ల మధ్య ట్రేడయింది. చివరికి 89.64 పాయింట్లు లాభపడి 72,101.69 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 21.65 పాయింట్లు పెరిగి 21,839.10 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 83.17గా ఉంది. మారుతి సుజుకి, నెస్లే ఇండియా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఐటిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి.



టాటా స్టీల్, యాక్సిస్ బ్యాంకు, టాటా మోటార్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్‌ధర 86.79 డాలర్ల వద్ద, బంగారం ఔన్సు 2,156 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి.

## తప్పుడు ధ్రువీకరణలున్న 21 లక్షల సిమ్‌కార్డులు రద్దు!

**ముంబై, మార్చి 20:** దేశ వ్యాప్తంగా తప్పుడు ప్రూఫ్‌ల ఆధారంగా సుమారు 21 లక్షల సిమ్ కార్డులు జారీ అయినట్లు తమ విశ్లేషణలో తేలిందని డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ తెలిపింది. ఈ మేరకు ఎయిర్‌టెల్, ఎంటిఎన్ఎల్, బిఎస్ఎన్ఎల్, జియో, వొడాఫోన్ సంస్థలకు అలర్ట్ జారీ చేసినట్లు వెల్లడించింది. కొన్ని అను మానాస్పద నంబర్ల జాబితాను విడుదల చేసి వాటి పత్రాలను తక్షణమే రీవెరిఫికేషన్ చేయాలని ఆదేశించినట్లు చెబుతోంది. ఒకవేళ అవి బోగస్ ప్రూఫ్‌లని తేలితే సిమ్‌లను రద్దు చేయాలని పేర్కొంది. సంచార్ సాతీ కార్యక్రమం కింద దేశవ్యాప్తంగా 114 కోట్ల మొబైల్ కనెక్షన్లను డివొటికి చెందిన ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డిజిటల్ ఇంటెలిజెన్స్ విభాగం విశ్లేషించింది. వీటిల్లో 21 లక్షల సిమ్‌కార్డులను యాక్టివేట్ చేసుకోవడానికి తప్పుడు ధ్రువీకరణ పత్రాలను సమర్పించినట్లు గుర్తించింది. వీటిలో చాలా సిమ్ కార్డులను సైబర్‌నేరాలకు వాడుతున్నట్లు అనుమానిస్తోంది. ఇవి నిరూపితమైతే ఆ సిమ్‌కార్డును రద్దు చేయడంతో పాటు దానిని వినియోగించిన ఫోన్‌ను కూడా పనిచేయకుండా చేస్తామని ఏఐ అండ్ డిఐయూ డైరెక్టర్ జనరల్ ముఖేశ్ మంగళ్ వెల్లడించారు. దేశవ్యాప్తంగా 1.92 కోట్ల మంది తొమ్మిది సిమ్ కార్డుల పరిమితికి మించి కనెక్షన్లు తీసుకొన్నారు. వీరిలో చాలా మంది సర్వీసు ప్రొవైడర్లకు ఇచ్చిన డేటాలో చాలా తప్పులున్నాయి. ప్రజలకు తెలియకుండా వారిపేరిట తీసుకొనే సిమ్‌కార్డులను గుర్తించి వాటిని రద్దు చేయించడానికి సంచార్ సాతీ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.



ఈ నంబర్లపై దర్యాప్తు సహా ఇతర చర్యలకు డివొటి ఇప్పటికే సర్వీసు ప్రొవైడర్లకు డెడ్‌లైన్ విధించింది. వీటిని పూర్తిచేసే క్రమంలో భారీ సంఖ్యలో సిమ్‌కార్డులు డిస్‌కనెక్ట్ అవుతాయని ప్రభుత్వం భావిస్తోంది. ఇక ఈ మొత్తం ఆపరేషన్‌లో ఏఐ అండ్ డిఐయూ సంస్థ ఇతర చట్ట సంస్థలతో కలిసి పనిచేస్తోంది. ఇప్పటివరకు 1.8 లక్షల మొబైల్ హ్యాండ్‌సెట్లను పనిచేయకుండా చేశామని అధికారులు చెబుతున్నారు. మరోవైపు తమిళనాడు డిజిపి శంకర్ జివాల్ మాట్లాడుతూ 90శాతం సైబర్ నేరాలకు తప్పుడు సిమ్ కార్డులనే వాడుతున్నట్లు పేర్కొన్నారు.

మార్చి లో

## భారతీ హెక్సాకామ్ ఐపిఒ

**ముంబై, మార్చి 20:** భారతీ హెక్సాకామ్ కంపెనీ టెలికం దిగ్గజం భారతీ ఎయిర్‌టెల్ యూనిట్. ఐపిఒ ద్వారా నిధులను సేకరించేందుకు కేపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి నుంచి తాజాగా అనుమతి పొందడంతో పెట్టుబడిదారుల్లో కోలాహలం నెలకొంది. ఐపిఒలో కొత్త ఈక్విటీ షేర్ల ఇష్యూ ఉండదు. ఇది పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ రూపంలో కొనసాగనుంది. ఐపిఒలో ఆఫర్ ఫర్ సేల్ కింద 10 కోట్ల షేర్లను టెలికం కన్న ట్లెంట్స్ ఇండియా లిమిటెడ్ విక్రయిం చనుంది.

భారతీ హెక్సాకామ్ జనవరిలో సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియాకి ఐపిఒ కోసం పత్రాలను దాఖలు చేసింది. భారతీ హెక్సాకామ్ రాజస్థాన్, నార్త్ ఈస్ట్‌లోని వినియోగదారులకు ఎయిర్‌టెల్ బ్రాండ్ కింద వినియోగదారు మొబైల్ సేవలు, ఫిక్స్‌డ్ లైన్ టెలిఫోన్ అండ్ బ్రాడ్‌బ్యాండ్ సేవలను అందిస్తుంది. 2023 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ రూ.549.2 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. ఇది గత యేడాదితో పోలిస్తే 67.2 శాతం తక్కువ. ఐపిఒకి ఎస్‌బిఐ కేపిటల్ మార్కెట్స్, యాక్సిస్ కేపిటల్, బిఒబి కేపిటల్ మార్కెట్స్, ఐసిఐసిఐ సెక్యూరిటీస్, ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్ బుక్-రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.




## అనిల్ అంబానీ రుణాల రీపేమెంట్ ..షేర్ల ర్యాలీ

**ముంబై, మార్చి 20:** అప్పుల ఊబిలో కూరుకుపోయి దివాలా తీసిన అనిల్ అంబానీకి ప్రస్తుతం మంచి రోజులు వస్తున్నాయి. అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ పవర్ కంపెనీ షేర్లు తిరిగి పుంజుకున్నాయి. బుధవారం కంపెనీషేర్లు 5శాతం పెరిగి రూ.23.83 స్థాయికి చేరు కున్నాయి. గడచిన 5 రోజుల్లో కంపెనీ షేర్లు ఏకంగా 20శాతానికిపైగా పెరుగుదలను నమోదు చేశాయి. దీనికి కారణం రిలయన్స్ పవర్ గత వారం ఐసిఐసిఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, డిబిఎస్ బ్యాంక్‌లకు చెల్లించాల్సిన రుణాన్ని సెటిల్ చేశారు. ఇక కంపెనీ పుస్తకాల ప్రకారం ఇక చెల్లించాల్సింది కేవలం ఐడిబిఐ బ్యాంకు నుంచి తీసుకున్న వర్కింగ్ కేపిటల్ లోన్ మాత్రమేనని, ఈ యేడాది చివరి నాటికి కంపెనీ పూర్తిగా రుణ విముక్తిని పొందాలను కుంటున్నట్లు తెలుస్తోంది. పవర్ షేర్లు గత 4 యేళ్లలో విపరీతమైన పెరుగుదలను చూశాయి. ఈ కాలంలో కంపెనీ షేర్లు దాదాపు 2000శాతం మేర పెరిగాయి. రిలయన్స్ పవర్ షేర్లు మార్చి 27, 2020న కేవలం 1.13 రేటు వద్ద ట్రేడయ్యాయి. అనిల్ అంబానీకి చెందిన కంపెనీ షేర్లు బుధవారం రూ.23.83కి చేరుకున్నాయి. గత యేడాది కాలంలో రిలయన్స్ పవర్ షేర్లు దాదాపు 130శాతం పెరిగాయి. ఈ క్రమంలో కంపెనీ షేర్లు యేడాది గరిష్ట స్థాయి ధర రూ.33.10 వద్ద ఉండగా, యేడాది కనిష్ట స్థాయి ధర రూ.9.05గా ఉంది. రిలయన్స్ పవర్ మాతృసంస్థ రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా జెసి పవర్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీకి చెందిన రూ.2,100 కోట్ల బకాయిలను చెల్లించేందుకు సిద్ధమవుతోంది. రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ షేర్లు కూడా బుధవారం 2శాతం పెరిగి రూ.248.10కి చేరాయి. గత 4 యేళ్ల కాలంలో రిలయన్స్ ఇన్‌ఫ్రా షేర్లు దాదాపు 2,550శాతం పెరిగాయి. మార్చి 27, 2020న కంపెనీ షేర్లు రూ.9.20 వద్ద ఉండగా, బుధవారం ఇంట్రాడేలో ఒక్కో షేరు ధర రూ.248.10కి చేరుకుంది. రిలయన్స్ ఇన్‌ఫ్రా షేర్లు యేడాది గరిష్టస్థాయి 264 రూపాయల వద్ద ఉంది.




## జెఎస్‌డబ్ల్యూ-ఎంజి మోటార్స్ జాయింట్ వెంచర్ షురూ

**ముంబై, మార్చి 20:** జెఎస్‌డబ్ల్యూ గ్రూప్-ఎంజి మోటార్స్ మధ్య ఏర్పడినటువంటి జాయింట్ వెంచర్ 2030 నాటికి భారతదేశంలో 10 లక్షల ఎలక్ట్రిక్ వాహనాలను విక్రయించాలని లక్ష్యంగా పెట్టుకుందని జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ బుధవారం తెలిపారు. ఈ వెంచర్ ప్రీమియం ప్యాసింజర్ వాహన విభాగంలోకి ప్రవేశించాలని చూస్తుందని కంపెనీలు సంయుక్త ప్రకటనలో తెలిపాయి. ప్రస్తుతం ఎంజి మోటార్స్ రెండు ఎలక్ట్రిక్ కార్లను విక్రయిస్తుంది. అవి కామెంట్ ఈవీ, మరో ఎస్‌యువి మోడల్ జెడ్ఎస్ ఈవీ. జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ వారసుడు పార్థ్ జిందాల్ మాట్లాడుతూ దశాబ్దం చివరి నాటికి కంపెనీ ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్లో 33శాతం దృష్టి పెట్టిందని చెప్పారు. భారత్ చమురు దిగుమతి చేసుకునే దేశం, దీంతో అధిక కరెంట్ ఖాతాలోటు ఉంది. దేశం నిజమైన ఆత్మనిర్భర్‌గా మారడానికి ఎలక్ట్రిక్‌వాహనాలకు మారడం ఉత్తమమైన మార్గం అని అన్నారు. రాబోయే 10సంవత్సరాలలో ప్రభుత్వ మద్దతుతో భారత్‌లో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం భారీగా వృద్ధి చెందుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల కొత్త ఎలక్ట్రిక్ వాహనాల పాలసీకి ఆమోదం తెలపడంతో ప్రపంచ వ్యాప్తంగా ఉన్నటువంటి దిగ్గజ ఎలక్ట్రిక్ వాహనాలు తమ పెట్టుబడులను భారత్‌లో పెట్టడానికి ముందుకు వస్తాయని పేర్కొన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14